16 పేజీలు అణా: సం॥ చందా రు 4: R. No. M. 3152.

# జమీన్ రైతు

—సంపాదకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 11 | శుక్రవారము : నెల్లూరు : 19—7—40. | సంచిక 29

ఈ వారంలో-

1. నెల్లూరు మున్సిపాలిటీ.
2. లక్ష్మీకాంత సీత.
3. [illegible]
4. [illegible] నాటక కార్తి.
5. ఆరణ్యులు - ఆటేలు.
6. పాల్ బిల్ గాడిదలు.

# అంతర్జాతీయ రంగం

రూజువెల్టు మళ్లీ అధ్యక్షుడా? — అమెరికాలో సంరక్షణ కర్తృత్వం — బర్మా చైనారోడ్డు — చీనాజపాను కలహం — చియాంగుకే షేకు విన్నపము — కార్డెలుహాలు ప్రకటన — జపాను దౌష్ట్యము — షాంగేలో దుర్మార్గము — బాల్కను రంగం — టర్కీవ్యవహారం — క్రొత్త ఫ్రెంచిప్రభుత్వం — స్పెయిన్‌లో దొంగనోట్లు — ఇంగ్లీషు ఛానలు యుద్ధం — ఆఫ్రికా రంగంలో యుద్ధం — చిన్నపిల్లల రవానా —

అమెరికా, జపాను దేశాలు ప్రపంచదృష్టి నిప్పుడు ఆకర్షిస్తున్నవి. రూజువెల్టు తిరిగీ అధ్యక్షుడవుతాడా? జపానులో కొత్త మంత్రివర్గం వచ్చిందే, ఏం సమాచారం? అని ప్రజలు ప్రశ్నించుకోవడం సహజం.

## రూజువెల్టు మళ్లీ అధ్యక్షుడు:

అమెరికానుండి రోజు రోజుకు వచ్చే వార్తలను బట్టి చూస్తే, తప్పక మళ్లీ మూడవసారి రూజువెల్టుగారే అధ్యక్ష పదవి నలంకరిస్తారని తెలుస్తున్నది.

రూజువెల్టుగారి స్వకీయ రాజకీయ పక్షం డెమోక్రటిక్ పార్టీ. ఈపార్టీయొక్క మహాసభ చికాగోలో జరుగుతున్నది. సభలో సెనేటరు బార్క్లీగారు ప్రపంచలోకెల్లా గొప్ప ప్రజాస్వామ్యవేత్త యని రూజువెల్టును పొగడినాడు. అప్పుడప్పుడు సభలో మళ్లీ రూజువెల్టే రావాలె అనే కేకలు సభ్యులు కొందరు వేసేవారు. పార్టీలో రూజువెల్టుగారికి అత్యంత అధికమైన పలుకుబడి వున్నట్లు స్పష్టపడుతున్నది.

రిపబ్లికను ప్రత్యర్థియైన వెండెలు విల్కీగారే డెమోక్రటికు పార్టీతరఫున తప్పకుండా రూజువెల్టుగారే నియమింపబడగలరని చెబుతున్నారు. డెమోక్రటికుపార్టీలోని ఐసొలేషనిస్టు సభ్యులు కూడ ప్రముఖులు కొందరు రూజువెల్టుకు అనుకూలంగా వున్నట్లు తెలుస్తున్నది. (అమెరికా తాటస్థ్యానికి అనుకూలురైనవారు ఐసొలేషనిస్టులు.)

యుద్ధంలోకి అమెరికా దిగకుండా బ్రిటిషువారికి శాయశక్తుల సంరక్షణ విషయంలో సహాయం చేయవలసిందని డెమోక్రటిక్ పార్టీయొక్క ఎన్నికల ప్రణాళిక సారాంశంగా వుంటుందట.

## "వెధవలగుంపు"

కాని పూర్వం అమెరికా దేశానికి అధ్యక్షుడుగా వుండిన విల్సనుగారికి యుద్ధసహాయ కార్యదర్శిగా వుండిన కోలనెలుక్రెక్కును బ్రెడ్జిగారు అమెరికా సైనికులను వెయ్యిమందిని బ్రిటనుకు పంపి, బ్రిటను రక్షణకై సహాయం చేయకపోతే, అమెరికావారిని "వెధవలగుంపు"అని ప్రపంచం తలపోస్తుందని చెప్పినాడు.

## సంరక్షణకర్త.

యూరోపియను దేశాలయొక్క అమెరికావలసరాజ్యాలపై 21 అమెరికను రాజ్యాలుగలసి సంరక్షణ కర్తృత్వం వహించవలెనని ఒక అభిప్రాయం వెలువడింది. రూజువెల్టు ప్రభుత్వం దాని విషయమై ఇంకా బహిరంగ ప్రకటన చేయలేదు.

## జపాను

ఇక జపానులో కొత్త మంత్రివర్గం ప్రిన్సుకోనియాగారి నాయకత్వాన ఏర్పడితుందట. ఇంతకుముందున్న ఎడ్మిరలుయోనైగారికి అమెరికాపట్ల కొంత సానుభూతి భావం వున్నది. అట్లాంటివాడు ఈ సమయంలో జపాను నావిక, సైనికాధికారులకు పనికిరాలేదు.

విదేశాంగనీతిలో శ్రైష్ఠ్యంగా ప్రవర్తిస్తూ ఇటలీ జర్మనీలతో సైనిక సంధికేమరోని ఆర్థికవిధానాన్ని యుద్ధావసరాల కొరకై సంపూర్ణంగా ప్రభుత్వ యాజమాన్యాన నడిపినూ, సాహసంగా జపాను నావికాసరము ముందడుగు వేసేదానికి సమ్మతించే ప్రభుత్వం కావాలెనని జపాను మిలిటరీ నియంతలు కోరినారు. ప్రిన్సుకోనోయీగారి ఆధ్వర్యాన వారి కార్యక్రమం నెరవేరగలదని ఆశిస్తున్నారు.

## బర్మా - చైనారోడ్డు.

జపాను పాత మంత్రివర్గం హయాములోనే బ్రిటిషు ప్రభుత్వంవారు బర్మా - చైనారోడ్డును మూసివేసి, చైనాకు వచ్చుయిపోకుండా చేస్తామన్నారు. కాని మూడు నెలల తర్వాత పాలసీ మళ్లీ మార్చుకునే స్వాతంత్ర్యం గావాలన్నారు. ఆ సంప్రతింపులు ఇంకా బ్రిటిషు విదేశాంగమంత్రి క్రేగీ, జపాను విదేశాంగమంత్రి అరిటామధ్య జరుగుతూనే యున్నవి.

## చీనా - జపాను కలహం:

వీరి సంప్రతింపుల్లో చైనా - జపాను తగాదా పరిష్కారంగూడా వున్నట్లు మలయా గవర్నరుగారి ప్రకటనవల్ల తెలుస్తున్నది.

## చియాంగుకెయొక్క మనవి:

బర్మా - చైనారోడ్డును మూసివేయడం అధర్మమనీ, జాతిసమితి పాలసీకి వ్యతిరేకమైనదని చీనాసర్వసేనాని చియాంగుకే షేకుప్రకటించినాడు. అమెరికా, బ్రిటను ప్రభుత్వాలు మనస్ఫూర్తిగా సహాయంజేస్తే, జపానువారి దురాక్రమణ పద్ధతిని పూర్తిగా చైనా అణగద్రొక్కగలదని మనవి చేసినాడు. ఆసియాలో [illegible] సిద్ధాంతం వల్ల గాదన్నాడు.

## కార్డెలు హాల్‌గారి ప్రకటన:

అందుమీదట అమెరికా ప్రభుత్వ కార్యదర్శి తూర్పు ఆసియాలో అమెరికా ప్రత్యేక వైఖరి నవలంబిస్తుందని చెప్పినాడు. ప్రత్యేక వైఖరి అంటే ఏమిటో చెప్పలేదు.

## జపాను దౌష్ట్యము:

ఇదిట్లావుంటే, వున్నట్టుండి మొన్నటిరోజున హాంగుకాంగుదీవులను ఆక్రమించుకొని, అక్కడ బ్రిటిషు నావలను జపాను వార్నింగు యిచ్చింది. నోటీసు లేకుండా ఈప్రకారం చేయడం అక్రమమని బ్రిటిషు ప్రభుత్వంవారు జపాను ప్రభుత్వానికి తెలియపరచారు.

## షాంగేలో దుర్మార్గం:

షాంగేపట్టణంలో అమెరికావారిచే నడిపించబడే "మసుపో" పత్రికయొక్క కార్యాలయములపై బాంబులు వేయబడినవి. ఆ పత్రికయొక్క పబ్లిషరుగావున్న అమెరికాదేశస్థుడైన పెద్దమనిషిని జపానులోనుండి పంపివేయవలసిందని జపాను చేతిలో కీలు బొమ్మయయిన నాంకింగులోని చైనాప్రభుత్వం పత్రికాధిపతులకు 12 గంటలు ముందుగా నోటీసుయిచ్చివుండినది. ఆ నోటీసు వచ్చిన 12 గంటలలోగా కార్యాలయంపై బాంబులు పడడంవల్ల నోటీసుయొక్క సృష్టికర్తల ప్రోత్సాహంవల్లనే ఈపని జరిగిందా అని అనుమానం కలుగుతది.

షాంగేలో వున్న ప్రముఖులగు విదేశీయులపైన నాంకింగుప్రభుత్వంవారి దృష్టిపడింది. వారినందరిని కేడీ లిస్టులో చేర్చివేసినారు. వల్లురిని చెప్పకుండా ఎక్కడికో తీసుకుని వెళ్లిపోయినారు. ఇతరులమీద హత్యాప్రయత్నాలు గూడ జరిగినవి.

చైనాలో జపానువ్యాప్తికి విదేశీయ ప్రభుత్వాలు ఆక్షేపణ చెప్పకుండా, వాళ్ల దేశస్థులను హింసపెట్టి, వాళ్లను కలవర్చాలని ఆని బెదరించడానికి జపాను పన్నిన పన్నాగాలు చూడండి ఎట్లా వున్నాయో!

## బాల్కను రంగం:

ఇంక యూరప్ ఖండపు రాజకీయాలు విచారిస్తాం. బాల్కను దేశాల హద్దుమీద జర్మనీ ఆందోళనపడుతున్నది. హంగరీ, బల్గేరియా దేశాలకు రుమేనియా జోలికి పోవద్దని హిట్లరు హెచ్చరిక చేసినాడు. రుమేనియాలో ఇంకొక పన్నాగం పన్నినాడు. రుమేనియాలో వుండే జర్మనులందరిని ట్రాన్సిల్వేనియా ప్రాంతంలోకి తీసుకువస్తే బాగుండదా అని జర్మనీప్రభుత్వం వద్దనుండి రుమేనియా ప్రభుత్వానికి సూచన వచ్చింది. ఇప్పటి రుమేనియా [illegible] జర్మనీసూచనను, [illegible] అనుసరించినట్లు వార్త ఇంకారాలేదు. జర్మనులందరు ఒకప్రాంతంలో వుంటే, ఉత్తరోత్తర రుమేనియాలో ఎటువంటి ప్రభుత్వం వచ్చినా, రుమేనియాలో జర్మనీప్రభుత్వంయొక్క పలుకుబడికి ఆటంకం లేకుండా ఉండేదానికి కొత్త యెత్తు హిట్లరు వేసినాడని తోస్తుంది.

జాతిసమితికి రుమేనియా తిలోదకాలు వదలివేసింది. దీని కూడ ఇంక ఏలాటి సంబంధం లేదన్నది. ఇదివరదాకా ఉన్నమటుకు చాలు. మాకేం లాభం వచ్చిందిగనక! ఇప్పుడు కొత్త స్నేహితులతోగలసి కులాసాగా వుంటావున్నది.

## టర్కీ వ్యవహారం.

టర్కీస్థితి బహు క్లిష్టంగా వున్నది. రష్యా జర్మనీ సమాధానపడిన తర్వాత రష్యా-టర్కీలు మిత్రులైనా, టర్కీ జర్మనీతో కలియకుండా, మిత్రమండలి తరఫుగా వుంటూవచ్చింది.

కనక టర్కీ జర్మనీకి లొంగిరావాలె లేదా టర్కీరష్యాల స్నేహంపోయి రెండూ రెండుతో,పలపాలే బాల్కనురంగంలో కొంత జర్మను పలుకుబడికి క్షీణకరంగా వుంటుందని జర్మనీ ఆలోచన చేసినట్లుంది.

అందువల్ల టర్కీకి రష్యాకు మనస్పర్థలు గల్గించే వార్తలను జర్మను ఆకాశవాణి ప్రకటించేది. టర్కీప్రభుత్వంవారు వాటిని నిశ్చయించలేదు. టర్కీ-రష్యాలు మళ్లీ కలుసుకొని మాట్లాడుకున్నవి. [illegible] రష్యా అంత్యబంధం మిత్ర్యత్వం రూఢిగా తెలిసింది.

## క్రొత్త ఫ్రెంచిప్రభుత్వం.

ఫ్రెంచి పార్లమెంటు విచీపట్నంలో సమావేశమయింది. చాలామంది సభ్యులు గైరుహాజరు.

(కొరవ 13 వ పేజీలో)

# మందేశ్వరశర్మ -

—ఆచార్య రంగా.

క్రిందటి సంవత్సరం జూలైలో శర్మగారిని విమర్శించుతూ నేనొక ప్రకటనచేశాను. బొంబాయి ఎ. ఐ. సి. సి. సమావేశంలో రైతువుద్యమమునకు నష్టంకల్గించే సవరణలకూడ వారు బలపరచక లేక పోవుటచే అలా వ్రాయవలసివచ్చింది.

కాని శర్మ యెడల నాకు అపార ప్రేమ, అభిమానం, గౌరవంవున్నాయి. ఆయనకు 40యేండ్లు నిండినవా? ఏమో ఎవ్వరుచెప్పగలరు! యిరవై సంవత్సరాలనుండి కాంగ్రెసులో వున్నారు. ఆ 1920 నాటికే యింగ్లీషు చదువులు ముగించారు. 1920 లో మునలితనం, ఆ ఎండిపోయిన బక్కపలచని మొగాన కన్పడేది. యీనాటికి వున్నవయస్సు కంటె, హెచ్చు వయస్సే చూపెట్టుతారు.

ఆ సన్నని చెరకుగడలాంటిమనిషి. ఆ పచ్చని బంగారుఛాయగల వ్యక్తి. ఊగుతూ, మెడ వంచుకొని, కొంచెం గూనివున్నట్లున్న శర్మ యువకులకూ ఆశ్చర్యం కల్గిస్తాడు: నవ్వడం ఆయనకిష్టం. ఏలేఅంత ఆనందంయిచ్చేరుల కివ్వదా నవ్వు. ఏమో? ఎప్పుడూ, పండ్లూ, గింజలూ, వేయించిగా నములుతూ వుంటాడు. గనుక, అనేక తరహాగా వుంటుంది.

కాని ఆయనలో ఎంతటిశక్తివుంది! 1923లో, రీసెటిల్మెంటు విచారణ సంఘం తరపున నేను ఆర్థిక విచారణలుచేస్తూ వుండేవాడను. ఆరోగ్యస్వామి మొదలియారు, దండు సర్దారులకు గూడా విసుగొచ్చేంత వరకూ వాదించేవారు. రైతుల వ్యవసాయపు లెక్కల తయారుచేశేవారు. ఏమో గుడ్డినమ్మకం తన శక్తులలో!! విచారణ సంఘం వారేమనుకొంటూన్నా సరే. లెక్కగనక, తాను పత్రికలకు వుద్యోగులకు, రీసెటిల్ మెంటు గూర్చి వ్రాసినవన్నీ వారికే నివేదిస్తూనే వుండే వారు. ఆసిమ్మట వారి యింగ్లీషు హెచ్చుగా సాధ పొందింది! ఆలోచనా ప్రవాహము వృద్ధి పొంది. ఆతరువాత హెచ్చు పాండిత్యము పొందారు. కాని ఆనాటికే-యిప్పుడెందరికో ఆశ్చర్యం కల్గించే పట్టుదల, మొండితనం. ఆత్మవిశ్వాసం, ఆలోచనాశక్తి ప్రస్ఫుటమైనది.

డిగ్రీలు పొందలేదుగాని, తనపూర తోడిపెద్ద అనివారపు సుబ్బారావువలెనే. గొప్ప పాండిత్యాన్ని సంపాదించినారు. ఐతే "అనివారము" వలె భాష పొందిక సంపాదించుటకు వ్యవధి, ఓపికలేకుండెను. శర్మలో, యేమగకున్న ఓపిక, భగీరథునికున్న పట్టుదల, ఆంజనేయునికున్న స్వామిభక్తిగా శక్తులు వున్నవి.

కనుకనే ఆయన "భారత రాజ్యాంగము" అంత పాండిత్య గరిమను ప్రకటిస్తున్నది. ఇంగ్లీషునకంటె తెలుగున మంచిపాండిత్యము స్వప్రయత్నంద్వారా పొందినారు.

శక్తి అంటె ఆయనదే. ఆ 1933 లో చూస్తే "యిన్నాళ్లీ బలహీనత్రా శరీరంతో" వూరేగుతాడా అనే భయంకల్గేది. ఐనానేమి, అపక్వాహారంతో, నియమిత జీవితగోచరంద్వారా, అనారోగ్యాన్ని జయించి, భార్యకువచ్చిన జబ్బుతో అన్ని సపర్యలుచేసి, దేహానికివచ్చిన "పాండువు"ను తొలగించుకొని, ధనికులకు లాయకీ అయ్యే యింటిని నిర్మించి, పిల్లల చదువుసంధ్యలు విచారించుకొని, ఆ స్త్రీపాత్తుల చిక్కు-లెట్టుకొని యున్నిటికి యువ్వనము సంపాదించుకోగల్గిన సమర్థుడైన శర్మ.

బహు 'తిక్క' మనిషి. దాదాపుగా కొనివారి మంతే! ఎంతో ఓపిక గలవారుగాని ఆయనతో నెగలేమనేవారు ఎందరో! అదృష్టవశాత్తు నేను మాత్రం 1929 నుండి 1939 వరకు యేలాంటి పొరపొచ్చములు లేకుండా ఆయనతో రైతాంగంలో సేవ చేయుటకు సహకారం చేయగల్గితిని. కారణమా? అసలది నిజమైన తిక్కగాదు. తాను నమ్మినదానిలో ఆయనకుండే హిమాలయమంతటి విశ్వాసం! అదే విశ్వాసంకలవారు, దాన్ని అర్థం చేసుకోగల్గుతారు. ఆయనతో వ్యవహారం చేయవచ్చు. వొక్క సంగతి వొప్పుకోవలసిందే! యితరులు ఆయనను గమనించి నడుచుకోవాలే గాని, ఆయన యితరులతో సానుకూల్యంగా నడవాలని తన ముఖ్యమైన విషయాల్లో, ప్రయత్నించరు. అందువల్లనే వారికి సహకార సాంఘిక ప్రయత్నాల నడపే సామర్థ్యం తక్కువ."

ఐతే ఆయనతో పొందికచేర్పరచుకొంటిమా ఎంతటి అదృష్టవంతులం! 1929 లో ఆ గోదావరి ఒడ్డున, వో సాయంత్రం వేళ, బాపినీడు, మారెళ్ల సన్యాసి, నాతో, ఆంధ్రరాష్ట్రాన జమీందారీ రైతుసంఘం అవసరమని చర్చించారు. నమ్మి ఒప్పించారు. అప్పటినుండి యిప్పటివరకు ఆ జమీందారీ రైతు వుద్యమమును శక్తికొలది అందరి సాయముతో సాగించుకుంటూ వస్తూనే యున్నారు.

ఆయన ఆనాటిపట్టుదల. 1931 సంవత్సరపు వేలూర్పులు. 1933 సహకారం లేకుంటే, ఇంత మరుకుగా, విశాలంగా "మా కోర్కె జమీందారీ పొందు" అనే. రామానాయుడుగారి శేకధానిపై నేను పెంచిన వుద్యమం యీలాంటి అఖిలభారత ప్రాపకం. పలుకుబడి పొందగలిగేదా?

ఐతే ఆయనది 'నారికేళపాకం' ఆ వెంకటగిరిలో, జమీందారీపద్ధతి పోవాలసిందేనని నేను పట్టుబట్టితే, అంతవరకు తమకున్న, శాసనపు మార్పు ధోరణిని వదలవని ఎంతో బలవంతంచేశారు ఆయనకు తోడయారు-పిమ్మట వొరిస్సా ప్రధానియైన విశ్వనాధదాసుగారు. ఐనా, నా సహకారం కోరకై, అప్పటచేరిన అందరూ రైతులను తృప్తిపరచుటకై, ఎంతో ప్రయత్నంమీద వొప్పుకున్నారు—శాసనపు మార్పుద్వారా జమీందారీ పద్ధతి పోవాలసిందేనని! అనారికేళపు ధోరణినిని పట్టుకోబట్టె 1933 లో ఏలూరులో జరిగిన రెండవ ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతు మహాసభలో-దానికి నన్ను వారె అధ్యక్షుని చేసింది. అసలు, జమీందారీపద్ధతి పోవలసిందేనని వొప్పుకొనుట యేగాక, భారతదేశానికంతకూ రైతువుద్యమానికి నిర్మాణ ధోరణికి ప్రాతిపదికయైన, కనీసపు కోర్కెల ప్రణాళికకు నాందే మంత్రిత్వం. అసలాయన కరణాల కుటుంబీకులు. కనుకనే తత్వాలు యిన్ని నేర్చి నాలాంటి నాయుడ్ప్రపంచ ప్రచారకులను భౌతిక ప్రపంచమునకు తగిన మంత్రిత్వం బహుసమర్థతో, పట్టుదలతో, ఆరు సంవత్సరాల పర్యంతం సాగించిన మహావీరులు శర్మగారు.

ప్రకాశంమంత్రివర్గం యిటేమైనది. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు పట్టాభి కార్యదర్శి బ్రహ్మయ్య, రైతు వుద్యమంతో సహకారం చేయాలనే కోరికతో, రైతువుద్యమానికి కేంద్రంలో వుండాలని, జమీన్ రైతు వుపసంఘాన్నేర్పరచి, శర్మను కార్యదర్శిగా నియమించారు. పది సంవత్సరాల మా ప్రచారం, ఆయన మంత్రిత్వం యీ వుపసంఘంద్వారా ప్రకాశం కమిటీయందు గల అద్భుతమైన కార్యసామర్థ్యత ద్వారా ప్రకటించి, రైతువుద్యమ నిర్మాణశక్తి, రైతుకోర్కెల బలం, రైతుసంఘపు ఐక్యతను అందరికీ ప్రకటించారు. అంతోటివా శక్తియేగాక, నిర్మాణశక్తి, కష్టనుల ప్రకటించుటే గాక, కష్టనివారణశక్తి, శర్మగారిద్వారా రైతుద్యమానికి కలదని చూపెట్టగల్గాము. అటింతటి అభిమానం శర్మకు రైతులపై యెలా కల్గింది? తానా ధనికుడు, క్లర్కో, ఆస్తిపరుడు, మహా, వైద్యుడు, వకీలువలె, సాధారణ మానవకోటికి తగినంత రాజకీయ శక్తి హక్కులు కలుగవలెనని నమ్మకం లేక, లేక, విజ్ఞానులపాలకం కోరువాడు, తనఆస్తిని లెక్కలేకుండా ఖర్చుచేసి రైతుసేవ చేయాలనే వ్యామోహితుడు కాడు. జగమేమైనా తన నిత్యగోదావరీ స్నానం, తన స్మృతి, స్మృతిపారాయణం, తన పురాతన భారతీయ భావప్రపంచపు విహారానికి భంగం రానీయడు. చదువులలో మేటి కావాలని, ఆలోచనలలో ఎగిరిపోవాలని, సత్యవేత్తలలో వొక్కరుగా లెక్కింపబడాలని కోరికగల మనిషి. తన ఆలోచనను పండితులు మాత్రమే గ్రహించుకొనేటంత క్లిష్టధోరణిలో ప్రకటించుకో నేర్చిన పండితుడు. యీలాంటి మనిషెట్లా రైతువుద్యమ ప్రాథమిక సేవకులలో వొక్కరు కాగలిగాడు?

వారితండ్రి జమీందారీ రైతు. వో జమీందారువద్ద వుద్యోగికూడా! వారు చిన్నప్పటినుంచి జమీందారీరైతుల బాధలను, కేసులను, కోర్టుల బాధలను చూడపోయారు. కనుకనే, తన తండ్రి జమీందారీ కొలువుద్వారా యెంత సంపాదించినా తనకీనాటికి అగ్రహారముల ద్వారా ఆదాయం వస్తున్నా, ఆ జమీందారులవల్ల రైతులకు కల్గుతున్న బాధల తొలగించినకేగాని రైతులోకానికి శాంతిగాని, సౌఖ్యంగాని కలుగదని చిన్ననాడే గ్రహించారు.

ఐతే ఆనాటికి వారుకలోవున్న మార్గములే వారిప్పటికి తట్టినందులకు వారిదికాదు తప్పు. కోర్టులకెక్కి జమీందారుల నోడించుట, ఎస్టేటు లాండు ఆక్టును సవరించుట ఆనాటి మార్గాలు, వారికప్పటికి దొరికిన, వెంకటపతి రాజుగారు కూడా ఆమార్గాలను బలపరచారు. కనుకనే ఆ చిన్ననాడు వేసుకున్న మితవాదం యిప్పటికీ పూర్తిగా వారిని వదలడం లేదు, నాకుతెలుసు, తాను మితవాదిగా మరరాదని ఆయనెంతో ప్రయత్నిస్తారు. చాలవరకు జయమందారు. కనుకనే 1939 వరకు ఆకాశ విమాన గమనంతో వారూ వచ్చారు. బెజవాడలో 1939 లో "మీరింకా మితవాదులేనండీ" అంటే వారికెంత కోపమొచ్చెనో తెలుసా?

కేవలంటె యిష్టం, అంతకుమించి భారతీయ సనాతన సాంప్రదాయములన్నా ప్రీతి, యింకా శంకరుని అద్వైతమందు నమ్మకం. అటు సంస్కృతంలో పరిచయం వుంది. యిటు రష్యా దేశపు పంచాయతీ పద్ధతిని మనదేశాన ప్రవేశపెట్టాలననే సాహసం వుంది.

వొకప్పుడు నమ్ముతుడు, బంధువు రంగశాయి ప్రోత్సాహంవల్ల, సోషలిస్టుపార్టీలో చేరాలనుకున్నారు. కాని యిరవైసంవత్సరాలనుండి తాను సేవిస్తూ, పూజిస్తూన్న కాంగ్రెసునకు దుమురా ద్రోహమౌనని సందేహించారు. అప్పటినుండి వెను కడుగు వేశారు.

స్వాతంత్ర్య భావములేకాక యిటీవల ఆయన కష్టం.

అహింసయందెంతో విశ్వాసమున్నా, మహాత్ముని భావాలన్నిటినీ అంగీకరించరు. ప్రకాశం గారియెడల యిష్టమున్నా, ఆ 1936-37 నాటి వారి నిరంకుశ కార్యపట్టు విధానాన్ని తీవ్రంగా నిరసించారు. మేధావులంటె యెంతో ప్రీతి. కనుకనే పట్టాభిని ఆనాటినుండి యీనాటి వరకు అభిమానించుచున్నారు. కాంగ్రెసు ప్రెసిడెంటు కాశేశ్వరుని విరాళపద్ధారు. విలుకాడికి నిర్బంధం. వల్లూరి అంటె అభిమానం.

ఐతే సర్వసంగ పరిత్యాగులు కారు, కావాలని కోరికా లేదు, శక్తికొలది, మకోకరపై ఆధారపడక, యితరుల డబ్బు కోరక, దిన్మకేలతో లెక్క చెప్పుతూ, ప్రజాకార్యముల సాగించవాని కెవ్వరుదయ్యా ప్రథమ తాంబూలమంకే శర్మగారిదే ఆవాలి! నిజం. యింతమాత్రం వారు తీవ్రశక్తి కల్గించలా! కాని అంతటి లెక్కదారు సేవావ్రతులు లెందరు కలరు మనలో! చదువుకున్న, సత్యయుక్తమైన ప్రచారకులు కావాలని వారెప్పుడో అనుకొన్నారు. దిక్కు మొక్కులేక, అన్ని బాధలు పొందీ, లెక్కచేయక వున్న కాంగ్రెసు ప్రచారకుల హైటెక్తీయాలని వారి ఆశయం. అనినప్పలెనే, ప్రతినొక్క సభ్యుడూ సుశిక్షితుడైన్యప్రచారకుడై నచే యేసంఘమైనాశక్తి సంపదపొందగలదని వారి నమ్మకం. కనుకనే, 1934 నుండి ఆంధ్రరైతాంగ విద్యాలయమును నిర్వహించడంలో, సహకారం చేస్తూ, అనుభవం పొందిన శర్మ, 1935 లో కొవ్వూరులో, ప్రచారకవిద్యాలయంపెట్టి, పట్టుదలతో నడిపారు. ఆభావానికి అభివృద్ధి స్వరూపమా అన్నట్లు, 1938 నుండి త్యాగపుష్ప అభినవుడైన, సీతారామశాస్త్రి, శ్రీహరిరావు, నారాయణానంద, ప్రభృతులతో కూడిన "ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుప్రచారకుల సంఘాన్ని" స్థాపించారు. కాంగ్రెసుసభ్యులందరూ అంతటి ప్రచారశక్తిని సంపాదించినచే సభ్యత్వమున కర్థులనే సంకుచిత భావానికి లొంగిపోయి, కొంతాయు కాంగ్రెసు మితవాద సవరణలకు కారకులై. సాధారణ ప్రజలీనాడు కాంగ్రెసులో సులభంగాచేర పెట్టడం చేయుడానికి వీలులేకుండా చేశారు. శర్మ శక్తి సామర్థ్యాలు, త్యాగ, సేవాకార్యములకు తగినంత అవకాశం కాంగ్రెసు యివ్వలేదని వాపిలంప్పు, వొక్క పట్టాభిగారైనా, మా రైతువుద్యమం ద్వారా శర్మ నిర్మాణశక్తిని ప్రకటించుమంటే, తన పదకొండటికి వారిని కార్యదర్శిగా వేసినారా? చెప్పలేను.

ఇప్పటికి మంచి శక్తిసామర్థ్యాలతో, వినను లేక, నిరసప్పు భావాలకు లొంగక, ఆత్మవిశ్వాసముతో శర్మ ఆంధ్రదేశమునకు సేవచేస్తున్నారు. వారొక్క-టేభాగ్యః ముందు కాంగ్రెసు, తర్వాత రైతువుద్యమాన్ని ప్రేమిస్తారు. అది చాలదా, ఎంతటిసేవ చేసినారాయన! యింకా యువకులు, యువకులు ఆయన్ను లాలించి, వారి "నారికేళవిధానాన్ని" సరిచేసుకుంటే, వారి సత్యమంతా అపక్వాహారమువలె వున్నా, వారికట్లా ఆయాహారం నవయౌవనాన్ని, నూతన భావాశక్తి యిచ్చినట్లే, అలానే మున్ముందు రైతుకూలీ వుద్యమానికి, కాంగ్రెసునకు వారు ఉపయోగపడతారు.

—"చిత్రగుప్త"నుండి.

50 సంవత్సరములుగా ప్రఖ్యాతి చెందిన.

**మదనమంజరి మాత్రలు**

ధాతుక్షీణత నుబద్ధకము, స్వప్నస్ఖలితము, ఏ ఆదికి ఉత్కృష్టమైన గుణమును ఇచ్చును. ఇవి రక్తమును, వీర్యమును, అధికపరచి దేహమునకు క్రొత్త ఉత్సాహం కలిగించును. వెల డబ్బీ రు 1

**రమణి విలాసిని**

కామశక్తిని వృద్ధిపరచి, స్త్రీపురుషులనము వీరిని ఎల్లరుకును సంభోగములో తృప్తి నొందించును. వెల డబ్బీ రూ 1.

మదనమంజరి ఫార్మసీ,

( ) 184 చైనా బజారురోడ్డు, మదరాసు.

కిల్లారు: ఆర్యక్ ఫార్మసీ, ట్రంకురోడ్డు.

# ఫ్రెంచి పతనం- ఒక గుణపాఠం:

—టుంటి జగన్నాథం.

### పెటెను సర్వాధికారం

ఫ్రెంచి పార్లమెంటు సమావేశమై తన అధికారాలన్నిటిని గవర్నమెంటుకు వప్పచెప్పి, మార్షలు పెటైనుగారిని దానికి నాయకునిగా అంగీకరించినది. సంపూర్ణమైన ఫాసిస్టు ప్రభుత్వం ఏర్పడినది. నాజీ జర్మనీ ప్రక్కన నాజీ ఫ్రాన్సు సిద్ధమయినది.

### నాలుగేండ్లక్రితం

4 ఏండ్లక్రితం, నాజీతత్వాన్ని నిర్మూలించడానికి పూనుకొని పనిచేసిన ఫ్రాన్సుదేశం నేడు నాజీదాడికి లొంగిపోయి స్వదేశంలోకూడ ఫాసిస్టు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఇంతలో ఎంతమార్పువచ్చిందో గమనించండి.

4ఏండ్ల క్రితం ప్రారంభించిన ఫాసిస్టు వ్యతిరేక వుద్యమాన్ని తుదివరకు జయప్రదంగా ఫ్రాన్సు కొనసాగించివుంటే, ఫ్రాన్సుకు నేడు పట్టిన అధోగతి తప్పిపోయి వుండేది. చరిత్ర వేరువిధంగా వ్రాయబడవలసి వుండేది.

### పూర్వగాథ

1933 లో హిట్లరు జర్మనీ గద్దెనెక్కినాడు. వెంట, వెంటనే కార్మిక విప్లవ శక్తులను సంపూర్ణంగా నాశనంచేసే ప్రయత్నానికి, ఉదార వాద ఆశయములు గల వ్యక్తులకు జర్మనీలో స్థానంలేకుండా, చేయడానికి హిట్లరు పూనుకొన్నాడు. రష్యామీద కుపితుడై నిప్పులు గ్రక్కినాడు.

సోవియటు రష్యా ప్రతీకారానికి పూనుకున్నది. 1935 సంవత్సరములో మాస్కోనగరంలో అంతర్జాతీయ కమ్యూనిస్టు సమావేశంలో, ప్రపంచమంతా ఫాసిస్టు తత్వాన్ని నిరోధించే ప్రయత్నాలు జరుపవలసిందని తీర్మానించ బడినది. ఆతీర్మాన ప్రకారం అన్నిదేశాలందు కమ్యూనిస్టు పార్టీలు, ఫాసిస్టు వ్యతిరేక శక్తులనన్నిటిని కలిసి ఆందోళన చేయడానికి ప్రారంభించినారు,

### పాపులరు ఫ్రంటు.

ఫ్రెంచిదేశంలో కమ్యూనిస్టుపార్టీ యొక్క ప్రయత్నం సఫలమైనది. పెట్టుబడిదార్లలో నుండి అనేకమంది వ్యతిరేకత, కార్మిక బృందాలవారితో కలసి పాపులరుఫ్రంటు పార్టీని ఏర్పరచి ఫాసిజానికి వ్యతిరేకమైన ఆందోళన ప్రారంభించినారు. ఈపార్టీ బలమునకు [illegible] గా హెచ్చిపోయినది. గవర్నమెంటు కూడ వీరికి స్వాధీనమైనది.

### ఆంగ్లకార్మిక రాజకీయం.

ఈ సమయంలో ఇంగ్లీషు కార్మికులు కూడ [illegible] వస్తే, ఎంతో బాగుండేది. ఇంగ్లండులో కూడ చర్యలు జరుగుతున్నట్టి కార్మికబృందం కలసి పాపులరుఫ్రంటు నేర్పరచి దానిఆధ్వర్యాన ప్రభుత్వాన్ని నడిపించవలెనని కమ్యూనిస్టుపార్టీ ప్రతిపాదించినది. కాని దూరదృష్టిలేని బ్రిటిషు లేబరుపార్టీ నాయకులు ఆ మాటను పెడచెవిని పెట్టినారు.

నిజంగా ఇంగ్లండులో పాపులరు ఫ్రంటు గవర్నమెంటు, ఫ్రెంచిదేశంలో పాపులరు ఫ్రంటు గవర్నమెంటు- రెండు కలసివుంటే ఈ రెండు దేశాల నిరోధానికి అతిశక్తి వుండేది. సోవియటురష్యాతో ఉన్న సంబంధాన్ని మరింత గట్టిపరచుకుని, హిట్లరును ఎదుర్కొంటే, ఒక్క అడుగుకూడా ముందు వేయడానికి హిట్లరు జంకేవాడు. ఈ మారణ యుద్ధం లేకుండానే ప్రజాస్వామికం లోకంలో భద్రంగా వుండిపోయేది. లేక యుద్ధం వచ్చినా ప్రజాస్వామికం యొక్క గెలుపు నిశ్చయమై వుండేది.

### ఫ్రెంచి మహావిప్లవం:

150 సంవత్సరాల క్రితం, నిరంకుశరాజరికాన్ని నిర్మూలించేసి, విప్లవాన్ని తీసుకువచ్చి స్వాతంత్ర్యము, సమానత్వము అనే మానవ స్వేచ్ఛాజీవనసూత్రములను ప్రపంచమంతా ఫ్రాన్సుదేశం ప్రకటించింది. ఆ తర్వాత ప్రపంచంలో జరిగిన జాతీయ విప్లవాలకు ఫ్రెంచి విప్లవం మార్గదర్శిని అయినది. క్రమక్రమంగా, ఆసూత్రాలను ఆధారం చేసుకునే, ప్రపంచమంతా ప్రజాస్వామిక ప్రభుత్వాలు నిర్మాణమైనవి.

### యిరువైయవ శతాబ్దంలో-

అట్లాగే 20 శతాబ్దంలో, రష్యా విప్లవం జరిగిన తర్వాత, ప్రపంచానికి నూతన సందేశమివ్వగా దానికి మంచిదారిణం ఫ్రాన్సుకు మళ్ళీ వచ్చింది.

కాని ఫాసిస్టు సానుభూతిగల్గిన గొప్ప గొప్ప ఫ్రెంచి ఫ్యాక్టరీ యజమానులు, ధనాఢ్యులు, ఇంగ్లండులోని నాజీలకు సహకారులైన ఫ్యాక్టరీ సాహుకార్లు, ధనాఢ్యులతోకలసి కుట్రపన్ని, ఫ్రెంచి పాపులరు ఫ్రంటు గవర్నమెంటును గద్దెకట్టనీయలేదు.

### కార్మిక ప్రాబల్యం:

కార్మికులు [illegible], తమ హక్కులను గ్యారంటీచేయమని అడుగుతూ, నేటికి పాతే అపాయమైన సమ్మెలు కట్టుదిట్టంచేసి [illegible] సహించలేక, విప్లవము వచ్చేస్తున్నదని అని ఫ్రెంచి ఫ్యాక్టరీ యజమానులు గజగజ వణికిపోయినారు. ఫ్రెంచి కార్మిక వర్గానికి తొక్కగలిగిన శక్తి యూరపులోని యేయితర దేశపు కార్మిక బృందానికి లేకపోయింది. అంతేకాదు ప్రపంచకార్మిక బృందం యొక్క [illegible] వల్ల ఫ్రెంచి పాపులరు ఫ్రంటు ప్రభుత్వాన్ని నిలబెట్టుకొన్నప్పటికీ, ఏమి ఆశక్తి! బ్రిటిషు కార్మికనాయకులే మాట్లాడక వూరుకున్నారు.

### యూరప్‌లో స్వాతంత్ర్యం:

యూరపులోమానవస్వేచ్ఛను, ప్రజలయొక్క సుఖ జీవితాన్ని గ్యారంటీ చేయగల ఒక్క ప్రధానశక్తి, కార్మికబృందం. అదీకాక ఈ బృందానికి యజమానులపై పట్టుదీసికోగల శక్తి వచ్చింది. తనశక్తిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటున్నది. కాని ఫ్రాన్సులోవలె, హిట్లరుకు పూర్వపు జర్మనీవలె, రాజకీయశక్తి రానీయరాదు. అది రావాలె. రాజకీయంగా కార్మికబృందం ముందు నడచినప్పుడే గాని, యూరపు ఖండానికి ముక్తి లేదు.

### నాయకత్వం.

20 వ శతాబ్దంలో నాజీ శక్తులాలనుండి, సామ్రాజ్యవాదం ప్రపంచాన్ని రక్షించలేదు. సామ్రాజ్యం సామ్రాజ్యం [illegible]టే, సామాన్య ప్రజలు నల్లబోయినట్లవుతారు; యుద్ధానికి మూలకారణమైన సామ్రాజ్యతత్వం, ఫాసిస్టుతత్వం అభివృద్ధి కావడానికి మూలకారణమైన పెట్టుబడి విధానం వుండినంతవరకే వుంటవి. ఫాసిజం ఎప్పటికీ ఒకరేరీతి పెట్టుబడివుండవలసిన పనిలేదు. దానిని మాత్రం అవతారాలు లేవా మరో ఫాసిస్టు శక్తులబంధాలలో తగుల్కొనియున్న యూరపు ఖండాన్ని బంధవిముక్తంగా చేసేభారం యూరపియను కార్మికవర్గంపై వున్నది. అందుకై ఒక మహత్తర వుద్యమాన్ని ఈవర్గం తన నాయకత్వంక్రింద నడుపవలసియున్నది.

### ఉపసంహారం.

మానవ స్వాతంత్ర్యపోరాటం ఫ్రెంచి, రష్యా విప్లవాలతో ఆగిపోలేదు; ఆగిపోబోదు. మానవ స్వేచ్ఛ సంపూర్ణంగా ప్రపంచమంతా వ్యాపించేదాకా, పోరాటం సాగుతూనేవుంటుంది. స్వాతంత్ర్యాన్ని చవిచూచిన మానవులు, స్వైరత్వం పొందిన ప్రజాలోకం, ఏవిధమైన శాసనత్వాన్ని సహించడానికి అంగీకరించరు.

—



బ్రిటిష్ రాయల్ ఏర్‌ఫోర్సు సర్జంటు పైలటు అబ్జర్వరులు. వీరు జర్మనీ మీదపర్యవేక్షణజరిపి జర్మనుల రహస్యములను కనుగొనివచ్చిరి—



తీవ్రమగు మంచుకురుస్తుండినా బ్రిటిషు సైనికులు తెల్లదుస్తులు ధరించి సంసిద్ధులై వుండుట.

కథ-

# ఫలితం:

—శ్రీ వేములూరి వెంకటేశ్వర్లు.

ఆకటేమంటలో అలమటించే రోగంవచ్చింది. యేం కేయమంటారు? ఓహాప్పుడు. నేనూ అంతు లేని ఐశ్వర్యంతో తులతూగి ఆనందానంద మ్ననుభవించిన దాన్నే! కాని, యిప్పటి స్థితి కొచ్చా! విధి బలవత్తరమైనది దెన్నివిధా లాలో చిస్తేమటుకు లాభం యేముంది? - అంటూ కంటికి కడివెడునీరు కారుస్తూ - తన విషాద గాథను చెప్పడం మొదలెట్టింది - విమల బలవంతంమీద 'కరుణ'.

అలా విచారంతో క్రుంగి లాభం యేముంది? కష్టం అందరికీ వస్తుంది. అట్లాంటప్పుడే ధైర్యంగా, కష్టపరంపరల్ని యెదుర్కోవాలి. ఆకష్టాలు మటుకు కాపురం వుంటయ్యా - ఓహో! అని ఊరడించింది విమల, తనస్థితిని వివారిస్తుంటే కరుణని.

విమల ఆదరణకు కొంతశాంతి చెంది - మనస్సులోని, ఉద్రేకం ఆనక తనవిషయం యిలా అంది. కరుణ - తనమనోభారం కొంత తగ్గించుకున్నట్లు.

ఆమెవలా ఓదార్చేవారెవరూ లేరు. అందుకని విమలతో చెప్పి తన దుఃఖభాజనమైన విషయాలు చెప్తుంది - అశక్తి కనపరచే విమల మొహం చూస్తూ - వినటానికి.

అధికారి యింట్లో పుట్టాను నేను - యేలోటు కనిపించేది గాదు. భర్తదగ్గర కాపురం చేస్తున్నా అలానే వుండేది. ఆనందమయముగా దొర్లుతున్న నా ప్రేమ ప్రవాహం మారుదారి పట్టిందెందుకో!

'వినాశకాలే విపరీతబుద్ధి' అన్నట్టు - నాకీ 'నుదుటిఅయిదు సంవత్సరాల వయస్సులో బుద్ధి ఆవకతవక దారిని పట్టిందేగా. నేను ప్రతిష్ట గల కుటుంబంలో పుట్టి చేసేపని యిదా?

ఆపుట్టినబుద్ధి - అతనిసాతాళాని కిందచేసింది. సుఖంగా, సౌధాంతర్భాగాల్లో - నిరుపమాన సౌందర్యంతో - యెనలేని సౌఖ్యం అనుభవించక ఆపనేమిటి?

-కంపౌండరు - అతనిదగ్గర యేం, ప్రబలత వుందో కాని, వామనస్సు నిట్టే ఆకర్షించాడు. వామనస్సులన్ని చూచి, పరిచయంగా మాటాడ్డాని కంగలు పంకలుగా పెరిగేది.

ఉలి ఉలి - అంటే యేకావుల అన్నట్టు, మాయింటో యెవరికి కొంచెం సుస్తీగావున్నా - అతనే వచ్చేవాడు, డాక్టరికి బదులు. ఆ వచ్చిన వాడు తనపని చూసుకుని వెళ్లిపోయేవాడు గాదు. యేదో బాతాఖాని వేసి కూచునేవాడు - నామీద వాన్మన్మథబాణాలు వదుల్తూ. నా అభిప్రాయ యీ బాతాఖానిలో మునిగిపోయుండటం వల్ల యీచేష్టలు మొదట్లో గ్రహించానో లేదో!

★

స్వంతమనిషికంటే చనువుగా వస్తూ, పోతూ వుండే ఒకరోజున - అకస్మాత్తుగా నన్ను... యింట్లో యెవరూ లేకుండా చూసి మనస్సు తెల్పి కర్షించడంవల్ల, అందుకు బదులుగా చేతులెత్తి పెనవేసింది.

ఈ నా చేష్టల్ని చూసి - చనువిచ్చినవాడం వల్ల నన్ను, నిస్సిగ్గురాలిని చేసి - యేమేమో చే... అక్కడే ఆకర్షించి నామనస్సు - వివిత్రరీతుల్లో పడవేసి, రోజూ, యేనోసమయములో నస్తూండేవాడతను. వాక్చాతుర్యంకోసం. యొత్తిడా! యెవ్వరూనూ వస్తాను అంటూ ఉవ్విళ్లూరే నామనసు తీయరానికే తృప్తినొందేది.

ఇంటికే సర్వాధికారిణినైన - నన్ను, వశపరచుకున్నప్పుడు అతని కేంలోటు? అతనడగడం నేనివ్వడం - వ్యామోహాంధకారంలోపడి వుంటంవల్ల ఇలా అతను మెల్లగా తన జీవనోపాధికి దారి చూచుకొని ఓహోహో పుబెట్టాడు.

నామనస్సుతనిమీద అంతగాఢంగా యెలా నాటిందో! అని ఆలోచిస్తే సమాధానం ఏది కాదు - నాకు.

నేనంటే యెంతో ప్రేమ, విశ్వాసము, వక్క్ వినయాలు చూపేవాడు. అసలు అతని కపట ప్రేమ నన్ను 'అకరైవల్' గా పరిచయంచేసింది. అతనికోసం కోసం ఆమాయకమయిన నామనస్సు దుర్మార్గమైన వ్యామోహపూరితమై - అర్పించుకొనేవేనికి.

అతని వక్క్ విషయములను సంభ్రమించేనేను - అతని కపట ప్రేమను కానుకోలేక - పిచ్చిప్రేమ పొంది, అతని అడుగులకు మడుగులొత్తేదాన్ని. లోతు తెలుసుకోని నన్నాటలాడించేవాడు.

పువ్వులు, కాంతులతో పెరుగుతుండిన - నా సంసార వృక్షమును ఒక్క గండ్ర గొడ్డలితో తెగవతికాడు. ఆదెబ్బతో - నాసంసార వృక్షము ఓక్లకాటుగా నేలకొరిగింది.

★

"ప్రేమ గుడ్డిదికాదని యెవరనగలరు?" అలా కాకపోతే - అనంతమయిన ఐశ్వర్యంతో, తులతూగుతూ, ఆనంద మయంగా - జీవిత కేకటాన్ని, నిరాటంకంగా దొలుపుతూన్న నామన స్సెందుకు కలాపడి త్రోవ కొక్కుతుంది?

ప్రణయసూత్రముచే బంధింపబడిన - నామనస్సు తనతో యేకీభవించింది - మంచి చెడ్డలయినా ఆలోచించకుండా!

మంచి కొంతకాలంక్కుడా తొందరగా తెలియదు. యిలాంటిపనులు వెంటనే 'గప్పు' మంటై, ఊళ్లో అందరికీ తెలవడంవల్ల - పరువు మర్యాదలతోగూడని - మాజాలు తలెత్తి తిరుగలేపోయారు.

పరిమందిని పిలచి చీవాట్లుపెట్టారు నన్ను. కాని యీహా అపవిత్రమయిన నాకు - ఆయింట్లో ఉండబుద్ధి కాలా! నా స్వంత ఆస్తితో అతని వెళ్లా!—

మొదట్నుంచీ అతనితో స్నేహంచేస్తూ - అనేక విషయాలు "గుసగుస" లాడుతూవున్న మా వాడికి - ఓహో "క్రిష్టియను గరల్" తార్వ ంగంచేసి. యెప్పుడో కక్కులా తిరిగేవాడు. (నాకోడుకు)

మా వాడికీ ప్రియురాలిని సంపాదించి పెట్టడంవల్ల - అకాంపౌండరు నన్ను ప్రేమించినట్టు - నన్ను వేరే ఆమెకి ఇష్టానవటం - విని కూడా, అతనికి యెదురు చెప్పలేక - వాతో యేకీభవించాడు.

కన్న తండ్రిని కూడ త్యజించిన - ఆ దుర్మార్గుని లోకం యెన్నో అంటుంది! నాక్కాలు నైనల్ పరిహా చదువుకున్న వాడిలా పిచ్చి ప్రేమలో! ఆచరించరాని, భూలోకమయిన కృత్యాన్ని చూచి పూరుకోవడంవల్ల యింతజరిగింది. యీసంగ తెచ్చ దుగ్రహించాను;

నా కొడుకైతే మటుకు ఏంచేస్తాడు? అతన్ని పోరత్తకుండా - ప్రేమపథంలో బైటపడు మాటాడక పోయాడు.

ప్రపంచంలో స్వార్థంకోసం యిలా చేస్తారు కాబోలు. యింకీ ఓహో మంచివెయ్యేక్తే! వనులు కెలు చెయ్యికో వానికి—

ప్రేమ ప్రవాహంలో మునిగి "ఉక్కిబిక్కి" కావడం వల్ల నా కొడుకుచేసే చేష్టలు కూడా నన్ను జ్ఞానాంధకారంలో త్రోసివై. అసలు మాకెపక్కన్న మంచికే అనిపించింది.

చేతిలో డబ్బున్నప్పుడేం తెక్కుఓ? అతని వశమయిన నన్ను మొదట్లో విలాసంగా, ఆనందమయలోకంగా ఈ యూల్లో పాడు. అంతా నామనస్సును మరింత ఆకర్షించింది కని మీద - ఆడ్డులేకుండా యెంతోకాలం నడుస్తుంది.

★

ఒకప్పుడతని కొంతకే అతిరతి పడిన - నామనస్సునన్ని చూస్తే - అసహ్యించుకునేది. యిప్పుడా డబ్బు డబ్బు అని కలవరిస్తే యెలావుంటుంది.

అడిగినప్పుడు యెంత కావాలంటే అంత లేదంటే! అతిరించి కొంత దేవిరించి కొంత కాకేసేవాడు. గృత్యంజలాలు అసలే లేవంటే. చావమోదేవాడు. అందుకని ఆనిపొక్క ము కలిగింది.

అగ్నిసాక్షిగా పెళ్లిచేసుకొన్న - భర్త యేమీ అనలేదే? ఇతనిలా కొట్టా. యిల్లు, వల్లా, గుల్లచేస్తున్నాడే! అని అనేకవిధాల యేడ్చి ధీగవంతుడ్ని ప్రార్థించేదాన్ని.

యేదో ఓడింగా నా ఆస్తింతా కాజేసి తానే, ధనికుడయ్యాడు. అంగనరతా ముఖ్య మునమండిన కన్నవ జంటసెత్తి కెక్కింది. ధనము పొందుడైన అతనికిప్పుడు. లుక్కా ఫకీరుతో సమానమయిన నేనెందుకు? అతని ప్రవర్తిగా. ఆతన్ని నేను అంతవరకే. అని తెలుసుకున్నాను. కెల్లముంటేనే చీమలు - అనిగ్రహించుకున్నాను. అతని చేష్టలవల్ల, నాదగ్గర డబ్బున్నంత వరకూ లాలించి. కామించి, ప్రేమించాడు. యిప్పుడు మనస్సుని కాకుండా నా దేహాన్ని కూడా నిరాకరించాడు.

ఆమాయకతతో నిండిన - అతని మనస్సులో దయకు చోటులేకపోయింది. నాకై. నాకు అవి వేకంకాకపోతే - యవ్వనం దాటినవన్ను, నా యందాన్ని చూచి ప్రేమించాడా అర్ధే! నాదగ్గరున్న డబ్బును, యెలాగో మాయంచేయటానికే తడాకా నాటకమాడాడు. అంతవరకూ, లోపల అయిస్తేయన్నా డబ్బు ఖాళీఅయ్యే వరకూ, కపట ప్రేమయనా, కార్యంతంగాలేదే! అనుకున్నా.

★

కలిమి పోయింది సరే, కలిమే ప్రపంచి పెద్ద మ్మనిషాడా అర్పించి. నా జీవితం యెలా వుంటుందో? పోనీ యెలాగైనా నాలుగు మెతుకు లైనా తెస్తాడుగదా! అనుకుంటే అవి కరువైనయి.

కోరుగలవాడిదే రాజ్యం. అల్లాగే కొంచెం నేను గలిగి అతనంటే కొంపిరు నడుస్తాను. ఆ ధీయమనేవాళ్లలో - మా కాంపౌండరుకొకడు. అంగుకని నన్ను - ఆ పైల్ నాకికే ట్రాన్స్ఫర్ చేసాడు. యీహా నామీద స్వాలో మార్చాడు. యిప్పుడు అతనుకాదనడం తిన్నింది.

క్రొత్తగా వచ్చేవాడు 'పశులాప్పను' అతనా రోజులొచ్చి తనకామాన్ని తీర్చుకొనేవాడు. నాకు తప్పేదేముంది. పిస్తులేక - తమ ప్రేమించి తెచ్చి పెట్టుకున్న - నన్నిలా, తార్చటానికి మొహం యెలా వెళ్లిందో! అతనికతి మంచిది కాబోలు. కొంతకాలం దొర్లిపోయింది.

ఒకటేకి కెందు. యింకెన్నో! అనుకున్నా. నా ప్రస్తుతచరిత్ర ఓక వేశ్య జీవితంలా దొర్లింది. ఇంట్లో తిండాన్ని కోకటి పోటుకు వెతస్తే రోజూ! అందుకే యింతదుఃఖా తప్పులు!

ఇద్దరూ ఛూపారు, అని అనేకవిధాల అవరణ లాడరించమన్నారు. వెళ్లల పెట్టించుకోమన్నారు. యింకా యెన్నో అన్నారు. ఆఖరికి అతని (కాంపౌండరు కాపించిన) చలిని పెట్టి - వాడిల్లు డబ్బు సంపాదిస్తాదేమో! అనుకున్నా.

వాళ్లాదరించమనిన పనులు నా కసహ్యం కల్గించినై. అందుకని ధైర్యంచేసి - అప్పటికే మాదుచేతులు మారితే గదా! నాకిది చూపించా! యింకా యెంత...! అనుకున్నా

★

పునుజాతిలో - మను కామాన్ని, కొంతకు అనేకమంది స్త్రీలను, తోటిపిల్లా కామించి - నారిలల కొంత ఆనంద మనుభవించి - నీచమ పట్టెను మనుకుంటే - జనంకొడుతారు. యీ పని చూస్తుంటే అపరిమితమైన దుఃఖం కల్గింది.

నాకీనా అప్రతిష్ట మీద విరక్తిం. మద్యపాన్యం గా అలవరంకపోయినా - బలవంతం మీద నేను చేసినపని వేశ్య వృత్తి యింది. అందుకని నా Way మార్చుకోవలదా!

ఆహా! కాలక్షేపకేశ్యం యిలా ఉన్నదా! వాళీవితము ఒక నాటకరంగ మందే! ఒకప్పుడు ఆనందోత్సాహ సముద్రంలో యిమిడి, అనంత ఐశ్వర్యములతో తులతూగి - మితిలేని ఉత్సాహంతో - ఓడుదుడుకు లేకుండా నిరాటంకమయిన జీవితకేకటాన్ని ప్రశాంతంగా గడిపిన నేను యిప్పుడు అజ్ఞానమనే అంధకార బంధరంలో, అవివేకమై పాపపంకిలమైన యీ అవినీతి కార్యం గాలించి ఘోర పాపమున కొడిగట్టింది దులపు - అనేకవిధాల చింతించా!

యేకాకినైన - నన్ను చూస్తే జగం అనేక విధాల నూకిస్తుంది. యిలాంటి పని అందుకూ తెలిసిన క్షణంలో రక్తం ఉడుకులెత్తి పొంగి పొంగి - శరతిరంగా ప్రవహించిపుంటుంది.

నేను నాలుగు భాషలు తెలుసుకున్నదాని నే. ఇంగ్లీషు, తెలుగు, హిందీ, గుజరాతీ వచ్చు, బొంబాయి మాస్టర్గామం ఆనడంవల్ల యిన్ని భాషలతో పరిచయం వుంది. ఇన్ని వున్నా నేను యీస్థితికి రావడం కారణం నాకే అనిష్టంగా వుంది.

ప్రతిరుపాలెంపు లేదయినా పూరాపెళ్లి బ్రతుకు నన్ను తెప్పించుకుంటాం. అని, తెలవాడి వదలా! ధగగంతండి పయలవల్ల - గుడిలో మెల్ల - అన్నట్లు కొవాళ్లుగడిచాయి!

మళ్లీ పాడుకోటులు యేంచేయమో ఒకామెన వాళ్ళమ్మాయికి ట్యూషను చెప్పమని జీతం మాట్లాడి కొంతకాలం అయింది. ఒకరోజున అతను నన్ను - ఆను కామేచ్ఛ తీర్చమని బలవంతం చేసాడు.

నాకర్మ యెక్కడికి వెళ్లినా యింతేగదా! అనుకుని - అసహ్యంతో ఆగ్రామంవదలి, బ్రతుకు మూలకూడా వదిలి, అంతకంటే యింకేత్రి నాదారి దొరక్కపోదుగదా! అని యీగ్రామాని కొచ్చాను, నా అదృష్టంవల్ల మీ రాదరించి; వాకెక్కైనా దొరికారు.

నేనుపడిన యీకష్టాలన్నీ తల్చుకుంటే - నా గుండె బద్దలైపోతుందిప్పుడు. యిదివరకున్న నాస్థితి, యీస్థితి పోల్చుకుంటే భూమ్యాకాశాలకున్నంత తేడావుంది. యీహా లోకంలో నాను తోడు - తుక్కు లేమగదా! నే నందుకే, నిర్మూలనై పోయా! యీ జీవితంమీదనాకు విరక్తి కలిగింది. యీహానాకు యే సహాయ్యా.........! అంటూ దుఃఖపూరితమైన కంఠంతో తన విషాద కథను చెప్పి తీవ్రమయిన వేదనిట్టూర్పు విడిచింది - కరుణ;

ఆమె దీనస్థితికి జాలిపొంది తానూ, కరుణ నిట్టూర్పుతో కలిపి ఒహో నిట్టూర్పు విడిచింది.

———

# అరెస్టులు - ఆంక్షలు

## బాబా సోహనసింగ్ భాక్నా.



## యస్. యస్. బాట్లీవాలా.



నలాహాలో జరిగిన అ. భా. కిసాను (రైతు) మహాసభకు అధ్యక్షత వహించినవాడు. ఇండియా రక్షణచట్టంక్రింద గయలో అరెస్టుచేయబడినాడు.

★

అఖిలభారత కిసాన్ సంఘ సయుక్త కార్యదర్శి బాగ్‌సింగ్ గారిని గయలో అరెస్టుచేసారు.

★

అఖిలభారత "ఫార్వర్డ్ పార్టీ" సభ్యుడగు "శిశిర రాయ్" గారిని జులై 12 వ తేదీన బెనారస్‌లో అరెస్టుచేసిరి.

వీరికి ఇదివరకు 3 పర్యాయములు బెంగాల్, బీహారు రాష్ట్రాలలో వివిధప్రాంతాలలోకి రాగూడదని ఉత్తర్వు ఇవ్వబడి వుండింది.

★

13 వ తేదీ రాత్రి మదరాసులో బ్రాడ్వేలో కాంగ్రెసుసోషలిస్టుపార్టీ ఆఫీసు స్పెషల్ బ్రాంచ్ పోలీసువారిచేత సోదా వేయబడింది. వారికి కొన్ని కాయితాలు చట్టవిరుద్ధమైన చిక్కాయి.

★

మదరాసు చాకలి పేటను పోలీసువారు సోదావేసి చట్టవిరుద్ధమగు కొన్ని కాయితాలను వశపరచుకొన్నారు. ఈ సందర్భంలోనే మదరాసు "ప్రెస్ లేబరు యూనియన్" సభ్యుడు కె. మునుస్వామిగారు అరెస్టు గావించబడిరి.

★

మదరాసు సోషలిస్టుపార్టీ కార్యసంఘసభ్యుడు మరియూ మదరాసు "పాగాకుసంఘం" పనివారి యొక్క జనరల్ సెక్రటరీ అయిన టి. ఆర్. సుబ్రహ్మణ్యంగారు జులై 14 వ తేదీన అరెస్టు గావించబడిరి.

★

ఇల్లు సోదా వేసినపుడు నిషేధించబడిన కరపత్రాలు బయటపడ్డాయని కన్ననూరులో వామదేవన్ గారిని అరెస్టుచేశారు.

★

తూర్పుగోదావరిజిల్లా రైతుసంఘకార్యదర్శులు శ్రీ పెనుమత్స సూర్యనారాయణరాజు గారిని రాజమండ్రి పోలీసులు అరెస్టుచేసి, కేంద్రప్రభుత్వం "డిఫెన్ ఎమర్జెన్సీ" చట్టక్రింద కేసు పెట్టారు 18 తేదీకి రంపచోడవరముకు వాయిదా వేసారు.

★

గుంటూరుజిల్లా అలకూరపాడుగ్రామ నివాసులయిన నారన అమరయ్యగారి[illegible] సభలో ఎక్కడా ఉపన్యసించ[illegible] ఉపన్యసించినచో ఏర్పా శిక్షకో[illegible] ప్రభుత్వమువారు ఉత్తర్వు జారీ చేసారు.

★

బొంబాయి కార్మిక నాయకుడు ఇండియా రక్షణ చట్టంక్రింది జైలునుండి విడుదలైన వెంటనే తిరిగి కలకత్తాలో అరెస్టు చేయబడెను.

★

సుబోధ్ ముఖర్జీ, సత్యభూషణసేన్ గార్లకు 15 రోజులక్రిందట ఒక ఉత్తర్వు జారీ చేయబడి వుండినది. దానిని వారు తిరస్కరించుటచే జులై 14 వ తేదీనాడు "కోమిల్లా"లో అరెస్టు గావించబడిరి.

★

నాగపూరు చేనేతపరిశ్రమ సంఘానికి ఉపాధ్యక్షుడుగా నుండిన "కలాల్ కర్ని" గారు పూనానుండి రావడంతోనే జులై 12 వ తేదీన అరెస్టు గావించబడిరి.

★

రద్దయిన బెంగాలురాష్ట్రీయ కాంగ్రెసుకమిటీ తాత్కాలిక కార్యదర్శి శ్రీ అనిలచంద్రరాయ్ గారు ఇండియా రక్షణ చట్టం క్రింద జులై 16 తేదీ ఉదయం అరెస్టుచేయబడి జైలుకు తీసికొనపోబడిరి.

కలకత్తా స్పెషల్ బ్రాంచి పోలీసువారు 12 వ తేదీ ఉదయం ఏడుగురు కాంగ్రెసు వారిని ఇండియారక్షణ చట్టప్రకారం 5 గురిని అరెస్టుచేసిరి. అట్లు అరెస్టు అయినవారిలో పూర్వము డిటెన్యూగావుండిన అశ్విని గంగూలీ రాష్ట్ర ఫార్వర్డు బ్లాకు సభ్యుడు భవానీ శంకరు గార్లు కూడా నున్నారు.

★

"బర్మా నాడు" అను తమిళ దినపత్రిక సంపాదకుడు వి. హెచ్. డేవిడ్ గారును, "స్వాతంత్రన్" అను తమిళ వారపత్రికా ప్రధాన సంపాదకులగు సుందర మొదలియారుగారలు జులై 18 తేదీన బర్మా దేశరక్షణ చట్టప్రకారం అరెస్టుగావించబడిరి. డేవిడ్ గారు 'బర్మానాడు'లో ఒక ఘాటుమైన వ్యాసము వ్రాసినారట. మొదలియారుగారు తన పత్రికలో "ముస్లింలీగు"ను గురించి సంపాదకీయము వ్రాసిరట.

★

ఏప్రిల్ 5 తేదీన ఇవ్వబడిన గవర్నమెంటు ఉత్తర్వుపై నిమర్శించినందులకై కలకత్తాలోని "భారత్" అను దినపత్రికా సంపాదకులు "మఖన్ లాల్ సేన్" అనువారు, ప్రింటరు, పబ్లిషరు అయిన డి. యన్. ముఖర్జీ గార్లు ఇండియారక్షణ చట్టప్రకారం జులై 12 వ తేదీన అరెస్టు గావించబడిరి.

★

పాట్నాలో సుభాసుబాబు అరెస్టు నిరసన సభలో ఉపన్యసించిన వెంటనే కిసాను నాయకులున్నూ, రాంఘర్ రాజీ వ్యతిరేకసభ ఆహ్వాన సంఘ కార్యదర్శియగు శ్రీ ధనరాజశర్మ గారిని అరెస్టుచేసిరి.

★

కలకత్తా ట్రాంవే పనివారల సంఘ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇస్మాయిల్ గారు కలకత్తాలో వుండకూడదని అధికారులు ఇదివరకు నోటీసు యిచ్చారు. ఢక్కాలో వుంటున్న ఇతనిని అరెస్టుచేసి ఢక్కా సెంట్రలు జయిలులో నుంచారు.

★

యుద్ధవ్యతిరేక ప్రచారం చేస్తున్నారని యిద్దరు యువకులను లక్నోలో అరెస్టు చేశారు.

# సుభాసుబాబు అరెస్టు

## గాంధిగారి అభిప్రాయం

"వార్ధాకు ప్రయాణంచేస్తూంటే, కోవలోనా గపూరు స్టేషనుదగ్గ ఒక యువకుడు, సుభాసుబాబు అరెస్టును వర్కింగు కమిటీ గమనించలేదేమి అని ప్రశ్నించినాడు. నేను అప్పుడు మౌనవ్రతంలో వుంటని గనక, జవాబు చెప్పలేదు, అది సమంజసమైన ప్రశ్న. నాగపూరులో ఆయువకుడు నన్నడిగిన ప్రశ్న, అనేకులు దేశం మొత్తం మీద వేధించునని నాకు తెలుసు. వరుసగా రెండుమార్లు కాంగ్రెసుకు సుభాసుబాబు అధ్యక్షుడైనమాట వాస్తవమే. పుట్టుకతోనే అతడు నాయకుడు. ఇవన్నీ కలసికూడ, ఆయన గారి అరెస్టును అసమ్మతి తెల్పడానికి తగిన కారణాలు కానేరవు... కాంగ్రెసుయొక్క అనుమతిపై సుభాసుబాబుగారు శాసన ధిక్కారం చేయలేదు. నిర్లక్ష్యంగా, సాహసంగా, వర్కింగు కమిటీనికూడ ఆయనగారు ధిక్కరించినాడు. ఆయన వ్యాక్తికమంవల్ల దేశానికి స్వాతంత్ర్యం వస్తే అభినందించేవాండ్లలో మొదటవాణ్ణి నేనే ...ఇప్పటుంటే పరిస్థితిలో, చిన్న చిన్న సమస్యలపై తగాదా పెట్టుకోడానికి అనుమతిని కోరినప్పటికి వర్కింగు కమిటీ యిచ్చివుండదు.

... ... ...

అంతేకాన్నా (పోల్ వలు, సత్యాగ్రహం) ముఖ్యమైన విషయాలు వందలకొద్ది దేశంలో వున్నాయి. కాని దేశంయొక్క దృష్టి ఇవ్వాళ యొక్క సమస్యమీదనే లగ్నం చేయబడి వున్నది. అసమాన్యకోసం యుద్ధంచేయడానికి దేశంలో సన్నాహం జరుగుతున్నది......

... ... ...

సుభాసుబాబువంటి పెద్దమనిషియొక్క అరెస్టు చిన్న విషయంగాదు... శాసన ధిక్కారం కేసి అరెస్టుగాబడినవారి విషయమై ప్రభుత్వ చర్యను ఖండించడం కాంగ్రెసుయొక్క ఆచారంకాదు, అరెస్టుగాబడినవారిని అభినందించడమే కాంగ్రెసుయొక్క ఆచారం అంటూ" జులై 13-వ తారీఖున హరిజన పత్రికలో గాంధీజీ వ్రాసినారు.

——

# అహింసయందు అచంచల విశ్వాసం

"ఆరోగ్యసోపానము" అనే శీర్షికక్రింద జులై 13 వ తేదీనాడు హరిజనపత్రికలో గాంధీగారు ఇట్లా వ్రాస్తున్నారు.

"ఆజేగారు సిమ్లానుంచి ఇంటికి వెళ్లుతూ సేవాగ్రాంనాడు నావద్దకు వచ్చినారు. చేమిద్దరము ఏకోన్ముఖంగా పనిచేస్తున్నా లేక వేరు వేరుత్రోవల్లో నడుస్తున్నా నాకు ఆయనయందున్న ప్రేమ ఎన్నడూ తగ్గిపోలేదు. అందువల్ల అవకాశం వున్నప్పుడల్లా సేవెక్కడున్నా సరే ఒకసారివచ్చి నన్ను ఆజేగారు చూస్తారు. నా ఎదుట మనస్సు విప్పి ఆయనగారు మాట్లాడుతారు. అప్పుడప్పుడు ఆయనకు తెలిసిన అగణిత సంఖ్యాగల శ్లోకములనుండి ఒకటి, రెండింటిని నాకు వినిపిస్తారు.

మహా భారతములోని ఆత్మ బోధనను సూచించే ఒక చక్కని శ్లోకాన్ని చదివి నా అహింసా విశ్వాసాన్ని ఆయనగారు మరింత బలపరిచినారు.

సేనపలంబించేమార్గం సాధారణంగా అనుకునేటంత కష్టతరమైందిగాదు. ఈరోజున సర్దార్ (వల్లభాయి) గారి మార్గము, నామార్గము రెండూ భిన్నంగా వున్నప్పటికీ మా ఇద్దరి హృదయాల్లో విభిన్నత్వం లేదు. నాలోనుంచి చీలిపోకుండా పట్టి ఆపిన్ని పెట్టడానికి నాకు శక్తి వుండింది. కాని ఇట్లా చేయడం సమంజసంగా నాకు తోచలేదు. ఇంక రాజాజీ తనకు తోచినమార్గం స్పష్టంగా మంచిది అని అనుకొన్నప్పుడు ఆయనను అడ్డుపెట్టడంకూడా మంచిది కాదనుకొన్నాను. అందువల్ల తనమార్గాన్నే అనుసరించమని రాజాజీని ప్రోత్సహించినాడు. అహింసా పరిశోధనము నేను జయప్రదంగా చేయగలిగితే నాలో అచంచలమైన విశ్వాసం వుంటే ప్రజలు ప్రధానంగా అహింసాతత్వాన్ని అవలంబిస్తున్నారని నా తలంపు. నిజమే అయితే మునుపటివలెనే మళ్లీ రాజాజీ, సర్దారు నాతో కూడావస్తారు.

ఇదివరకు అధికార వర్గంమీద మాత్రము అహింసా సాధనము ఉపయోగించబడినది ఇప్పుడు అంతరంగిక తగాదాలలోకూడా దాన్ని ఉపయోగించవలసి వుండింది. ఈ విషయంలో ఏమంత ఎక్కువజయం ఇంతవరకూ కాంగ్రెసుకు రాలేదు.

ప్రతి గుజరాతీ కాంగ్రెసువాదీ పురుషుడుగానీ, స్త్రీగాని అహింసయందు తనకు విశ్వాసముండదని ప్రకటిస్తూ హింసామార్గానికి ఎప్పుడూ వెళ్లమని సర్దార్ గారికి చెప్పుతారని ఆశిస్తున్నాము. హింసవల్ల జయము వస్తేనే గట్టి నామకం ఉన్నప్పటికీ అహింసా విధానమునుంచి ఎప్పుడూ తాము వెళ్లమని వారంతా ప్రకటించాలె. ఎప్పుడైనా తప్పులుచేస్తే మళ్లీ వాటిని సరిదిద్దుకొంటాము. ఒకసారి క్రిందపడితే మళ్లీ పైకిలేచి జాగ్రతపడి అంతకంటె ఎక్కువగా పోరాటం చేస్తుకోవాలె"

——

హౌరాజిల్లా కాంగ్రెసు అధ్యక్షులును, ఫార్వర్డుబ్లాకు నాయకులునగు హరేంద్రనాథ్ ఘోష్ గారిని అరెస్టు చేశారు.

★

బెంగాలురాష్ట్రీ ఫార్వర్డుబ్లాకు ముఖ్యనాయకులగు నరేంద్రనారాయణ చక్రవర్తి, యం. యల్. ఏ. గారిని కలకత్తాలో అరెస్టు చేశారు.

★

'మీ ప్రశ్నలకు జవాబు' అనే ఇంగ్లీషు పత్రికను, బెంగాలీ (కమ్యూనిష్టు బులెటిన్)ను బెంగాలు ప్రభుత్వంవారు నిషేధించారు.

# నాజీ విద్యావిధానం

విద్యకోసమే విద్య, విజ్ఞానంకోసం విద్య - అనేది ఆదర్శమాత్రమే. ఆచరణలో ప్రతిదేశం లోను, విద్యద్వారా Propoganda (ప్రచారం) జరుగుచున్నది.

సమాజానికి చాలా ముఖ్యమైనది విద్య. విద్యా పద్ధతిని అనుసరించి ఆసమాజములోని మనుష్యుల యొక్క ఆలోచనలు వుంటూవుంటవి.

ఆలోచన అనేది ఎంతపనైనా చేస్తుంది. ఇప్పుడుండే ఆచార వ్యవహారాలు బాగులేవు అనుకుంటే, వాటిని మార్పించేదాకా, ఆలోచన గల్గినమనిషికి నిద్రపట్టదు. అట్లాగే ప్రస్తుతపు దేశ పరిపాలన మంచిదిగాదు అనుకుంటే, ఆపరిపాల నను కుంకుడువేళ్లతోటూడ పెకిలించివేసేదాక ఆలోచన మనిషిని ఎప్పుడూ ఆందోళన పలుస్తూ వుంటుంది.

కనక ప్రజలయొక్క ఆలోచనలు ప్రభుత్వా నికి అనుకూలంగా వుండేలాగున ప్రభుత్వం విద్యాపద్ధతిని దేశంలో నెలకొల్పుతుంది. పిల్ల లకు నేర్పే పాఠాలు మొదలుకొని, పెద్దలకు నేర్పే చరిత్రలవరకు, సమస్తం ప్రభుత్వంయందు భక్తిశ్రద్ధలు కలిగించే వాక్యాలతో నిండియుంటా వతె. ప్రభుత్వంచేసిన మేలునుగురించి చెప్పవల సిందేగాని, కీడును గురించి మాటమాత్రం అన రాదు.

విద్యాలయాలు ప్రభుత్వ ప్రచారానికి సాధన ములై పోయినవి. కనకనే జ్ఞానికంగా వాటి విలువ చాల తక్కువ.

... ... ...

ఇండియాలో చిన్న క్లాసులకు వ్రాసిన బ్రిటిషు ఇండియా పాలన చరిత్రల్లో, బ్రిటిషువారు ఇండి యాకు చేసిన ఉపకారాలేమంటే, రైళ్లు వేయిం చారు, తంతితీగలు వేయించారు. కాల్వలు త్ర వ్వించారు. ఆనకట్టలుకట్టించారు అనిఒక జాబితా వుపకారాలుగా వ్రాయించబడివుండేది. "సిపాయి మ్యూటినీ"ని గురించిన నిజాన్ని "కలకత్తాలో చీకటిగది" అబద్ధమనీ, జలియానువాలాబాగులో జరిగిన విషాదగాథ విద్యాలయాల్లో - హెచ్చుమిక్ కమిటీవారిచే ఆక్షేపించబడిన ఏ పుస్తకంలో నైనా వుంటుందా?

ఐర్లండు స్వాతంత్ర్యచరిత్రను ఇంగ్లండులోని బాలబాలికలకు చెప్తారా? నిరపరాధియగు కార్మికనాయకుడు థామసు మూనీని అన్యాయం బుగా ముప్పాతిక జీవిత భాగం కారాగారంలో మ్రగ్గవేసిన సంగతి. అమెరికాలో బాలబాలికలకు విద్యాలయాల్లో తెలుస్తారా!

... ... ...

అట్లా పాఠాలుచెప్పి, చరిత్రలు చదివించి ప్రజల మనుష్యులను తమ కంట్రోలులో వుంచు కోవలెనని ప్రతి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.

సోషలిజం నిర్మాణానికి ప్రజలందరిని ఉద్యు క్తులను గావించే విద్యావిధానం సోవియట్ రష్యాలో అమల్లో వున్నది.

... ... ...

అదేవిధంగా నాజీ జర్మనీలో సంపూర్ణంగా విద్యార్థుల మనస్సుల్లో నాజీతత్వం నాటుకుని పొయ్యేటట్లు సకల విధాలా నాజీప్రభుత్వం పని చేస్తున్నది.

బాలబాలికల ఆటల్లో, యుద్ధానికి సంబంధిం చిన ఆటబొమ్మలను ప్రవేశపెట్టి అందుకుసంబంధిం చిన మాటలనే చిన్నప్పటినుంచివారు మాట్లా డుకు నేర్పుచేశారు.

చరిత్ర, భూగోళం తరిగతుల్లో, జర్మనీ పూ ర్వపు సామ్రాజ్యవైభవం. 1942-51 లో ముందు ముందు జర్మనీ ప్రపంచాన్ని ఆక్రమించియుండే టట్లు చిత్రపటాన్నిగీచి, ఏయే దేశాలు జర్మనీకి ఎప్పుడెప్పుడు హస్తగతమై పోవాలో బోధిస్తు న్నారు:

వీరపూజ విద్యాపద్ధతిలో ఒక ప్రధానాంశం. అడాల్ఫ్ హిట్లరు నీవేమా నాయకుడివి, నీకొరకే మేము ప్రార్థిస్తున్నాము, నీకొరకేమేము పని చేస్తున్నాము జయ హిట్లరుకి జయ్ అనేపద్యాలు పిల్లలకి నేర్పుతారు. గుడ్డలపైన సూదిదారంతో హిట్లరు సైనికులకు స్వారింబ్రూపర్లను బొమ్మలుగా ఆడపిల్లలచేత కుట్టిస్తారు.

ఏసుక్రీస్తు తర్వాత గొప్పవాడెవడీ లోకం లో? అని ఉపాధ్యాయుడు ప్రశ్నిస్తే, అడాల్ఫ్ హిట్లరు అని పిల్లలు జవాబు చెప్పడం నేర్పుతారు.

ఆసీస్తుక్రీస్తు శిష్యులవంటివా రెవ్వరున్నా రా? అని ప్రశ్నిస్తే, ఉన్నారు, గోయరింగు, గోయ బెల్సు, హిట్లరు అంటూ జవాబు చెప్పడం నేర్పుతారు.

అమెరికావారిని గురించి ప్రశ్నిస్తే, వారంతా సంకరజాతివారు. నీకోజాతికి చెందిన ఆర్య జర్మను సంతతికి వారికి అంతరాల భేదం వున్న దని ప్రత్యుత్తరం వివ్వడం నేర్పుతారు.

యూదులను గురించి మరింత అసహ్యకర మైన విషయాలన్నీ తెలుస్తారు.

ఈవిధంగా చిన్నతనంనుంచి, యుద్ధమే పరమ లక్ష్యమని బోధించుతారు. స్వజాతీయ దురభిమా నాన్ని ప్రోత్సహిస్తారు. పరదేశీయులపైన ద్వే షాన్ని కల్పనచేస్తారు. ఆవేశం, ఉద్రేకం, ద్వేషం అసహనం, దురభిమానంతో కూడుకున్న ఆలో చనలు గల్గి విద్యార్థులు పెద్దవాళ్లవుతారు.

ఇండియాప్రజలు "కత్తి లాగె, కల్ల లాగె" గా తయారుచేయబడ్డారు. జర్మనీప్రజలు "కత్తులిచ్చి, కల్లలిచ్చి" గా తయారు చేయుబడుతున్నారు.

---

## మందసా కాల్పుల కేసు

అఖిల భారత రైతు మహాసభతోను, రైతు వుద్యమ మూలపురుషులైన ఆచార్య రంగా, రామలింగయ్య, గౌతు లచ్చన్న. కీ॥ శే॥ శ్యామ బాబుగార్లతో ముడిపెట్టబడిన మందసా కాల్పుల కేసు విశాఖపట్టణం సెషన్సుకోర్టులో సెప్టంబరు 2 వ తేదీనుండి విచారణ ప్రారంభమగునని తెలి యుచున్నది. శ్రీయుత కరుణాకరం సుబ్బా రావుగారు జామీను మీద మందసా రైతులను విడుదల చేయాలని కోరగా, 8, 9, 11 ముద్దా యిలను తప్ప ఇతరులను జామీనుమీద వదలు టకు కోర్టువారు వొప్పుకున్నట్లు తెలియవచ్చినది.

---

## రామలింగయ్యా కేసు

కామ్రేడ్ కొన్నలగడ్డ రామలింగయ్యగారి మీద ఇండియా రక్షణచట్టంక్రింద పెట్టబడిన కేసు చికాకోలు జాయింటు మేజస్ట్రీటుకోర్టులో జరుగుచున్నది.

రైతునాయకులు శ్రీయుత డి. యస్. వల్లభ రావు, హరికృష్ణగార్లు కోర్టుకు హాజరైనారు.

హెడ్కానిస్టేబులు సబ్ యిన్స్పెక్టరు తాతయ్య నాయుడు, యింకొక సబ్ యిన్స్పెక్టరు సాక్ష్య మిచ్చారు. ఇతరసాక్షులు, పోలీసువారు కోరి నట్లు చెప్ప నిరాకరించినందున, వారిని వదలు కొన్నట్లు తెలియుచున్నది.

రామలింగయ్యగారు బంకెము ముఖర్జీ వుప న్యాసమును అఖిల భారత రైతు మహాసభలో తర్జుమా చేసినారట. ఆవుపన్యాసం విప్లవపూరిత ముగా యున్నదట. ప్రభుత్వాన్ని కూలద్రోయా లని అందులో వున్నదట.

రామలింగయ్యగారి తరఫున సత్యనారాయణమూర్తి బి. ఏ., బి. యల్. గారు వాదించారు.

కేసును 18 తేదికి వాయిదా వేసినారు.

డి. యస్. వల్లభరావు,
మందసా రైతురక్షణ కమిటీ కార్యదర్శి

---

### ఇతర పత్రికలు అమ్మితే మరణ దండన.

జర్మను వశమైన ఫ్రెంచి భూభాగంలో గా ని ఇతరప్రాంతాలనుంచి అచ్చయివచ్చే పత్రి కలను అమ్మినవారికి మరణశిక్ష విధింపబడునని జర్మను అధికారులు హెచ్చరిక చేసినట్లు తెలియుచున్నది.

---



ఒక ఉదయం రాయల్ యిండియన్ ఆర్మీసర్వీసు కోరుకు చెందిన ఇండియనులు పనికిపోవుట


# వశీకరణ లేహ్యాం

మునిశీతనము లేకుండచేయుటకు, వీర్యపుష్టి క్యము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు, సంతానప్రాప్తి లేని స్త్రీలను పురుషులకు పెట్టు టకు ఈ మహాయోగరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి. వాడి చూడుడు. లేదా విచారించిన లాభమున్నదా? గుణములేనిచో డబ్బు వాపసు చేతుము. అరగంటలో వీర్యము రాయిగ చేయును. రమించే శక్తి నిచ్చును. 30 దినములకు రు. 3-0-0.

(రతిశాస్త్రం ఉచితం)

**Pandit A. V. Asram,**
***CHICACOLE.***

# మదనమోహన లేహ్యాం

అఖండ శక్తిగలది. యిందు రస, విష, గంధ కాదులుగాని, నిషా పదార్థములుగాని చేర్చ లేదు. ఇది కేవలమూలికలు కూడిక చేత తయా రు కాబడినది. ఇందుగల మూలికా ప్రభావ మే నరముల బలహీనతను నివారించును. నూతన యవ్వనులుగా చేసి, సర్వాంగములకును బలము, శరీరపుష్టి, బలము, ధాతువృద్ధి, శరీర కాంతి, మనఃస్థైర్యము, స్తంభనశక్తి కల్గి యుండు పురుషులయందు మిక్కిలి బలము కలిగించి సంభోగేచ్ఛలేనివారికి సంభోగశక్తి కలిగించి, మరియు రొమ్ముకొనగానిచ్చి, స్త్రీ పురుషుల కామమును కలిగించుటలో దీనికి మించినదింకొకటి లేదని ఘంటాపథముగా చెప్పగలము. 3దినములలో గుణమిచ్చును. శాంపిలు 3 రు. డబ్బీ వాలుగణాలు పోస్టేజి బిళ్లల పంపిన పంపబడును.

22 రు. డబ్బా రు 2-0-0
44 రు, డబ్బా రు 3-12-0
పోష్టేజికర్చులు ప్రత్యేకం.

**Dr. P. Satyanarayana,**
***Kundanagiri Street,***
CHICACOLE, Vizag Dt.


# నమ్మకమైన నగల వర్తకులు

## గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

నమ్మకమగు బంగారు, వెండి నగల వర్తకులు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడియున్నవి. లేనిచో ఆర్డరు యిస్తే వెంటనేచేసి యివ్వబడును




ఒకసారి "వెల్కమ్" బీడి పీల్చినవాని కి మీకుసువాసన, శ్రేష్ఠ తెలియగలదు—

... వృష్టి బొల్లి :వగైరా ... గ్యారంటీ చికిత్స: వివరాలకు ఉచితం బి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు జి. వి. రెడ్డి, గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

## జిన్నా - అజద్ టెలిగ్రాంలు

జూలై 12వ తేదీనాడు అఖిలభారత మహమ్మదీయ నాయకుడగు "జిన్నా"గారు వారికినీ అఖిలభారత కాంగ్రెసు ప్రెసిడెంటు "అజద్"గారికినీ జరిగిన టెలిగ్రాము సంభాషణలను బహిరంగ పరచారు.

మౌలానా అజద్ నుండి జిన్నా గారికి. పరమ రహస్యంగా పంపవలసినది డిల్లీలో జరిగిన కాంగ్రెసు తీర్మానం ప్రకారం నేషనల్ గవర్నమెంటు అనగా అన్ని పార్టీలకలసి ఏర్పడు ప్రభుత్వముకాని పార్టీకి సంబంధించినదికాదు. ముస్లింలీగు రెండుజాతుల సిద్ధాంతానికి అనుగుణ్యంగాని ఏట్టిమార్పును తాత్కాలికంగానైనా అంగీకరించజాలదా! [illegible] ఎవల తంతిమూలకంగా తెలియపర[illegible]ను.

జిన్నాగారు అజద్‌కు ఇచ్చిన జవాబు:— నీ టెలిగ్రాము అందినది. నీయందు నాకు విశ్వాసంలేదు. నీవు ఇండియాయొక్క విశ్వాసమునకు పాత్రుడవుకావు. అందుచే నీతో నేను వివాదించదలచుకోలేదు. కాంగ్రెస్ అనగా విభిన్నపార్టీ మిళితమని పరదేశములకు చూపుటకై నీవు ఒక బొమ్మపిల్లవాడివలె కాంగ్రెస్ అధ్యక్షుడుగా చేయబడిన సంగతి నీవు గ్రహించలేక పోయినావా? నీవు ఎవరినాయకుడవుగావు. కాంగ్రెసు ఒక హిందూసంస్థ. నీకు ఆత్మగౌరవం వున్నట్లయితే తక్షణం అధ్యక్షపదవికి రాజీనామా నిచ్చివెయ్యి. ఇప్పటికే నీవు ముస్లింగులకు ఎంత చెయ్యవలెనో అంత చేసావు. కానిప్రయత్నాలు విఫలమైన సంగతి నీకే తెలుసు కాబట్టివదులుకో.

—

## పంజాబు శాసనసభ.

### రహస్య సమావేశం.

### నిర్బంధముల సమర్థనం.

పంజాబు శాసనసభ జూలై నె 15 తీన సమావేశమైనది. ప్రధాని సర్ సికిందర్‌హయాతు ఖానుగారి ప్రతిపాదనపై, శాసనసభ రహస్యసమావేశముగా మారినది.

అంతకుముందు బహిరంగ శాసనసభలో ప్రధాన మంత్రి పంజాబులో చేయబడిన నిర్బంధములను గురించి ప్రభుత్వచర్యను సమర్థించుకుంటూ వుపన్యసించినాడు.

కమ్యూనిస్టులు కాంగ్రెసు సిద్ధాంతములను విశ్వసించనప్పటికీ, ఆసంస్థను అండగా చేసికొని యుద్ధవ్యతిరేక ప్రచారాన్ని సాగిస్తున్నారు. ప్రభుత్వంమీద విప్లవం తీసుకురావడానికి ఇంతకన్న మంచిసమయంలేదని, రైతులు పన్నులు కట్టకుండా, కూలీలుఫ్యాక్టరీలలో సమ్మెకట్టి, ఇతరత్రా ప్రజలు ఏవిధమైన సహాయం ప్రభుత్వానికి చేయకుండా వుండవలెనని, రహస్య కరపత్రాల ద్వారా వీరు ప్రచారము చేస్తున్నారు. దొంగతనంగా ఇటువంటివారు కాంగ్రెసులోకి చొచ్చుకొనియున్నారని జవహరులాలు నెహ్రూగారుకూడ చెప్పియున్నాడు. కాంగ్రెసుమంత్రి వర్గాలు కూడ, ఇట్లాంటి ఆందోళనాపరులను దగ్గరకు రానీయవద్దని, కార్మికులకు సలహా నిచ్చియున్నారు. కనుక శాంతిభద్రతలను కాపాడడానికి పంజాబు ప్రభుత్వంవారు అవలంబించిన చర్య సమర్థనీయమైనదని చెప్పినారు.

—

## గోపాలురెడ్డి, జిల్లాబోర్డు ప్రెసిడెంటుగార్ల సంచారం-

ఈనెల 21 తేది మొ॥ 24 వరకు కోవూరు, కావలి తాలూకాలలో జిల్లాకాంగ్రెసు అధ్యక్షు, కార్యదర్శులు, మాజీ మంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు, జిల్లాబోర్డు ప్రెసిడెంటు వంగల్లు కోదండరామిరెడ్డిగార్లు పర్యటనము సలిపెదరు.

21 తేది కావలి.
22 ఉ॥ జలదంకి, బ్రాహ్మణకాక.
,, సా॥ తిమ్మసముద్రం, కావలి.
23 ఉ॥ ముంగమూరు.
,, సా॥ అవ్వలదిన్నె, ముంగమూరు.
24 ఉ॥ సింగపేట, మోపూరు.
,, సా॥ అల్లూరు.

గ్రామాదులలోని ప్రజలు సభలుజరిపి, కాంగ్రెసు సందేశముల విని, కాంగ్రెసు సభ్యులుగా చేరి, కాంగ్రెసు యెడ భక్తివిశ్వాసముల ప్రకటింపగోరెదము.

మన్నేపల్లి హనుమంతరావు,
జిల్లాకాంగ్రెసు కార్యదర్శి.

—

## వెంగంపల్లె స్కూలు.

ఆత్మకూరుతాలూకా వెంగంపల్లెకు స్కూలు లేదనీ, పెట్టమనీ ఎన్నోమార్లు వ్రాసుకొన్నాము. మా మొర వినలేదు. మా మెంబరుకు శ్రద్ధలేదు. ప్రెసిడెంటుగారైనా మాకు గతి కల్పించాలె.

—పౌరులు.

## రాపూరు తా॥ రైతులకు

ఈతాలూకాలో రైతులుపడు అన్ని యిబ్బందులనుగూర్చి సంఘమునకు తెలిపినచో ఆయా అధికారులవద్దనుండి ఆవివరాలు తెలిపి [illegible] చేసుకొనుటకు వీలగును. కావున అట్లుచేయ ప్రార్థన.

మీయభిప్రాయ విషయాలు దేశా రామరెడ్డి, ప్రెసిడెంటు, రాపూరుతాలూకా రై. సంఘం, పొదలకూరు. అనుఅడ్రసుకు పంపేది.

బి. పెంచల్‌నర్సారెడ్డి.

—

## సుచ్చుపొదగ్రామ మునసబు కోర్టులో

సివిలు దావా నెం. 5/38.

పచ్చిపుల్సు సుబ్బయ్య:— వాది.

చేవూరి చినకొండయ్య పాలేరు, తిమ్మారెడ్డిపల్లి గ్రామం, వుదయగిరితాలూకా } ప్రతివాది.

యీ నెంబరు వాది ప్రతివాదిమీద యువ నామ సంవత్సర ఆషాడ బ ౯ లుకు సరియగు తే 24—7—35 దీ గల నోటు దావ్యం [illegible] తాలూకు బాకీని రాబట్టుకొనుటకు చేయబడిన దావా 1940 సం ఆగష్టునెల 10 తేది ప్రతివాది ఆక్షేపణకు వాయిదా వేయబడినది. సదరు వాయిదారోజు పగలు 12 ఘంటలుకు కోర్టు యెదుట హాజరై జవాబు చెప్పవలసినదిగా తెలియ చేయడమయినది. అట్లు హాజరుకాని పక్షమున ప్రతివాది పరోక్షమందు సదరు దావామ తీర్మానించబడునని తెలియ చేయడమయినది.

గోగులపల్లి పేరయ్య.
గ్రామ మునసబు


అరేబాబా !!
ఈనాటికి తెనుగులో
కడుపుబ్బా నవ్వించే
హాస్య చిత్రాలు రెండు.

" నవ్వకుండా నవ్విస్తాడు
నాన్న నన్నా ననననానా"

1 బారిస్టరు పార్వతీశం
2 బోండాం పెండ్లి

* బారిస్టరు పార్వతీశం *

పార్వతీశంగారి సంచారం

జూలై 22 బెజవాడ, తెనాలి, గుంటూరు,
రాజమండ్రి, విజయనగరం.
,, 26 బెంగుళూరు, సికింద్రాబాద్.

నటీనటులు:
లంకాసత్యం
వరలక్ష్మి
ము
న్న
గు
సుప్రసిద్ధులు
నూతన ఫక్కీ-
నవీనపంథా-

డైరెక్టరు:
డి. రామచంద్ర

సోల్ డిస్ట్రిబ్యూటర్సు:— సరస్వతీ టాకీస్ లిమిటెడ్, బెజవాడ.

## Postal Complaint.
## పోస్టలు కంప్లెయింటు

ఇందుకూరు పేట పోస్టు యిలాకా శేబూరు వాస్తవ్యులు తిక్కవరపు వెంకట్రమణారెడ్డి గారికి 17-5-40 తేదినుండి పత్రిక పంపుచున్నాము. కాని 17-7-40 తేది వారు తెలుపడంలో గత రెండుమాసాలకుగా రెండు పత్రికలు మాత్రం చేరినవని తక్కినవి చేరలేదని తెలిపినారు. ఈవిషయాన్ని గూర్చి పోస్టలు కంప్లెయింటు చేయబడియున్నది.

ఇట్లే యెన్నో చోట్ల విలేజి పోస్టు జవానుల అజాగ్రతవల్ల పత్రికలు చందాదారులకు సక్రమంగా చేర్చడంలేదు. ఎవరెవరికి చేరడంలేదో వారు దగ్గర పోస్టాఫీసుకు కంప్లెయింటు చేస్తూ మాకుగూడా వ్రాసినయెడల మేము పోస్టలు కంప్లెయింటుచేసి చక్కగా చేరడానికి యేర్పాట్లు చేస్తాము. మరిన్ని పోస్టలు విచారణ జరిగేటప్పుడు పోస్టుజవానుల ప్రార్థనలకు లోబడక వున్నయదార్థాన్ని చెప్పవలెను. లేనియెడల పోస్టాఫీసుల యొక్క నిజమైన వుపయోగం ప్రజలకు లేకుండా పోవునని మా చందాదారులకు హెచ్చరిక చేయుచున్నాము.

—మేనేజరు,
జమీన్ రైతు.

# జమీన్ రైతు

**19-7-1940**

## చైనా రక్షణ.

చైనా 3 ఏండ్లనుండి హోరాహోరిగా జపానును ఎదిరించి పోరాడి, ఆత్మస్వాతంత్ర్యాన్ని సంరక్షించుచుకుంటున్నది.

యూరపులో జర్మనీదాడివల్ల ఇతరదేశాలకు ఎంత అనర్థకం కలుగుతున్నదో, అంతకంటె ఘోరమైన విపత్తు చైనాదేశానికి జపాను దండయాత్రవల్ల కలుగుతుంది. జపాను వ్యాప్తి, చైనాకే గాదు, మనదేశానికీ, ఆసియాఖండానికంతటికీ ప్రమాదకరమైన సంఘటనగా పరిణమిస్తుంది.

యూరపుదేశాలవారి సామ్రాజ్యపిపాసవల్ల ఆసియాఖండం ఇంతవరకు ఛిల్చిపిప్పి చేయబడుతున్నది. అందులోని టర్కీదేశం, రష్యాదేశం మాత్రం శృంఖలములను తెగద్రెంచుకొని ప్రజాస్వామ్య స్వాతంత్ర్య పతాకను ఎగురవేసినవి. ముస్తఫా కెమలు పాషా, లెనిను- వీరిద్దరి ఘనతమమైన జీవితములు ఆసియా స్వాతంత్ర్య పిపాసులెల్లరకు ప్రియతమమైనవి.

సీకతోను చైనాలో సన్‌యాటుసేను బయలుదేరి చైనాప్రజాస్వామ్య పోరాటాన్ని లేవదీసినాడు. సనుయటుసేనుకు లెనిను ఎంతో సహాకారం జేసినాడు. 1927 లో చైనావిప్లవం జయప్రదమయ్యే దాకా వచ్చింది. కాని అంతర్గత కలహాలవల్ల మళ్లీ చైనా అడుగుకు కృంగిపోయినది.

తిరిగి చైనా తెప్పరిల్లుకొని ద్విగుణీకృతోత్సాహంతో పోరాడుతున్నది. ఈ పోరాటంలో జపాను గెలిస్తే, అమెరికా, బ్రిటను నోళ్లలో దుమ్ము, హైవావారికి మన్ను, భారతదేశానికి ముప్పు నిగుల్తుంది.

రాజకీయంగా యూరపియను సామ్రాజ్యవాద స్థానంలో ఆసియాటిక సామ్రాజ్యవాదం వస్తుంది.

యూరపులో యిప్పుడు జరిగే మహామానవ మారణ సన్నాహానికి ఈ సామ్రాజ్య తత్వమేగదా కారణం.

ఈ పరిస్థితిలో స్వకీయ సామ్రాజ్య శ్రేయస్సు కోసరమైనా, బ్రిటను, అమెరికాలు చైనాకు సాయపడవలె. హృదయ పూర్వకంగా ఇదివరలో వీరిరువురు చైనాకు తోడ్పడియుంటె, ఇప్పటికి చైనా సురక్షితముగా వుండిపోయేది.

కాని సంపూర్ణ స్వాతంత్ర్య చైనాదేశం యొక్క శుభప్రదమైనస్థితి బ్రిటను అమెరికాలకు యిష్టంలేదు. వీలైతే జపానుతోకలసి చైనాను పంచుకుందామని వారు ప్రయత్నించినారు. జపాను కాస్తగూడ వారికి సందివ్వడానికి యిష్టపడలేదు. అందువల్ల చైనాకు సహాయంజేసి, చెయ్యకుండా తటస్థంగా వారు వూరుకుంటా వచ్చారు.

ఇంతవరకు బ్రిటను చైనాకు కొంత అప్పు ఇచ్చింది. అమెరికావారు 3 వండ్లలో పుగా మొత్తంమీద 11 కోట్ల, 90 లక్షలడాలర్ల విలువగల మందుగుండు సామగ్రి, యేరోప్లేన్లు, వైమానికులు, టున్నమీయన్లను చైనాకు పంపియున్నారు.

బర్మా - చైనారోడ్డు మూతవేస్తే, అమెరికానుండి ఈ సామగ్రివగుండా సప్లయిలు ఆగిపోతాయి. ఇండో చైనారోడ్డు ఇదివరకే మూతబడింది. కనక బర్మా చైనారోడ్డును మూసివేయగూడదని అమెరికా ప్రభుత్వ కార్యదర్శి కార్డెలు హాలుగారంటున్నారు.

బ్రిటనుకు దిక్కుతోచడంలేదు. అమెరికావారికి అసంతృప్తి గలగజేయడం కష్టం. జపానువారితో సమాధాన పడకపోతే, వెంటనే తూర్పు ఆసియాలో యుద్ధరంగం ఏర్పడినా, ఇప్పటి క్లిష్టపరిస్థితుల్లో అదీ ఇబ్బందే.

ఏమీతోచక తాత్కాలికంగా మూడునెలలవరకు బర్మా - చైనారోడ్డును బ్రిటను మూతవేసేసినది.

తనకుమాలిన ధర్మమూ అంటారేమో కాని ప్రజాస్వామ్య రక్షణకు కంకణం కట్టుకొని హిట్లరుతో పోరాడుతున్నానన్న బ్రిటను చేయవలసిన పని గాదిది. దీనివల్ల, తన్ను నమ్ముకొని వున్న చైనాదేశానికి, చేతులార తానెంత అపకారం చేస్తున్నదో బ్రిటను గమనించిందా!

ఇండియా, ఐర్లాండు సమస్యల తర్వాత చైనా సమస్యకూడ బ్రిటనుయొక్క ప్రజాస్వామిక అంతరంగాన్ని పరిశీలింపడానికి వచ్చినదా అనిపిస్తున్నది.

ఇప్పుడీ మూడు నెలల్లోగా చైనా-జపాను తగాదా పరిష్కారం గావొచ్చేది లేదు. మూడునెలలు మూతవేయడం నానాజాతిసమితి పాలసీకి వ్యతిరేకంగదా అని చైనా ప్రశ్నిస్తున్నది. శాశ్వతంగా రోడ్డును ఎందుకు మూతవేయరాదు అని జపాను ప్రశ్నిస్తున్నది. చైనాతో సమాధానం కుదుర్చుకోడానికి జపానుకు ఎంతమాత్రం యిష్టంలేదని బహిరంగంగా జపాను ప్రభుత్వం ప్రకటిస్తున్నది. చైనాను సర్వనాశనం జేసినదాకా జపానురాజ్యదులకు తృప్తియుండదని చైనావారు ప్రకటిస్తున్నారు.

కనక అమెరికాకు, చైనాకు - జపానుకు ఎవ్వరికీ సంతృప్తికరంగాలేని పని జేసేకంటే, బర్మా - చైనా రోడ్డు మూతను తొలగించి, న్యాయంగా చైనాకు తోడ్పడమే ఉత్తమోత్తమైన పని.

### సంధి సమాధానం.

ఈవారం లోపుగా, సంధి సంప్రతింపులకై హిట్లరు యింగ్లండును ఆహ్వానిస్తాడనీ, ఆహ్వానాన్ని అంగీకరించకపోతే, యుద్ధం తప్పనిసరియైతే, అప్పుడు హిట్లరు యింగ్లండుమీదికి దూకవలెనని సంకల్పించుకొన్నాడని స్పెయిను నుండి వచ్చే వార్తలు తెల్పుతున్నవి.

### ఫ్రాంకో ఆశయాలు

స్పెయినుదేశపు నియంత తన మూడుఆశయాలను బహిరంగపరచినాడు. ఒకటి స్పెయిన్ జాతీయైక్యత, రెండు జిబ్రాల్టరు లేవున్నైన సంపూర్ణాధికారం, మూడు ఆఫ్రికాలో సామ్రాజ్య సంపాదన.

### ఐరోపియన్ పౌరులకు నిర్బంధ సంగ్రామ సేవ

35 ఏండ్ల వయస్సులోపలి యూరోపు పౌరులందరిని నిర్బంధసంగ్రామసేవకై పిలిపించడమునకు హైసాలియిగారు ఆర్డినెన్సును ప్రకటించబోతున్నాడని తెలుస్తున్నది.

## నెల్లూరు జిల్లాలో ప్రకాశంగారి కార్యక్రమము.

ఈనెల 16, 17 తేదులలో ఆంధ్ర రాష్ట్రీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ప్రకాశంపంతులుగారు యీజిల్లాలో సంచారం జరిపి గ్రామ పునర్నిర్మాణ ఏర్పాట్లను గావించిరి. 17 తేది ఉదయం నెల్లూరుకు 4 మైళ్లదూరములోఉన్న పెదచెరుకూరు గ్రామమునకు విచ్చేసిరి. ఇచట గ్రామ పరిస్థితులు విచారించి, యీగ్రామము అన్నివిధముల గ్రామ పునర్నిర్మాణమునకు తగియున్నదని నిర్ణయించిరి.

సాయంకాలము నెల్లూరుకు 10 మైళ్ల సమీపమునవున్న పినాకిని సత్యాగ్రహ ఆశ్రమమును పల్లిపాడు గ్రామమును దర్శించిరి.

యీపర్యటన సందర్భములో జిల్లాకాంగ్రెసు కార్యకర్తలు దువ్వూరు బలరామిరెడ్డి, మన్నేపల్లి హనుమంతరావు, జిల్లాబోర్డు ప్రెసిడెంటు బంగల్లు కోదండ్రామి రెడ్డిగారు, మునిసిపల్ ఛేర్మన్ ఆనం చెంచుసుబ్బారెడ్డి, ఓరుగంటి వెంకటసుబ్బయ్య యం. యల్. ఎ గారు పంతులుగారి వెంటనుండి, ప్రచారము జయప్రదముగా జరుగునట్లు చేసిరి.

తే 17 ది మధ్యాహ్నం 1 గంటకు పంతులుగారు జిల్లాబోర్డు భవనమున జిల్లాబోర్డు, మునిసిపల్ కాంగ్రెసుపార్టీ సభ్యులకు గ్రామ పునర్నిర్మాణము గూర్చి విపులముగా ఉపన్యసించిరి. సభ్యులందరు యీ విషయం శ్రద్ధవహింపవలయునని కోరిరి. సా॥ 6 గం॥కు యానాది హాస్టల్ ప్రారంభోత్సవమును దర్శించిరి. అచట యానాదులకు వడుకుటను నేర్పించి, స్త్రీల చే యీ కార్యక్రమము సాగించవలయునని.

కీరిన్నకనుపూరులో స్పిన్నింగు నిర్మాత శ్రీ పా॥ గోవిందరావుగారిని పిలిపించి, అచటి అవకాశములనుకూడ తెలుసుకొని, అచటగూడా యీ కార్యక్రమము సాగించు అవకాశములను పరిశీలించిరి.

యీజిల్లాలో ప్రస్తుతం యీమూడు సెంటర్లలో గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమము సాగించుట ఉత్తమముగా నుండునని యు, జిల్లాబోర్డు జిల్లా కాంగ్రెసు కార్యక్రమము పూనుకొనవలయునని హెచ్చరించిరి.

## హిందీ ట్రైనింగు కాలేజి

తెనాలిలో జూలై తే 15 దిన "హిందీ ట్రైయినింగు కాలేజి" తెరువబడినది. ఇందు అన్ని దిగ్రములకు పరీక్షలకున్నూ తరిఫీదు చేయించుటకు ఏర్పాట్లు గావించబడినవి.

చాలా గ్రామములనుండి విద్యార్థులు వచ్చి శిక్షణను పొందుచున్నారు, కాలేజిలో చేరగోరు విద్యార్థులు జులై 31 తేది లోపలనే వచ్చి ప్రవేశించవలయును.

వి. శంకరరావు 'విశారద్'
ప్రిన్సిపాల్.

## మహాత్ముని శిలావిగ్రహం.

మిస్ క్లేర్ లైటు కన్య నిర్మించిన గాంధీమహాత్ముని శిలావిగ్రహమును ఈనెల 16 వ తేదీనుండి బొంబాయిలో నున్న ఇండియా ప్రిన్సు ఆఫ్ వేల్సు మ్యూజియంలో వుంచినారు. దీనినందరూ చూడవచ్చును.

★

## గంగా కొండయ్యకు శిక్షఖాయమగుట.

అపీలులో గంగా చినకొండయ్యగారికి 1 సంవత్సరం శిక్షను జిల్లాజడ్జిగారు 19 తేదీన ఖాయంచేసిరి.

# నెల్లూరు ముచ్చట్లు:

—విమర్శకుడు—

### బుచ్చి ఎలెక్షన్

బుచ్చి యూనియన్ బోర్డు ప్రెసిడెంటు శ్రీ జనుపర్తి వ్యాదన్న సంతోషమేగాదు తే 10 ది వైస్ ప్రెసిడెంటు గముళ్ల పెద్ద యానాదయ్య అయినాడనేది కూడ ఆనందమే పొనట్టుకు నాకు!

కాని ప్రెసిడెంటు కూలినాలికి పోతుంటే గుమాస్తా కాకితాలెత్తుకొని చేవ్రాలు కోసం పొలాల్లో వెతుకులాడుకుంటూ తిరగడం అసహ్యంగా ఉంటుంది. ఇంటికాడ కూర్చుంటే పొయ్యిలోపిల్లి లేవకపోదు.

కావున వీర్ని ప్రెసిడెంటుగా పెట్టదలచు కొన్నప్పుడు రెండుపుట్ల గింజలు సంస్థానపు ఖజానా నుండిలోలి సర్చి ఒకటి సప్లయి చేసి ఉంటే బాగుండేది.

మరొకమాట కూడ - ఆధారములేని వాళ్ళు ప్రెసిడెంటుగా వచ్చినప్పుడు వారికేదైనా స్వల్ప జీతమో, అలవెన్సో నిర్ణయిస్తే బాగుంటుంది. గోపాలరెడ్డిగారు తనపూళ్ళోనే యీ దృశ్యం చూస్తున్నారు కాబట్టి ముమ్ముందు ఎప్పుడైనా అవకాశం ఉన్నప్పుడు యీచిక్కు తీర్చడం అవసరం.

ఇంకొకమాట:- అసలే చదువు రానివాళ్లను ప్రెసిడెంట్లుగా పెడితేమాత్రం ఆసంఘానికి గౌరవమా? ఈ ప్రెసిడెంటుకు చేవ్రాలుమాత్రం తెల్సు త్వరగా చేయలేడు. కూలివాలికి పోతుంటాడు. కాబట్టి వీరి చేవ్రాలురబ్బరుస్టాంపుచేయించారట!

ఒక చిన్న యితిహాసం:- తే 10 ది వైస్ ప్రెసిడెంటు ఎన్నికనాడు ప్రెసిడెంటు పార్టీ వారు ఒకరు హాజరుకాలేదట. అంతట ప్రెసిడెంటు అన్నాడటగదా! "మాపార్టీసభ్యులు రాలేదు కాబట్టి వాయిదావేయడమైంది" అని వ్రాయమన్నాడట గుమాస్తాను. అసలు మినిట్ బుక్కు గుమాస్తా వ్రాయవలసిందేలేండి.

ఈలాంటి నిశానీ ప్రెసిడెంట్లతో పరిపాలన జరపడం గూడా డెమాక్రసీ అనిపించుకొంటుందా అంటా!

అసలు ఏజాతివాడైనా నిమ్నోన్నతాలతో పని లేకుండా చదువుకున్నవాడు, యోగ్యుడు, ప్రజాప్రతినిధి కావడం లాభకరంగాని గుమాస్తా డిక్టేటరు పిప్పుకింద చేతులుగట్టుకొని దేబిరించే యంత్రమ్ముల ప్రెసిడెంట్లవల్ల సంఘానికిగౌరవమా? దేశానికి లాభమా చెప్పండి!

అయితే ఇక్కడ వైస్ప్రెసిడెంటు యానాదయ్య మాత్రం భేషుగా నిర్వహించగలడు. అవకాశమిస్తే.

★

### పాములమంత్రం ట్రాన్స్ఫర్

వేదాయపాలెం రైల్వేస్టేషన్ మాస్టరు నరసింహాచారియార్ గారి పాముమంత్రం ప్రశస్తంగా ఉండింది. ఇతర జబ్బులకు కూడా లింగం చుండివారు. వారిని అకస్మాత్తుగా అంపాపురం రైలుస్టేషనుకు మార్చడంవల్ల ప్రజలకు చాలా యిబ్బందికలిగింది. వీరిని తిరుగా నెల్లూరుసౌతుకు మార్చినయెడల ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.

★

### గూడూరు సబ్ రిజిస్ట్రార్.

వీరిని గూర్చి మీ కేమన్నా విశేషాలు తెలుసా!

★

### దండోలు స్కూలు

దండోలంటే వెంకటగిరి తాలూకాలోనిది. ఈ తాలూకాలో విద్యాభివృద్ధి కేవలం తక్కువ. వెంకటగిరి మహారాజా రాజగోపాలకృష్ణయాచేంద్రులంతటివారికిగూడా తెనుగుకిందివారు చదువుకోవడం, ప్రయాణ సౌకర్యాలుండడం యిష్టంలేదు. వారిసంకేసులూ ఆదేదారితొక్కారు. కుమారరాజాగారు జిల్లాబోర్డు ప్రెసిడెంటుగిరి చేసాడుగదా! స్కూళ్లను హెచ్చించడంగాని, కొత్తరోడ్ల నిర్మాణంగాని, తన ఎస్టేటులో చేయలేదు. తన ఎస్టేట్లోని 5 లక్షల రైతు లోకంలోని బిడ్డలకు కించిత్తుగూడా విద్యాదానానికిగాని మరే అభివృద్ధిపనికిగాని దమ్మిడీ ఖర్చు చేసిన పాపాన లేదు. కావున యీ ఎస్టేటు గ్రామాలు అన్నివిధాలా వెనుకబడియున్నవి.

ఈ తరుణంలో దండోలుస్కూలు తీసివేతారన్న సంగతి ఖేదంగావుంది. ఆస్కూలును ఆ తాలూకాలో మరెక్కడైనా పెట్టవలసిందేగాని విద్యాశాఖవారి యిష్టప్రకారం కందుకూరుకు మార్చటానికి ఏమాత్రంవీల్లేదు.

కమ్మపల్లెస్కూలుగూడా తీసివేశారట. దీన్ని నెంబులూర్లో పెట్టమని ఆ గ్రామస్థులు ఎప్పటినుంచో మొత్తుకుంటున్నారు. ఈ రెంటివిషయంలో ఆసర్కిల్ మెంబరు గోవిందరెడ్డిగారి కోర్కెను కాదనడానికిలేదు.

విద్యాభివృద్ధి ఏఏ తాలూకాలో ఎట్లావుందో? ఎక్కడెక్కడ ఎన్ని స్కూళ్లున్నవో చూస్తే ఇక్కడి స్కూళ్ళు తీసివెయ్యరు. కావున గమనించకుంటే విసమిస్తుందండి!

★

### ఉడ్ హౌస్ దొరసాని యానాదిసంఘం

ఫ్లాట్ హౌస్ పేటకు పోవుదారిలో సర్వేపల్లి కాల్వగట్టున కట్టిన యానాదిపాఠశాలకు "ఉడ్ హౌస్ దొరసాని యానాదిసంఘం" అనేపేరు ఎందుకు పెట్టవలసివచ్చిందో మాకర్థం కావటంలేదు? దీనికిమేము బుద్ధిపూర్వకంగా ఒప్పుకోము.

★

### పొదలకూరురేంజి అకౌంటెంటు

ఎవరీ సుబ్రహ్మణ్యంగారు? వీరికి L F యింజనీయరు శాకా పోయినా కంట్రాక్టర్లను సతాయించడం మానడంలేదట. ప్రెసిడెంటుగారు నోటీసుకు తీసుకొని విచారిస్తారా లేదా?

—

## రంగాగారి ఆరోగ్యం

రంగాగారి ఆరోగ్యం బాగాలేదు. చాలా చిక్కిపోయియున్నారు.

★

## రంగాగారి కేసు

రంగాగారి కేసు డిసెంబరు 25 తేదీకి వాయిదా వేయబడియున్నది మద్రాసులో.

★

## హాలువెలు విగ్రహం

ఇంతవరకూ 250 మంది సత్యాగ్రహులు అరెస్టయినారు. సత్యాగ్రహం విరమించి నట్లయితే బెంగాలు ప్రభుత్వం హాలువెలు స్మారక చిహ్నాన్ని డల్ హౌసీ స్క్వేయరులోనుండి తీసివేస్తారని అధికారికశ్యా అసోసియేటెడు వార్తాసంస్థకు తెలుపబడినది.

★

## ముస్లింలీగునుండి రాజీనామా.

జిన్నాగారి పెంకితనంతో విసిగిపోయి, మౌలానా హాజరు మోహానీగారు, ఝూన్సీ ముస్లింలీగు అధ్యక్షులైన రఫీకుగారు ముస్లింలీగు నుండి రాజీనామానిచ్చారు.

## స్వర్ణపతక బహూకరణము

### శ్రీమాన్ యేటూరు శ్రీనివాసాచార్యులవారికి



తే 17—7—40 న సాయంత్రం 6 గంటలకు నెల్లూరుమండల పండిత పరిషత్తుమున పురమందిరమున యోగరత్నాకరమునకు "అమృతకర" యను ఆంధ్ర వ్యాఖ్యానమును రచించిన ఆయుర్వేద భూషణ భారతీతీర్థ పండిత శ్రీమాన్ యేటూరు శ్రీనివాసాచార్యులవారికి గొప్ప సన్మానము జరుపబడెను.

మహాసభకు పరిషదధ్యక్షులగు శ్రీ యూతకోట నరసింహంపంతులు (రిటైర్డు సబ్ జడ్జి) గారధ్యక్షత వహించి శ్రీనివాసాచార్యులవారు సంస్కృతమున నుండు యీగ్రంథమునకు సులభశైలిలో చక్కని ఆంధ్రవ్యాఖ్యానమొనర్చి ఆంధ్రులకు మహోపకారము చేసిరని చెప్పిరి.

అంతట ఆచార్యులవారు యోగరత్నాకరమునకు వైద్యశాస్త్రమునగల ప్రాముఖ్యతను గురించియు, అట్టి యీగ్రంథమునకు తాము వ్యాఖ్యానము చేయుటకు లభించిన అవకాశమును వివరించుచు మూలపాఠమున గల పాఠభేదములు, అపపాఠములు, తామెట్లు పరిదిద్దినదియు స్థాలీపులాకన్యాయమున ఉపన్యసించి సభ్యుల సంతృప్తుల గావించిరి.

అవల ఆయుర్వేదాచార్య ఫులుగుండ్ల నరసింహశాస్త్రిగారును, శ్రీ కాలిదాసు వెంకటసుబ్బాశాస్త్రిగారు ఆయుర్వేద ప్రాశస్త్యమును గూర్చి మాట్లాడిరి. శ్రీ వంగోలు వెంకటరంగయ్య పంతులుగారు శ్రీమాన్ ఆచార్యులవారి పాఠపరిశోధనమును గూర్చి ప్రశంసించిరి. పి.డి.వదుర్భా సుబ్రహ్మణ్యశర్మగారు ఆచార్యులవారికి పరిషత్తుమున కృతజ్ఞతను దెల్పుచు తీర్మానమొకదానిని ప్రతిపాదించిరి. శ్రీ గాజులపల్లి హనుమచ్ఛాస్త్రిగారు బలపఱచిరి. అంత అధ్యక్షులు శ్రీయుత పసుర్వేదుల గోపాలకృష్ణమూర్తిగారిచే నొసంగబడిన స్వర్ణపతకమును ఆచార్యులవారికి సమర్పించిరి. ఆచార్యులవారి యుచిత ప్రత్యుత్తరముతోడనూ అధ్యక్షుల సముచిత తుదిపలుకులతోడను కార్యదర్శి వందనములతోడను సభముగిసెను

—

## నాగినేని వెంకయ్యగారికేసు

—

బాపట్ల జూలై 17:—

నాగినేని వెంకయ్య, బుర్లా సుబ్బరామిరెడ్డి గార్లమీద డిఫెన్సు ఆక్టుక్రింద తే 17-7-40 దీన చార్జిషీటు దాఖలుచేసిరి. 13 గురు ప్రాసిక్యూషన్ సాక్షులుగలరు. అమ్మనబ్రోలు, కనపర్తి, దేవరంపాడు, పుల్ల్, మురసుబుల- చేర్ని, చపటపాలెం, దేవరంపాడు, కరణములున్నూ, అసాములలో గలరు. తే 23-7-40 ది సామ్మారు పకాములో విచారణ వాయిదా వేయబడెను. నేటి బాపట్ల వాయిదాకు శ్రీమతి భారతీరంగాగారు నాగినేని లక్ష్మీనారాయణ, గో. వెంకటసుబ్బయ్య, భిక్షరాజు మున్నగుప్రముఖులు వచ్చిరి,

—ఒక విలేకరి.

—

ఒరిస్సా కాంగ్రెస్ పార్టీ సభ్యుడు అయిన పండిట్ గోదావరిస్ మిశ్రా గారికి కాంగ్రెస్ పార్టీలో నుండి తొలగించిరి.

## టర్కీ - రష్యాల సంబంధం

"న్యూస్ క్రానికలు" ఇంగ్లండులోని పెద్ద దినపత్రికలలో ఒకటి. "టైమ్సు" "గార్డియను" పత్రికల తర్వాత ప్రపంచంలో పేరుగల పత్రిక. ఈపత్రికయొక్క డిప్లమేటికు విలేఖరి ఈ జూలై 12 వ తారీకున విపులంగా వ్రాసినాడు.

డార్డనెల్సు జలసంధి యొక్క కంట్రోలు యాజమాన్యం ఇవ్వవలసినదని రష్యాప్రభుత్వం వారు టర్కీప్రభుత్వంవారికి అంత్యసందేశాన్నిచ్చిన మాట అబద్ధం.

రష్యా టర్కీల మధ్య, తర్వాత, ఇంగ్లండు రష్యాల మధ్య, తగాదాలు పెంచడానికి వృద్ధి కించి జర్మనువర్గాలువారే ఈపుకార్లు పుట్టించియుండవచ్చు.

కాని ఈదినంగా పరస్పర అవిశ్వాసాలను పెంపొందించే దానికి జర్మనీకిప్పుడు కష్టసాధ్యమౌతుంది. ఎందుకంటే, రోజురోజుకు, జర్మనీ రష్యాలకు మధ్య కలహం ప్రారంభమయ్యే సూచనలు బాగా కన్పిస్తున్నవి. ఆలస్యమైతే కావచ్చుగాని, ఎప్పుడో ఒకప్పుడు పోట్లాట వచ్చితీరుతుంది.

★

ఇంగ్లండుపైని జర్మనీదాడి జయప్రదమైతే, తర్వాత అట్లాంటిక్సముద్రంలో ముందుకు దారి యుద్ధగింపబడినందువల్ల, దానిదృష్టి సహజంగా, తూర్పువైపుకు తిరుగుతుంది.

కాని ఆదాడి విఫలమైతే జర్మనీతో యూరపులో పోరాడడానికి బ్రిటను ఒంటరిశక్తి చాలదు. పైగా, బహుశా రష్యాను కబళించివేద్దామని జర్మనీ అప్పుడు తలపెట్టవచ్చు.

కనుక, ఈసంగతి సందర్భాలనన్నిటినీ జూస్తే ఇంగ్లండు, రష్యాల మధ్య సఖ్యత ఏర్పరచుకునే ప్రయత్నం చేయడానికిదే మంచిసమయం. జర్మనీకి, రష్యాకు వైరుధ్యం గల్గించడానికి యిప్పుడు చాలా అవకాశాలు వున్నాయి.

★

ఇంకొక విషయంగూడ గమనించవలె. పశ్చిమంలో జర్మనీవల్ల నేకాక, తూర్పున జపానువల్లగూడా రష్యాకు యిబ్బందిగలుగుతుందని, రష్యా ప్రభుత్వం ఆందోళనపడుతున్నది.

కనుక తూర్పున జపానువారివ్యాప్తిని అరికట్టడానికి సుస్థిరప్రయత్నాలు చేస్తామని, ఇంగ్లండు ప్రభుత్వం రష్యా ప్రభుత్వానికి హామీ యిస్తే, పశ్చిమంలో జర్మనీయుగ్రాన్ని కట్టివేసి పెట్టడానికి రష్యా అంగీకరించవచ్చు.

అయితే యిందులో టర్కీకి, రష్యాకువుండే పరస్పర సంబంధాలు టర్కీకి ఇంగ్లండుకు మధ్యవుండే రాజకీయసంబంధాలు రెంటిని జాగ్రత్తగా గమనించి ఆంగ్ల ప్రభుత్వం వ్యవహరించవలసి వుంటుంది.

—

# నెల్లూరు జిల్లాబోర్డు సమావేశము.

## గ్రామ పునరుద్ధరణకు రు 5 వేలు.

నెల్లూరు జిల్లాబోర్డు సమావేశము 17 తేది సాయంత్రం బోర్డుఅధ్యక్షులు శ్రీ వంగల్లు కోదండరామిరెడ్డిగారి అధ్యక్షతన జరిగి క్రింది తీర్మానములు గావించబడినవి.

(1) ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులును, మద్రాసుప్రభుత్వ మాజీ రెవిన్యూమంత్రియును శ్రీ టంగుటూరు ప్రకాశం పంతులుగారు మీటింగు ప్రారంభ సమయమునకు వచ్చియుండిరి. వీరి కోరికపేరకు రు 5 వేలు గ్రామపునరుద్ధరణకు మంజూరు చేయబడినది.

(2) ఇటీవల గాలివాన వలన ముత్తుకూరులో యిండ్లు పడిపోయిన 53 మందికి 176 తాటి చెట్లను ఉచితంగా యివ్వ తీర్మానించిరి.

(3) నాయుడుపేట పంచాయతీబోర్డు పరిపాలన సక్రమంగా లేనందున ఎందుకు రద్దుపరచకూడదని లోకల్ బోర్డు యిన్స్పెక్టరువారు వ్రాసిన జాబును గురించి ఆలోచించి పంచాయితీ బోర్డు పరిస్థితులు చక్కబరచుకొనుటకు 3 నెలలు వ్యవధి యివ్వవలసినదిగా యిన్స్పెక్టరువారిని కోరిరి.

(4) 1. నెల్లూరుజిల్లా ఇండస్ట్రియల్ అండు కమర్షియల్ మ్యూజియమునకు రు 50, (2) జిల్లా హరిజన సేవాసంఘానికి రు 25, (3) సూళ్లూరుపేట హరిజనవసతి గృహానికి ఇంటి బాడుగకు గాను రు 50 లు విరాళములు శాంక్షన్ చేయబడెను.

(5) వెనుకబడిన జాతులవారికి హైస్కూళ్లలో జీతము రద్దుచేసిరి.

(6) సర్వేపల్లి గ్రామంలోని యూనానీ రూరల్ ఆసుపత్రిని ఆయుర్వేద ఔషధశాలగా మార్చవలెనని శ్రీ డి. సి. రాఘవరెడ్డి గారు చేసిన సూచనను బోర్డువారు ఆమోదించిరి.

(7) నైదాపురం పంచాయతీ బోర్డువారు 9-3-40, 12-5-40 తేదుల సమావేశాలలో నిర్ణయించినటుల వృత్తిపన్ను విధించుటకు అంగీకరించబడినది.

(8) గూడూరు పంచాయతీకి మున్సిపాలిటి ఆక్టుప్రకారం బిల్డింగురూల్సును వర్తింపచేయవలెనని పంచాయతీ ప్రెసిడెంటు వ్రాసినజాబు అంగీకరించబడినది.

(9) మనుబోలుగ్రామంలో ఒక పశుచికిత్స కేంద్రమును స్థాపించ తీర్మానించిరి.

(10) కనుపర్తిపాడు, నావూరు, పార్లపల్లె, పెదచెరుకూరు గ్రామాలలో గ్రామరీడింగు రూములను స్థాపించవలెనని.

(11) మడమనూరు గ్రామంలో మెటర్నిటి సెంటరును స్థాపించతీర్మానించిరి.

(12) నెల్లూరుతాలూకాలో వుండే ఆసుపత్రులను ఫిర్కాకు అధమం ఒక్కటయినా వుండునటుల సర్దుబాటుచేయవలెనని తీర్మానించిరి.

(13) బోర్డు పరిపాలనలోవుండే ఆంగ్ల వైద్యశాలలన్నిటిని ఆయుర్వేద వైద్యశాలలుగ మార్చి దీనివలన మిగులు ద్రవ్యంతో క్రొత్త వైద్యశాలలను స్థాపించవలెనని తీర్మానించిరి.

(14) నెల్లూరు తాలూకాలో పడమర, మనుబోలు మజరా చెన్నపల్లెగ్రామాలకు ఒక్కొక్క ఆకోటను కొనియిచ్చుటకు తీర్మానించిరి.

# మైసూరు జడ్జీల తీర్పు.

## గాంధీగారి సానుభూతి.

మైసూరుస్టేటు కాంగ్రెసులో లీడరు దాసప్పగారు ప్రముఖనాయకులలో ఒకరు. వీరు మైసూరులో ఒకప్రాంతంలో 2 నెలల క్రిందట బహిరంగసభలో ఉపన్యసించకూడదని మేజిస్ట్రేటు తెలియపరచిన ఆజ్ఞలను ఉల్లంఘించిరి. జస్టిస్ నాగేశ్వర అయ్యర్ డిపార్టుమెంటుల ద్వారా జరుపుతున్న విచారణకు సత్యాగ్రహులు సహకారం చూపకూడదని గాంధీగారి ఆజ్ఞల ప్రకారం వారు సత్యాగ్రహులకు సలహా యిచ్చినారు.

ఈ రెండు తప్పిదములను చేసినందుకు శ్రీ దాసప్పగారిని మైసూరు న్యాయమూర్తులు తిరిగీ ఎన్నడూ న్యాయవాదిగా పని చేయుటానికి వీలులేకుండా చేసినారు.

ఈవిషయమై "మైసూరు లీడర్లు" అనే శీర్షికతో గాంధీమహాత్ముడు హరిజనపత్రికలో ఒక వ్యాసం ప్రకటించారు.

ఈ క్రిందపొందుపరచినది ఆయనగారి సంక్షిప్త వ్యాసం.

"తీర్పు చెప్పడం సందర్భంలో మైసూరు కోర్టువారు వారియొక్క విధులు మరచిపోయినారనే నాయొక్క ఉద్దేశ్యం. దానివలన శ్రీ దాసప్పగారికి ఏమాత్రము బాధ కలుగలేదు. మైసూరు ప్రజల దృష్టిలో వారికి గొప్పఘనత లభిస్తుంది. కాని మైసూరు జడ్జీలు పక్షపాతానికి గురియైనందుకు వారి ప్రతిష్టకే భంగం కలుగుతున్నదని నేను సాహసించి చెప్పగలుగుతున్నాను.

ఇదివరలో ఇటువంటి అన్యాయం జరిగింది. బుద్ధిహీనతచే పక్షపాత భావంతో పంజాబ్లో మేజిస్ట్రేటు ఒక నిర్దోషిని శిక్షించినాడు. వారిచర్యను సుప్రీముకోర్టు తీవ్రంగా ఖండించింది. తత్ఫలితంగా ఆమేజిస్ట్రేటునే తీసివేయవలసివచ్చింది. ఇదివరకు సైనికశాసనం రోజుల్లో పంజాబులో జడ్జీలను తొలగించలేదు. కాని స్పష్టంగా కనిపిస్తున్న సాక్ష్యానికి ప్రతికూలంగా తీర్పుచెప్పినందువలన ఆజడ్జీలు అపఖ్యాతికి పాలుపడి దుర్భరావమానం పొందినారు. ఈ మైసూరు తీర్పు ఆ పంజాబుతీర్పుకన్నా హీనంగావుంది.

జడ్జీలు తీర్పుచెప్పినందుకు వారిపట్ల సానుభూతి కనపరుస్తున్నాను. కొంత నిదానంగా ఆలోచించినట్లయితే యిలాగ తీర్పుచెప్పినందుకు వారు పశ్చాత్తాపపడతారనే నానమ్మకం.

న్యాయవాదుల పట్టికనుండి తొలగింపుఅయిన శ్రీ దాసప్పకూ ఇతర లాయర్లకునూ నా అభినందనాలు. శ్రీ దాసప్పగారికిదను ఒక ఆశీర్వాదంగా ఉపయోగించుకోవాలనే వారిని నేను కోరుతున్నాను.

---

5000 రూపాయలను స్వంతపుచేసుకున్నా, అనే మొత్తములను మరి ఇద్దరివద్ద హామీయును, ఇవ్వనిరాకరించినందుకుగానూ యం. సి. కిసాన్ నాయకులు పిబ్బనీలాల్ సాక్సేనా యం.యల్.ఏ. గారిని గోరక్పూరులో అరెస్టుచేసి కేసు నడుపుచున్నారు.

---

(15) కనిగిరిలోని శ్రీ సానికొమ్మ మాలకొండారెడ్డిగారి యిల్లు హైస్కూలునకు అనుకూలముగ నుండునా అను విషయం గురించి రిపోర్టు చేయవలసినదిగ (1) జిల్లాబోర్డు ప్రెసిడెంటు (2) జిల్లాబోర్డు ఇంజనీయరు (3) జిల్లా హెల్తుఆఫీసరు (4) జిల్లా విద్యాశాఖాధికారులు కోరబడిరి.

# మందసా రైతు రక్షణనిధి.

—*—

## నెల్లూరువారి చందాలు.

| | | |
|---|---|---|
| 1. | బద్దెపూడి వెంకటనారాయణరెడ్డిగారు | రు. 25 |
| 2. | నాయుడుపేటవారు | రు. 20 |
| 3. | పెనుబోలు వెంకట్రామరెడ్డిగారు | 20 |
| 4. | మిరియాల గోవిందుగారు | 10 |
| 5. | వేమూరు సుబ్బారెడ్డిగారు | 10 |
| 6. | బొమ్మ రామలింగయ్యగారు | 10 |
| 7. | తూమాటి నారాయణరెడ్డిగారు | 10 |
| 8. | దేగా రామిగారెడ్డిగారు | 5 |
| 9. | వెలంపాటి కాశిపరెడ్డిగారు | 5 |
| 10. | మరోమిత్రుడు | 5 |
| 11. | వాకాటి శివరామరెడ్డిగారు | 5 |
| 12. | గణపం బాలకృష్ణారెడ్డిగారు | 5 |
| 13. | కాటు సుబ్బరామరెడ్డిగారు | 5 |
| 14. | ఇడమకంటి బ్రహ్మారెడ్డిగారు | 5 |

ఇప్పటి వరకు చేసిన చందాలివి. జిల్లాలోని రైతులందరు సాయపడాలె. చందాలుపంపదలచు కొన్న దాతలు నెల్లూరు జమీన్ రైతు ఆఫీసుకు పంపిన నిధికి చేర్చబడును

—రామానాయుడు.

18-7-40.

# యానాది హాస్టలు

—*—

యానాదుల భావిభవ్య యుగోదయానికి 17 తేది సాయంత్రమొక శుభలగ్నం. ఆ ప్రదేశం మొన్న మొన్నటిదాకా పాడు బైటబోయ్యి పాయిఖానా దొడ్డి. అసర్వేపల్లికాల్వ ప్రొద్దున్నే బారులుదీర్చి కడుగుతున్న యానాది కుటీరాల మధ్య ఈనాడు అంటే 17 తేది సాయంత్రం పెద్దసభ, జిల్లాలోని ప్రముఖులంతా రావడం యానాదిహాస్టలు "శ్రద్ధానందహోమ్" అనే పేరుతో మాజీమంత్రి గోపాలరెడ్డిగారు ప్రారంభోత్సవం జరుపడం, మునిసిపల్ సింహం ప్రకాశంపంతులు వచ్చి ఆశీర్వాదాలు కురిపించడం, మునిసిపల్ చేర్మెన్ అధ్యక్షతపీఠాన్ని అలంకరించడం, ఇదంతా చెత్తతొట్లో మునుగుతున్న యానాది సంఘ భావ్యభ్యున్నతికి శుభోదయంకాదనిఎవడంటాడు?

ఆహాస్టలుకు ఆర్ల బాలకృష్ణారెడ్డి యానాది సంఘం అని పేరుపెట్టడం, హాస్టలుకు శ్రద్ధానంద హోమని నామకరణం చేయడం, సముచితంగా ఉంది.

ఈ కృషికుడు చెన్నులకంటి రాఘవయ్యగారికిగూడా "యానాది రాఘవయ్య" అనే పేరుపెట్టి కృతజ్ఞత చూపాలన్న ఛేర్మెన్ గారి సూచనాగూడా తమాషాదిగాను గమనార్హమైందే!

—మాసరేకరి.

# వెంకటగిరి చేనేత పరిశ్రమ.

ఇక్కడ చేనేత పారిశ్రామికులకు కూలిచాలనందున నాలుగు నెలల క్రిందట సమ్మెగూడా జరిగింది. అకూలి పొత్తుగా చాలడంలేదు.

బోడిచర్ల బాలనాగయ్యశెట్టి అండ్ సన్సువారు మాత్రం నె 60 రకు కూలి ఇదివరకే హెచ్చించిరి. ఇప్పుడు 100 కౌంటు నూలు బీర 1-కి 0-6-0 లు హెచ్చించి సాయపడ్డందుకు వందనాలు.

అందరూగూడా యిదేమాదిరి కూలి హెచ్చించి పేదకూలీల రక్షించాలని, నేతగాండ్లు ఆందోళన లేకే కూలి హెచ్చింపచేసుకోవాలని మాప్రార్థన.

—ఒక నేతగాడు.

# అంతర్జాతీయ రంగం

(మొదటిపేజీ కొరవ)

70 మంది కమ్యూనిస్టు సభ్యులు జైలులో వున్నారు. ఇంకా ఎంతోమంది దేశాన్ని వదలి పోయినారు. విగతావారలవరూ సమావేశమై సర్వాధికారాలు పెటైనసేనానికి ఆయన మంత్రి వర్గానికి దత్తంచేశారు. మంత్రివర్గంలో 12 మంది సభ్యులు. లావలుగారు అందులో వున్నారు. ఏ కారణంచేతనైనా, పెటైనుగారు వెంటనే అధికార స్వీకారం చేయలేకపోతే, లావలుగారు స్వీకరిస్తారట. అంటే లావలుగారికి ప్రభుత్వంలో ఎంత ప్రముఖస్థానం వచ్చిందో చూడండి. మొదటినుంచీ నాజీల కనుకూలంగా ఫ్రెంచి ప్రభుత్వ రధసారధ్యాన్ని సాగించవలెనని వాదించిన ప్రముఖ ఫ్రెంచిప్రజానాయకులలో లావలుఒకడు.

## స్పెయినులో దొంగనోట్లు.

స్పెయిను ప్రభుత్వంయొక్క కరెన్సీ నోట్లు మోస్తరుగానే వుండేనోట్లు స్పెయినులో చలామణి అవుతున్నవి. జర్మనీ ఏజంట్లు డబ్బుకొరకై ఈవిధంగా చేస్తున్నారని అనుమానం. అంటే స్పెయిను ప్రభుత్వంలోని కరెన్సీడిపార్టుమెంటులోని వున్నతాధికార్లు లాలోచీపడి, దొంగనోట్లు అచ్చువేస్తున్నారన్నమాట.

## ఛానెలుయుద్ధం.

ఇంగ్లీషు ఛానెలునందు ఆంగ్ల నావికాబలం శక్తివంతంగానే వున్నదని, శత్రువుకు ఇంగ్లండులోకి రావడంసులభసాధ్యంగాదనీ, చర్చిలుప్రధాని కామన్సుసభలో చేసిన ప్రకటనస్పష్టమవుతున్నది.

## ఆఫ్రికాలో.

ఈశాన్య ఆఫ్రికాలో మొదోలువద్ద బ్రిటిషు సైన్యాలు ప్రమాదంలేకుండా వెనుకకు మరలి వచ్చినవి. యిక్కడనుంచి గొరిల్లా యుద్ధంకేసే ప్రయత్నంలో ఆంగ్ల ఆఫ్రికను రైఫిల్సు సైన్యాలు మునిగియున్నవి.

మధ్యధరాసముద్రంలో యుద్ధపరిస్థితి యింతవరకు మొత్తంమీద బ్రిటిషువారికి అనుకూలంగానే వున్నది.

## చిన్నపిల్లల రవానా.

ఇప్పట్లో చిన్నపిల్లలను అమెరికాకు బ్రిటిషు ప్రభుత్వం పంపదట. వారిని పంపడానికి తగుమైన సుభద్రమైన కట్టుబాట్లుచేసి తర్వాత పంపుతారట.

## ఏజంట్లు కావలెను

తామర, కరపాణి, చీడలు, గొంతెపుండ్లు, మొగటిల వగైరా చర్మవ్యాధులకు దివ్యమైన మందు. చర్మరోగనివారిణి

దీనిని అమ్ముటకు అన్ని జిల్లాలలో ఏజంట్లు కావలెను. రు 100/- లకు రు 25 కమీషన్ ఇవ్వబడును. 5-0-0 డిపాజిట్టు కట్టవలెను. రు 10 లు మందు పంపెదము.

డబ్బి 1-కి **0-4-0**

కనుపర్తి వెంకటసుబ్బయ్య,
C/O జమీన్ రైతు, నెల్లూరు.

## ఉచితము.

మీరు గనోరియా (సెగ లేక పచ్చ కాకి) అను వ్యాధి నుండి బాగుపడవలచిన మాచే వ్రాయబడిన:

"సెగరోగము"

అను పుస్తకమును చదువుడు. మీరు కార్డు వ్రాసిన తక్షణమే సుందరమగు పుస్తకము ఉచితముగా పంపెదము.

గనోరియా లేబరేటరీ,
నెల్లూరు.

## పెన్నానది ఇద్దరిని స్వాహా చేసింది.

పాపం... నెల్లూరులో ఇద్దరు బాలురు బాలకవి పాండయ్య (పొలకిని రామయ్య, ప్లీడరు, కుమారుడు) దుర్గా కమలాకర్ (దుర్గా శివయ్య, రిటైర్డు ఇన్స్పెక్టరు కుమారుడు) 13 వ తేదీ సాయంత్రం పెన్నకు ఆహుతి అయినారు.

వీరు ఇంకా కొంతమంది పిల్లకాయలు పెన్న అవతలి గట్టుకు షికారు వెళ్లినట్లున్నూ, మరల తిరిగిరావడంలో వీరిద్దరూ నీళ్లలో మునిగి పోయినట్లున్నూ, మిగిలినవారు తప్పించుకొని పరిగెత్తినట్లున్నూ తెలిసింది. ఆటు కర్నాటి రాజగోపాలాచారి (డాక్టరు) గారు అప్పటికి పోయి రాత్రియంతయూ శరీరముల కొరకు వెతికించిరి. మరునాడు తెల్లవారి 8 గంటలకు శవములు దొరికినవి.

---

స్వర్గీయ

### కనివారపు సుబ్బారావుగారు.



పత్రికా రచయితలందు అగ్రగణ్యుడు, స్థానిక స్వపరిపాలన వ్యవహారంలో మార్గదర్శకుడు అకుంఠితమైన దేశభక్తి యుతుడు.

---

## శ్రీమతి కమలాదేవిగారి నిర్యాణము.

శ్రీమతి కమలా దేవిగారు కాకినాడలో జూలై 15 వ తేదీన పరమపదించిరి. ఈమెకు చనిపోవు సమయానికి షుమారు 43 సం॥ లుండాయి. 3 కుమారులు, 3 కుమార్తెలు భర్త ఈమెకుటుంబంలో ఇప్పుడు మిగిలుండేవారు.

శ్రీమతి కమలాదేవిగారు కాంగ్రెసుకు అసమాన సేవ యొనర్చిరి. 1823 లో కాకినాడ కాంగ్రెసులో స్త్రీ వలంటీరు దళానికి నాయకురాలుగా వుండి ఈమె దేశానికి అత్యంత సేవ చేసింది. హరిజనులకు కూడా మిక్కిలి సహాయముచేసి వారన్యున్నతికి తోడ్పడింది.

---

## రూపాయి నాణెములు

రిజర్వు బ్యాంకువారు ప్రతివ్యక్తియూ 50 రూపాయల వరకూ వెండినాణెములు తీసికొనవచ్చునని ప్రకటించారు. ఈనిర్ణయం తృప్తికరంగాలేదని ఇండియా వాణిజ్యసంఘంవారు తెలియచెయ్యగా రిజర్వుబ్యాంకువారు ఈక్రింది సమాధానం ఇచ్చారు.

కారణం చెప్పడానికి ఇష్టంలేనివారు 50 రూపాయల వరకు వెండినాణెములు తీసికొనవచ్చును. ఇట్లనిర్ణయించడం ఇటువంటివారికొరకే. స్వల్ప వ్యాపారములమీద నిర్బంధం ప్రయోగించకుండా వుంచడమే ఈనిర్ణయోద్దేశ్యం.

## శ్రీ రామయోగిగారి జన్మదినోత్సవము.

నెల్లూరుకు 11 మైళ్లలో ఉన్న పల్లిపాడు సమీపాన అన్నారెడ్డిపాళెంలో శ్రీ రామయోగిగారి జన్మదినోత్సవం ఆగష్టు నెల 11 తేది జరుగనున్నది.

యోగిగారు ఉత్తరహిందూస్థాన యాత్రలున్న సేవించుకొని యీనెలాఖరుకు అన్నారెడ్డిపాళెం వస్తున్నారు.

---

## బందిపోటు దొంగలతో సంఘర్షణ.

ఫతేపూరుజిల్లాలోవున్న ఒక అడవిలో పోలీసులకున్నూ ఆయుధధారులయిన దోపిడీగాళ్లకూ ఒక గొప్ప సంఘర్షణ జరిగింది. 2 పోలీసులు 2 బందిపోటు దొంగలు చనిపోయారు. పోలీసువారితో మిలిటరీఅధికారులు సహకారం చేసారు.

"కళ్యాణపూరు" అనే పట్నంలో రోడ్డుమీద దోపిడీగాండ్లు ఒక కారును వదలిపెట్టి వెళ్లినారని తెలిసి వారలకోసరం పోలీసువారు వెతికటం ప్రారంభించారు. "బెర్బిగ్యావ్" రైల్వే స్టేషనుదగ్గర అడవిలో దోపిడీగాండ్లున్నట్లు తెలిసింది. మరికొంత పోలీసుసహాయంతో వాండ్లను అడవి వెలుపలకు తరిమివేయ ప్రయత్నించారు. ఇరుపక్షాలవారు తుపాకులు ప్రేల్చారు. అందులో 2 పోలీసులు, 2 దోపిడీగాండ్లు చనిపోయారు.

ఎట్లో వారిని పోలీసులు లోబరుచుకున్నారు 8 తుపాకులు, కొన్ని తుపాకిగుండ్లు వారివద్దనుండి స్వాధీనపరచుకొన్నారు.

---

### 6 లక్షల విరాళం

జలాంతర్గాములను కనిపెట్టి, మందుగుండుగనులను తీసివేసే ఒక ట్రాలరును భారతీయ నౌకాదళంలో ఉంచడం నిమిత్తం తిరువాన్కూరు ప్రభుత్వం బ్రిటిషుప్రభుత్వానికి 6 లక్షలు విరాళం ఇచ్చింది.

---

### గాంధిజీ సలహాను బ్రిటను స్వీకరించాలి.

కాంగ్రెసు సోషలిస్టుపార్టీ సభ్యుడు ప్రముఖ బాబు బెనర్జీగారు ఇటీవల కాంగ్రెసు వర్కింగు కమిటీ తీర్మానంపై ఈక్రిందిసలహా నిచ్చారు.

"మహాత్మా గాంధీగారు చేసిన సలహాను గ్రేటుబ్రిటను స్వీకరించాలి. కాంగ్రెసు స్నేహితాన్ని బ్రిటను నిరాకరించకూడదు."

---

### హిందూమహాసభ కార్యదర్శిగారి మరణం.

అఖిలభారత హిందూమహాసభ సాధారణ కార్యదర్శి జగన్నాథ ప్రసాదవర్మగారు నాగపూరులో జూలై 10 వ తేదీన మరణించారు.

---

### ఇండ్ల దహనం.

ఉదయగిరితాలూకా వరికుంటపాడు గ్రామంలో ఇటీవలనే షుమారు 25 పూరిఇండ్లు కాలి భస్మీభూత మయినవి.

---

### కాకితాల పరిశ్రమ.

వార్తాపత్రికలకు పనికివచ్చే కాగితాన్ని ఇండియాలో తయారుచేయ్యడానికి ప్రభుత్వంవారు ప్రయత్నిస్తున్నారనియూ, ముడిపదార్థాల కొరకు పరిశోధనలు జరుగుచున్నవనియూ సిమ్లా నుండి తెలియుచున్నది.





పుస్తకాలు స్టేషనరి

మేము నూతనముగ నెల్లూరు చిన్నబజారులో కృష్ణా & కో., అను పేరుతో పుస్తకముల షాపును స్థాపించియున్నాము. సంస్కృతం, ఆంధ్ర, ఇంగ్లి. హిందీ, తమిళ పుస్తకములు, స్కూలు పుస్తకములు, స్టేషనరీ సామానులు యెవరికి యే పుస్తకములు కావలసినను, సరసమైన వెలలకు దొరుకును. గాన తాముల్లరు మా వ్యాపారమునకు తగు ప్రోత్సాహమియ్యగలందులకు ప్రార్థించుచున్నాము.

బజారు నెల్లూరు — జి. సుబ్బారావు, ప్రొప్రయిటర్.




ట్రేడ్ మార్కు



రిజిష్టరు 2480

కాకర్ల కామాక్షయ్యగారి

పక్షవాత నివారిణి డిపో.

మా ధన్వంతరి గుళికలు పక్షవాతం, అర్ధవాతం, మూర్ఛ, తిమ్మిర్లు మొదలైన కోట్లకొలది జనులకు అనుభవపూర్వకంగా ప్రాణదానముచేసి ప్రపంచమంతటను ప్రసిద్ధి చెందినవి. కాకర్ల కామాక్షయ్యగారి ఫోటోమార్కుగల ఔషధములను మాత్రమే ఉపయోగించుడు.

8 రోజులకు ధన్వంతరి గుళికలు, తైలం, కంటిమందు రు 8—0—0

కాకర్ల వెంకటప్పయ్య, నేటివ్‌డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు.
కాకర్లవారివీధి, కాకినాడ

# ఏజన్సీ ప్రాంతంలో గొత్తి సాఖరీ రద్దుచేస్తూ రెగ్యులేషన్

—X—

ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతు సంఘాధ్యక్షుని ప్రకటన.

జూలై 11 తేదీన మద్రాసుప్రభుత్వము రెగ్యులేషనుద్వారా ఏజన్సీభాగములలోని గొత్తి సాకరీ పద్ధతిని రద్దుచేయుచూ ఉత్తరువుగావించిరి. అది కొండజాతులకు కొంత సంతృప్తిని కలిగించిన దైనను పూర్తిగా దారుణమైన ఈ గొత్తి బాధలను తొలగించజాలదు.

మాడుగలు కొండజాతి సంఘంవారు, ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతు సంఘం యాజమాన్యమున మూడు సంవత్సరములనుండి గొత్తి సాకరీ మొదలైన కొండజాతుల అవాగరీకి యిమగుమానాటి బాధలను తొలగించవలెనని ఆందోళనము చేయుచున్నారు. వీరు విచారణ ఫలితంగా తయారుచేసిన "మాడుగలు కొండలలో" అనే 12-3-39 తేదీగల సమగ్ర రిపోర్టు మన ఆంధ్రపత్రిక ఆంగ్లపత్రికలవారు ప్రచురించి ఈయుద్యమానికి సాయపడిరి. అంతర్జాతీయ కార్మికసంఘంవారినికూడా ఇది ఆకర్షించింది. ఇందుపైన ప్రభుత్వం గత సాలున ఏజన్సీ జిల్లాకలెక్టరుద్వారా విచారణ సాగించి బోర్డు రిమార్కు 5334/393 16-11-30 ఉత్తరం ద్వారా ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతు సంఘంవారి సహకారం కోరిరి. దానిపై రమడుగల సంఘాయిషీ తెల్పుచు బహిరంగముగా విచారణ చేయకోరినాము.

గొత్తి అనగా కొండవానికి పది, పాతిక లేక వందకు మించకుండా పెట్టుబడిపెట్టి ముఠాదార్లు సాహుకార్లు [illegible] 10, 15, 20 సంవత్సరములు ఒకప్పుడు తరములకొలది వానిచే నౌకరీ చేయించుకొందురు. కొన్నిచోట్ల భోజనములు పెట్టకుండాకూడా యీనౌకరీ చేయించుకొందురు. తనడబ్బుకు సరిపోయిన కాలము పనిచేసి కొండవాళ్లు తేల్చుమని అడిగితే "నీవు చేసినది వడ్డీకి సరిపోయినది. అసలుయిచ్చివెళ్లు" మందురు. కనుక బాకీ తాజాగా పున్నట్లు తిర్గి కొత్త పత్రములు వ్రాయించడము కూడా కొన్నిచోట్ల కలదు. ఇట్టివి సుమారు 1000 ఉదాహరణములతో కొండజాతివారు ప్రమాణముతో యిచ్చిన స్టేట్మెంట్లు ప్రభుత్వమునకు తెల్పితిమి. సుమారు రెండు సంవత్సరముల నుంచి మాడుగలు కొండజాతి సంఘంవారు ఇందులకు న్యాయము తేల్చుమని అడుగగా గొత్తియజమానులు వారిని అనేకకష్టములు పెట్టుచుండిరి. ఏజన్సీసంఘాధ్యక్షులగు మర్రి కామయ్యగారిమీద ముఠాదార్లకు గల విద్వేష కారణములలో ఇది ముఖ్యమైనది. కామయ్యగారిపైన ఇదివరలో తేబడిన జామీను కేసు, ఇటీవల తేబడిన ఫాల్సుకేసులోను కూడా పోలీసు సాక్షులుగా వచ్చిన ముఠాదార్లు తమకు చిరకాలము నుంచి అనుభవించుచున్న గొత్తి మొదలైన అక్రమనౌకరీలు కామయ్యగారి ప్రచారమువల్ల పోవుచున్నవని నిజమైన తమ ద్వేషకారణాలు అంగీకరించారు. ఇల్లాంటి సాక్ష్యాన్ని పుచ్చుకొనే ఈ సాక్ష్యాల్లోకూడా అసందర్భాలున్నాయనికూడా అంగీకరిస్తూనే కామయ్యగార్ని ఇటీవల మూడు మాసములు అధికార్లు జైలుకు పంపించుటవలన ఏర్పడిన న్యాయభంగము ఎప్పటికిని కూడిరానిది అయితే ఆయనయొక్కయు కొండజాతి సంఘంవారియొక్కయు శ్రమన్ను, త్యాగము ఈవిధంగా నైనా కొంతఫలించుట సంతోషమే.

గొత్తి అనగా మనుష్యులను కుదువపెట్టుట, అనగా ఏజెన్సీలో ముఠాదార్లు, సాహుకార్లు తమ వ్యవసాయములకున్నూ నౌకరీలకున్నూ ఉపచరించే పశుగణంక్రింద కొండవాళ్లను చూచి ఉపయోగించుకునే మానసికస్థితి. ఇది దీని సైతికార్థము. కనుక కొండజాతివారు పశుత్వములోంచి మానవత్వహోదా కావాలని లోకానికి ప్రతిటించడమే కామయ్యగారి గొప్ప దోషము.

నేడు ప్రభుత్వమువారు చేసిన రెగ్యులేషను ఇట్లున్నది. నౌకరీని గురించి ఏర్పాటు చేసుకునే షరతులు లిఖితరూపకంగా వుండాలని. అది ముఖ్యంగా ఏజన్సీ సబుకలెక్టరుగారికి చూపవలెననియు కాలము సంవత్సరమునకు మించకూడదనిన్నీ ఇచ్చినడబ్బుకు వడ్డీ నూటికి నెల ఒకటింటికి ఎనిమిదిఅణాల నాలుగుపైసలకంటె మించకూడదనిన్నీ ఇందులో ఏపరతు తప్పిపోయినా అగ్రిమెంటు చెల్లదనిన్నీ తెలుపబడింది.

(1) ప్రభుత్వముయొక్క ఉద్యమము మంచిదే. కాని కేవలం ఈషరతులవల్ల అంత ప్రయోజనము లేదు. అయిదురూపాయిలు కొండవానికిచ్చి సంవత్సరానికి పత్రము వ్రాయించుకొనే కేసులు వందలకొలదీ మా యెదుటకు వచ్చినవి. అందుకని ఒక కనీసవేతనము ఏదో నిర్ణయించి ఇంతకు తక్కువకు వ్రాసుకున్న పత్రములు చెల్లవనే నిషేధ ముండవలెను. కనీసవేతనమునేది నిర్ణయించుటలో ఆంధ్రదేశ కొండజాతుల సంఘంవారు మాడుగల కొండసంఘంవారు ప్రభుత్వమునకు సహాయపడతారు.

(2) వడ్డీరేటు కొండల దిగువకంటె కొండలలో సగము తక్కువ నుండాలి. కొండలలో పదార్థములకు ఉండే ధనరూపకమైన కిమ్మత్తు వెల్లడి ప్రదేశములలోకంటె తక్కువగా ఉండుటవలన తక్కువవడ్డీయే సబబు. ఏజన్సీలకు రిజర్వ్ బ్యాంకుద్వారా ప్రత్యేకపరపతి ఏర్పాట్లు గావించుట మిక్కిలి శ్రేష్టము. అప్పుడుగాని ఈ అమాయకపు ప్రజలకు వ్యక్తిదాస్యము పోదు.

(3) ప్రస్తుత రెగ్యులేషనులో ఏజన్సీ సబుకలెక్టరుకు నౌకరీపత్రము చూపించకపోతే చెల్లదని ఉన్నది. ఇది చాలదు, సదరుపత్రములలో వ్రాసేదగావ్రాతలు కాలముముగిసిన పిమ్మట నే చేయించుకునే నౌకరీలనుగూర్చి సదరు కొండవాని అర్జీమీదగాని, స్వయముగాగాని సబుకలెక్టరులు విచారించి ఒక సంవత్సరము తక్కువకాకుండా అట్టి నేరస్థులకు శిక్ష విధించుటయున్నూ అట్టి నేరస్థుల వలన బాధపడినవారికి తగు పరిహారమిచ్చుటకున్నూ పీనల్ క్లాజులు చేర్చవలెను.

ఈసూచనను ప్రభుత్వము యోచించి అమలు జరుపుట ధర్మము.

ముఖ్యముగా మినుములూరు మాడుగల రోడ్డు వెంటనే ప్రభుత్వం వేయించిన ఈప్రాంత కొండవారికి గల బాధలు సగము తొలగగలవు. ఈ రోడ్డు వేయుటను గూర్చి ప్రభుత్వ మిదివరలోనే సంకల్పించియున్నారు గాన ఆలసించతగదు.

ఎన్. జి. రంగా(?), మందేశ్వరిశర్మ,

అధ్యక్షుడు.

---

# హాల్‌వెల్ గొడవ

—X—

## బెంగాలు శాసనసభలో చర్చ

### ప్రధాని హక్‌గారి ప్రకటన.

బెంగాలు శాసనసభలో జూలై 15 తారీకున కాంగ్రెసుపార్టీ ఉపనాయకుడైన సంతోషకుమార బోసుగారు, సుభాషచంద్రబోసుగారి అరెస్టును చర్చించుటకై, అర్జన్టు మెంటు ప్రతిపాదనను తీసుకవచ్చినారు. రెండుగంటలసేపు చర్చ సాగింది.

ఇండియా గవర్నమెంటుయొక్క 1235 సెక్షను సుభాషచంద్రబోసుయొక్క కేసుకు సంబంధించింది కాదు. హాలువెలు శిలావిగ్రహాన్ని తీసివేసే విషయంలో అతిత్వరలో నిర్ణయానికి వస్తామని బెంగాలు మంత్రివర్గంవారు శాసనసభా వేదికపై చెప్పియుండికూడా, వారావిధంగా చేయలేదు. అందువల్ల సత్యాగ్రహం తప్పని సరి అయింది అని సంతోషకుమారబోసుగారు ఉపన్యసించినారు.

ఆరు నెలలలోపుగా శిలావిగ్రహాన్ని తీసివేస్తామని మంత్రివర్గంవారు చెప్పినమాట వాస్తవమే దాన్ని తీసివేయవలసిందే. కాని ఆగడువు మించిపోలేదు. ఈ లోపుగా సుభాసు చంద్రబోసుగారు త్వరపడినగాని దానికి కారణం లేకపోలేదు. రాజకీయరంగంలో ఆయనగారి స్థితి క్షీణదశకు వస్తువుంటే దాన్ని మళ్లీ పునరుద్ధరించుకుందామని యీ సత్యాగ్రహాన్ని ప్రారంభించినాడంటూ, కోయలిషనుపార్టీ సభ్యుడైన అబుల్ కాశింగారు మాట్లాడినారు.

కాంగ్రెసు-కార్మిక సభ్యుడు నిహారేందుదత్త మజుందారుగారు సుభాసు చంద్రబోసుగారిని అరెస్టుచేసినందుకు ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండించినారు.

యూరోపియను సభ్యుడు సి. డబ్ల్యు. మైల్సుగారు హాల్‌వెలు విగ్రహంయొక్క మంచిచెడ్డలను తాము తర్కించమన్నారు. విగ్రహాన్ని తీసివేసి ధ్వంసం చేయవలెనన్నట్లు కొందరు మాట్లాడుతున్నారు. తీసివేయవచ్చును గాని, ధ్వంసం చేయడం దేనికి? శాంతి, భద్రతలను కాపాడే దానికి బెంగాలు ప్రభుత్వం తీసుకున్న చర్యను వారభినందించినారు.

సుభాష చంద్రబోసునందు తమకు అత్యంత ప్రేమ గౌరవము వున్నాయని చెపుతూ, సత్యాగ్రహాన్ని అపుచేసినతర్వాత కొంతకాలంలోగా అన్నిపార్టీల నాయకులను తాము సమావేశించేసి చర్చించి అందరికి సమంజసమని తోచినవిధంగా "హాల్‌వెల్" సమస్యను పరిష్కరించుకోవచ్చునని ప్రధాని ఫజలుల్‌హక్కుగారు చెప్పినారు.

ముస్లింలీగులో ఒక ప్రధాన ప్రముఖుడైన అబ్దుల్ రహమాను సిద్దికీగారు, ప్రధాని చెప్పినట్లు, శరచ్చంద్రబోసుగారు తమ గొప్ప పలుకుబడి నుపయోగించి సత్యాగ్రహాన్ని ఆపుచేయించవలెనని చెప్పినారు.

మంత్రివర్గంవారు హాలువెలు విగ్రహాన్ని తీసివేయటానికి ఒక సత్యాగ్రహ ఉద్యమమే అవసరముగా వున్నట్లయితే అసంగతి స్పష్టంగా తెలిసేది కాంగ్రెసుపార్టీవారు దానిని గురించి ఆలోచిస్తారని శరత్‌బోసుగారు చెప్పినారు.

సంతోషకుమారబోసుగారి ప్రతిపాదన 78 వోట్లు, ప్రతికూలంగా 119 వోట్లు వచ్చినందువల్ల, వీగిపోయినది.

---

## నెల్లూరు డి।। ము।। కోర్టులో

O. S. No. 82/1940

అన్నదాత సుబ్రహ్మణ్యం:— వాది.

ఎదిరి

The Allur Cooperative Supervising Union Ltd No 2210 represented by its President } ప్రతివాదులు

2 వ ప్రతివాదికి:— యీ నెంబరులో వాదిని అల్లూరు West Cooperative సొసైటి సంఘమునకు యిమ్మనకోనబడినట్లు దావా చేయుచున్నాడు. కాబట్టి యిందు విషయమై కోర్టుకు నివర్తంగా తే 23—7—40 దికి వాయిదా వేయబడియున్నది. వాయిదా నాటికి నీవు స్వయముగాగాని, లేక వకీలుద్వారాగాని హాజరయి ఆక్షేపణ తెలుపుకోవలెను. లేనియెడల యీదావాను నీపరోక్షమున నిర్ణయించబడును.

యస్. యన్. కృష్ణమూర్తి,

వాది అడ్వొకేటు.

---

## నెల్లూరు కోఆపరేటివ్ భూమి తనఖా బ్యాంక్.

## ఇనుపపెట్టె యాలం.

ఈ బ్యాంకి ధనవనమున బ్యాంకు తాలూకా 3'×2' కొలతలు గల యినుప పెట్టె తే 1—8—40 ది ఉదయం 11 గంటలకు బహిరంగమైన యాలంలో అమ్మబడును. యాలం షరతులు వగైరాలు యీ బ్యాంకి ఆఫీసు గంటలలో కనుగొనవచ్చును.

వి. సుబ్బరామరెడ్డి,

సెక్రటరీ.

---


## శ్రీ జయప్రభాత్

బుక్కు-సెల్లర్సు, స్టేషనర్సు,

చిన్నబజారు, నెల్లూరు.

యిచ్చట నెల్లూరు, నెల్లూరుజిల్లాలోని అన్నిస్కూళ్లకు కావలసిన సకలమైన పుస్తకములు, స్టేషనరీ సామానులు, సరసమైన వెలలకు దొరకును. ఉపాధ్యాయులకు తక్కువ కమీషను యివ్వబడును.

—శ్రీ జయప్రభాత్.

# గుండెను గురించి మీకేమైనా తెలుసా?

నీవు పుట్టడానికి పూర్వము కొన్ని వారములక్రిందటనే "గుండె" పనిచేయటం ప్రారంభించకపోయియున్నయెడల నీవు జీవముతోనే పుట్టియుండవు. జననకాలమునకు కొన్ని వారముల పూర్వమునుండీ తల్లియొక్క రక్తప్రసరణమునూ, బిడ్డయొక్క రక్తప్రసరణమునూ ఏమాత్రము సంబంధ ముండదు. గర్భమునందున్న బిడ్డయొక్క "గుండెపోటును" అట్టిసమయములో సులభముగా విన వీలగును.

ఈగుండె మనుష్యుని శరీరములో ఏవైపున నున్నది? అని అడిగిన సరియైన సమాధాన మివ్వటం కష్టం. కొందరు కుడివైపున నున్నదంటారు. కొందరు ఎడమవైపున నున్నదంటారు. న్యాయంగా పరీక్షిస్తే రెండువైపులా లేదు. కొంచె మించుమించు శరీరపు మధ్యభాగంలో నున్నదని చెప్పవచ్చును.

స్త్రీల గుండెను, పురుషుల గుండెను భేదాలున్నాయి. స్త్రీలగుండె పురుషునిగుండెకన్నా బరువులో 20% తక్కువగుంటుంది. కాని నిమిషమునకు పురుషుల గుండెపోటుకన్నా స్త్రీ గుండెపోటు ఎక్కువసార్లుంటుంది. ఈభేదమును జననకాలమునకు కొన్నివారముల పూర్వమునుండీ సులభముగా గ్రహించవచ్చును. ఈసిద్ధాంతాన్ని అనుసరించియే, పుట్టబోవు బిడ్డ, పురుషుడా? స్త్రీయా? అని కొందరు నిర్ణయించుచున్నారు. గుండెపోటు ఎక్కువగా నున్నయెడల స్త్రీయనియు, తక్కువగానున్న యెడల పురుషుడనియూ అర్థము.

గుండెజబ్బులు ఏకారణంగా కల్గుతవి? మితిమీరి దేహమును శ్రమించడం కారణ మౌతుందా? కాజాలదు. అట్లని అసలే జబ్బుతోనున్న గుండెను శ్రమించుట యోగ్యంకాదు. దేహంలో గుప్తమై పడియుండే అంటురోగములు, మనోవ్యాకులము, అకాలభోజనము, నిద్ర, ఇతర పెద్ద అలవాట్లు ఇవి చాలవరకూ గుండెజబ్బులకు కారణములౌతవి. నూటికి 4 పాళ్లు జబ్బులలో గుండె జబ్బున్నవారికి అజీర్ణవ్యాధి వున్నదిగాని జీర్ణశక్తిలోని లోపమువల్లగాదు. కొందరి అభిప్రాయం ఏమనగా— అజీర్ణమువలన గర్భమునందు ఒకవిధమైన విషవాయువు జనించి అది హృదయములోనికి పోవుటచే గుండె నొప్పి వచ్చును, లేదా కడుపునిండుగా ఏ మాత్రము శక్తి లేకుండా భుజించినప్పుడు గుండెకు ఎగదన్ని నట్లుండి శూలను కల్గించును— అని.

గుండెదడ కూడా ఒకవిధమైన జబ్బు. ఇది అపాయకరమైన జబ్బుగాకపోయినా, మనోవైకల్యము నొందుట, దుముకుట, పెద్ద మెట్లెక్కుట ఇత్యాది దేహపరిశ్రమ నొందినప్పుడు గల్గునని యూ, "గుండె" వైద్య నిపుణులు చెప్పుచున్నారు.

మూర్ఛ చెందుట గుండెబలహీనమునకు గుర్తని కొందరనెదరు. కాని వాస్తవముకూ కాదు. ఎవ్వరైనా ఎక్కువ ఉద్రేకము, లేక రక్తపాటు గల్గినప్పుడు మూర్ఛ రావచ్చును. అంతియే కాని బలహీనమువల్ల సామాన్యముగా మూర్ఛ గలుగదు.

మనోవికారమునకు సంబంధించిన సంగతులు గుండెకు హానిచేయవచ్చును. అనగా జీవితసౌఖ్యం లేకుండుట, చిత్తవిభ్రమము, ఇత్యాదులు కల్గినప్పుడు గుండెజబ్బులుగల్గునని వైద్యులు వాకొనుచున్నారు.

పరుండి విశ్రాంతి తీసుకొనుచున్నప్పుడు గుండె మందగమనము గల్గియుండును. నిదురించినను, నిదురించకపోయినను క్రమేణ గుండెపోటు తగ్గును. తటాలున కూర్చున్ననూ, నిల్చున్ననూ, మరల వేగముగా గుండె కొట్టుకొనును. నిదురనుండి లేవగానే తిన్నగా నడవడానికి కారాదు. అప్పటివరకూ గుండె మందగమనమును కల్గియుండుటచే తటాలున వేగముగా కొట్టుకొనజాలదు. కనుక మనము వేగంగా నడువరాదు.

60 సంవత్సరములు జీవించువానికి సరాసరి మీద 2000 మిలియన్ల సార్లు గుండె కొట్టుకొనును. (మిలియన్ అనగా 10 లక్షలు) స్త్రీ గుండె 6% ఎక్కువగా కొట్టుకొనును.

మంచి, ఆరోగ్యపు గుండె ఒకనికి కలదా? లేదా? అని నిర్ణయించడానికి ఒక సూత్రమున్నది. ఎవరి చీలమడిమ లయితే అందంగా వుంటవో వారిది మంచిగుండెగా భావించవలెను. వికారముగా వుబ్బిగాని, నీరుపాడిగాని యున్నయెడల వారిది అనారోగ్యపు గుండెగా భావించవలయును.

జాగ్రత్త! గుండెను కాపాడుకోవడంలో శ్రద్ధ వహించక పోయినయెడల ఈప్రపంచంలో వుండడమే కష్టంగావచ్చు.

---

## ఉత్తర విశాఖ.

ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెసు కమిటీలో శ్రీయుత గేదల చంద్రయ్యనాయుడుగారి అధ్యక్షత క్రింద జూలై 9 తేదిన సమావేశమైనది. ఈ క్రిందివారు కార్యనిర్వాహక వర్గముగా ఎన్నుకోబడినారు.

అధ్యక్షుడు శ్రీ కిల్లి అప్పలనాయుడుగారు, ప్రధాన కార్యదర్శి శ్రీ గాతు అచ్యన్నగారు. సంయుక్త కార్యదర్శి శ్రీ దుక్కా సూర్యనారాయణరెడ్డిగారు. కోశాధిపతి శ్రీ అట్లూరి కృష్ణమూర్తి నాయుడుగారు.

వర్కింగు కమిటీసభ్యులు.

శ్రీ అబ్దుల్ రహిమాన్ ఖాన్ గారు, సత్తావెల్లి నారాయణగారు, పోలాప్రగడ లక్ష్మీనరసింహారావుగారు, బరే వెంకటరెడ్డినాయుడుగారు, చెందాళం గవరయ్యగారు, మారుపు పద్మనాభంగారు, అండవరపు కృష్ణారావుగారు, మల్లా బొమ్మనాయుడుగారు, కెండి అప్పలసూరిగారు, కొప్పశెట్టి రామమూర్తినాయుడుగారు.

ఈ దిగువవారిని జిల్లాకాంగ్రెసు సంఘానికి కోఆప్టు చేసుకోవడమైనది.

శ్రీ భేరి మార్తన్నగారు, జనాబ్ అబ్దుల్ రహమాన్ గారు, శ్రీమతి పోకల తారమ్మగారు, శ్రీ మల్లిపెద్ది కృష్ణమూర్తిగారు.

పై వారిలోనుండి శ్రీ మల్లిపెద్ది కృష్ణమూర్తిగారిని (నాగశ్యాంగారు) కార్యనిర్వాహక వర్గములో కోఆప్టు చేసుకోవడమైనది.

---

శ్రీ కె. మాన్ నల్లధరావుగారు విశాఖజిల్లా యంతట తిరిగి, పండపా రైతురక్షణ కోసం, స్వర్గీయ శ్యాంనాథ్ స్మారక చిహ్నం కోసం ప్రచారము చేస్తున్నారు. ఉత్తర విశాఖజిల్లా మొంటపా రైతురక్షణ సంఘాన్ని ఏర్పాటు చేసినారు. దానికి ప్రధానకార్యదర్శి అబ్దులు రహీమాను ఖాను.

## విండ్సరుడ్యూకుకు క్రొత్తపదవి.

మహారాజా 6 వ జార్జి చక్రవర్తిగారి అన్న విండ్సరు ప్రభువుగారిని "బహామా" దీవులకు గవర్నరుగానూ, సర్వసేనానిగానూ నియమించినట్లు వలసరాజ్య కార్యాలయం ప్రకటిస్తున్నది.




సకలుమందులను చూచి
మోసపోకుడు.
40 సంవత్సరములుగా ప్రఖ్యాతి
జెందిన దివ్యామృతము




అ మృ తాం జ న ము




తామరమందు
సకలవిధములైన చర్మ
వ్యాధులను రెండేపూతలతో
నిర్మూలము చేయును



డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియును బలమును
ఆరోగ్యము నిచ్చును.

రామకృష్ణ ఖాదీభాండారం
★
ట్రంకురోడ్డు—
నెల్లూరు.
★
మావద్ద అన్నిరకాల శుద్ధఖద్దరు దొరుకును.
పన్నము, జరీసేటు, రాజపాళెం, పొందూరు
కనుపూరు, మున్నగు అన్నిరకాలేకాదు ఆర్డరిస్తే కోరినమాదిరి నేయించి గూడా యిస్తాం
రాయవరపు జగన్నాథం,
ప్రొప్రయిటరు

# మందసా రైతు రక్షణ నిధి.

## రింగుహాను ఆంధ్రుల సానుభూతి.

16-6-40 తేది ఆదివారము సా 4.30 గం॥లకు ఆర్యసమాజము భవనములో శ్రీయుత పుక్కళ్ళ గోపాలుగారి ఆధిపత్యము క్రిందను, 18-6-40 తేది మంగళవారము కొలవర్తని సమాజమువారి యాజమాన్యమున శ్రీయుత తామాడ ధనరాజుగారి అధ్యక్షతను కే. బి. టి. పి. యల్. హాలునందును బహిరంగ సభలు జరుపబడెను.

అందు రెండుసభలలో ఆధ్యక్షులుగారు ఉపన్యసించుచు రాజులే యేమిటో, యెటువంటి వారు రాకో, నాటి వ్యాపారముగ రాజ్యపరిపాలనమున్న నేటిరాజులు అని పిలువబడు జమీందారీ పరిపాలనమును యెత్తిచూపుచూ యీ జమీందారీ పరిపాలనవల్ల ప్రజలకు కలుగుచున్న కష్టాలను వివరించుచూ దీర్ఘముగా వుపన్యసించిరి.

తర్వాత తూర్పు ఆంధ్ర స్వరాజ్య పత్రికా కార్యదర్శి శ్రీయుత కోరాడ సూర్యనారాయణగారు వుపన్యసించుచు భూమిపై పంటపండినా, ఎండినా పన్ను చెల్లించవలసినదే. నీరు పారుదల లేకపోయినప్పటికిన్ని, వర్షాధారం లేకపోయినప్పటికిన్ని, రైతు భూమిపై విత్తువేయనప్పటికిన్ని ఈపాటు జమీందారీశిస్తుమాత్రం తప్పని సరిగా చెల్లించవలసినదే. తన భార్య మెడలో యున్న మంగళసూత్రాన్నయినా, రైతుకు కుడిభుజముగాయున్న పశువులనైన, అమ్మి వారి పొట్ట పెట్టవలసినదే, ఎన్నికష్టాలకు ఓర్చినప్పటికిన్ని, ఇంత దారుణ ఆర్భాటాలకు లోనైనప్పటికిన్ని, అన్నమో రామచంద్రాయని యేడ్చినప్పటికిన్ని పన్నులు యివ్వలేదని రైతులపై తుపాకుల కాల్పులు, యేదోఒకమూల జమీందారీ పరిపాలనలో జరిగిపోవుట పరిపాటియైనది ఇటువంటిస్థితి ఈమధ్య మందసాలో రైతులు అనుభవించవలసి వచ్చినది. ఆమందసా జమీందారుగారి నిరంకుశ పరిపాలనకు లోనైపోయి కొందరు రైతులు, స్త్రీలు కూడా విగత జీవులగుట తప్పినదికాదు. గాన సోదరులారా! మా పండి. ఈరైతు ఇన్నికష్టాలు అనుభవించిన చాలక ప్రాణాలనుకూడా ధారపోయవలసివచ్చినందుకు యేమనాలో నాకు బోధపడుటలేదు. ప్రస్తుతం మందసా కాల్పులకు గురిఅయి నానా యిబ్బందులు పడుచున్న కుటుంబములకు మన సానుభూతి చూపబడెను.

తరువాత గన్ని దాశరథి, పింగుపల్లి పండయ్య దొంక రాజయ్య, యల్లల బలరామస్వామి, తెప్పల సింహాద్రి, సారి అనంతయ్య పిప్పల రామన్నగార్లు జమీందారీ పరిపాలనగూర్చి వుపన్యసించిరి. తదనంతరం యీ దిగువ మందసా రైతుల సహాయనిధి కమిటీ యేర్పాటు చేయబడెను.

శ్రీయుత కోరాడ సూర్యనారాయణ, గూడపల్లి పండారి, పుక్కళ్ళ గోపాలు, తెప్పల సింహాద్రి, సారి గంగయ్య, సారి రామనాయుడు, పంగా రుద్రయ్య, పొట్నూరు సోమయ్య, గుప్త పరంధాములు, కామలదేవు సూర్యనారాయణ, పిప్పల రామన్న, చిత్త అప్పన్న గారు.

### తీర్మానములు.

1. మందసాలో కాల్పులకు గురియై ప్రాణములను గోల్పోయినవారి కుటుంబములకు యీ సభవారు తమహృదయపూర్వక సానుభూతి సందేశమును తెలుపుచున్నారు.

2. ఇంకా అట్టిట అనగా సరిగా జమీందారీ పరిపాలనలోయున్న రైతులకు గలుగుచున్న అవమానములకు, అక్రమాలకు నిరాధారులకు జమీందారీ నిరంకుశ పరిపాలన పట్ల యీ సభవారు తమ తీవ్రఅసమ్మతిని ప్రకటించుచున్నారు.

3. ప్రజలపరిస్థితులు విషమించిపోయినప్పటికిన్ని యీ నిరంకుశ జమీందారీ పరిపాలన ప్రభుత్వమువారు గద్దుపర్యంతము విచారించుచు సాధ్యమయినంత త్వరలో యీ జమీందారీ పరిపాలన రద్దుపర్చగలందులకు భారత ప్రభుత్వం వారికి యీసభవారు హృదయపూర్వకంగా మనవి చేయుచున్నారు.

4. భారతప్రభుత్వమువారు యింతవరకు యీ కాల్పుల సందర్భాలలో జోక్యము కల్పించుకొనకపోవుటను యీ సభవారు విచారించుచు వెంటనే తగుశ్రద్ధ వహించి ప్రాణములు గోల్పోయినవారి కుటుంబములకు తగు నష్టపరిహారం యిప్పించగలందులకున్ను యిటుపై యిటువంటి నిరంకుశత్వాన్ని ప్రజలపై ప్రదర్శించకుండ జమీందారీవారికి తగు మందలింపు పత్రమును వెంటనే ప్రభుత్వము జారీచేస్తూ నష్ట కష్టముల గురియైనవారికి తగు న్యాయమును యిప్పించగలందులకు యీసభవారు మద్రాసు ప్రభుత్వమువారినిన్ని, భారత ప్రభుత్వమువారినిన్ని కోరుచున్నారు.

5. మందసా జమీందారీ నిరంకుశత్వాన్ని రంగూను ప్రజలు యెరుగుటకు వారికి బదులు ప్రతిసంఘమువారు యీ మా కార్యమునకు తగు సహకారమును చేయగలందులకు యీ సభవారు కోరుచున్నారు.

6. రైతు భూమిమీద పండినా, యెండినా, శిస్తును తప్పనిసరిగా రైతునుండి వసూలు చేస్తూయున్నది చాలక వారిప్రాణములకు వ్యక్తి చెప్పించిన రైతుల కుటుంబాలను ఘోరవిపత్తుల పాలు చేసిన మందసా జమీందారుగారిపట్ల యీ సభవారు తీవ్ర తిరస్కారాన్ని తెలియపరచుచున్నారు.

7. రంగూనాంధ్రులు గూడ ధనసహాయాన్ని చేసి విపత్తులలో మునిగియున్న కుటుంబాలను కాపాడగలందులకు యీసభవారు హృదయపూర్వకంగా కోరుచున్నారు.

---

## బారువ.

కీ॥ శే॥ శ్యామసుందరరావు స్మారక దినోత్సవం బ్రహ్మాండమైన వూరేగింపుతో జయప్రదంగా జరిగినది.

బారువ పంచాయతీ బోర్డు భవనంలో శ్రీ శ్యామసుందరరావుగారు ఛాయా చిత్రము బహిరంగపరుచబడినది.

ఆసభకు రైతునాయకులు నేతిరెడ్డి శాలిరెడ్డి, దుక్క సూర్యనారాయణరెడ్డి, మల్లిపెద్ది కృష్ణమూర్తి, జగన్నాథరావు గార్లు వచ్చియుండిరి. శ్యామబాబుగారి సేవను గురించి విపులముగా ముచ్చటించినారు.

---


# పల్సు స్పెషలిస్టు (నాడీ నిపుణులు)

Dr. సి. ఎ. కె. చార్య

"శాంతా డిస్పెన్సింగ్ హోమ్"

బృందావనం :: నెల్లూరు.

" శాంతచికిత్స "








ఇండియా, బర్మాలో 56000 కుటుంబములు
"జనరల్ అస్యూరెన్సు" వలన రక్షణ పొందుచున్నవి.
1907 లో స్థాపితము — అజ్మీరులో హెడ్డాఫీసు.
ఈనాటికి రు. 3,70,00,000 పైబడిన భీమాపట్టాలు అములులోయున్నవి.
రు. 62,00,000 పైగా ప్రజలకు "క్లెయిము" చెల్లింపబడినవి.
వ్యయము ఎంతోతక్కువ! పట్టాదారులు పొందే బోనసు రేటు చాల ఎక్కువ!
జనరల్ అస్యూరెన్సుకింపని మిగుల ప్రఖ్యాతికి వచ్చినది.
నెల్లూరు- చిత్తూరుజిల్లాలలో పనిచేయు ప్రతినిధులు వివరములకు వ్రాయుండి.
బ్రహ్మాదత్త, ఎమ్.ఎ.వ్ సర్,
B. Sc., LL. B., F. S. S. (London)
జనరల్ మేనేజరు, అజ్మీరు.
డి. జె. ప్రసాద్,
లేక
ఆర్గనైజింగ్ సెక్రటరీ,
నెల్లూరు.



పరమరహస్యం



నయనానందకర సౌందర్యానికీ,
చక్కని సంతానానికీ ఆరోగ్యమే కారణం

స్త్రీకి రాణివంటి ఋతుదోషాలను లేకుండా ఆరోగ్యాన్ని కాపాడుతూ సంతాన సఫలత నొందింపగల మహానాస్త్రీ రసాయనము లోధ్ర.
స్త్రీలకు ఆరోగ్యము ముఖ్యము, అందుచేతనే లోధ్రసేవనము ముఖ్యము

కేసరీకుటీరం : రాయపేట : మదరాసు

## నెల్లూరు అనకట్ట ఇరిగేషన్ బోర్డు మీటింగు

తే 1.7.40 దీన నెల్లూరు అనకట్ట ఇరిగేషన్ బోర్డు సమావేశం జరిగింది. సభ్యులు పి. గోవిందరామిరెడ్డి, కాకుటూరు లింగారెడ్డి, వి. వెంకురెడ్డి, డి. బలరామిరెడ్డి, జిల్లా ఎక్జిక్యూటివ్ ఇంజనీయరుగారలు వచ్చియుండిరి. క్రింది తీర్మానములు గావించబడినవి.

(1) ప్రస్తుత నీటి సప్లయి మాగాణీలకు పూర్తిగా చాలకున్నందిగాన క్రొత్త తీర్వ జాస్తి భూములకు నీరివ్వరాదని కాకుటూరు లింగారెడ్డిగారొక తీర్మానం ప్రతిపాదించిరి.

(ఈ తీర్మానంపై జరిగిన చర్చలో ఇంజనీయరుగారు మాట్లాడుచు యీ సంవత్సరం నీరు చాలా జాస్తిగావున్నదనియు, ఎప్పుడును తీర్వ జాస్తి భూములకు ప్రత్యేకంగా నీరువదలుట లేదనియు, మాగాణీభూములకు మామూలుగా ఇవ్వబడు నీటితోనే తీర్వజాస్తిభూములను సాగుచేయుచున్నారనియు, దీనివిషయమై ఎక్జిక్యూటివ్ డిపార్టుమెంటు వారేమియు చేయజాలరనియు, మాగాణీ భూములకు మామూలుగ ఇవ్వబడు నీటిసప్లయికి భంగము కల్గించి తీర్వ జాస్తి భూములకు యివ్వబడిన కేసులను తనకు రిపోర్టుచేసినట్లయితే తగుచర్య గైకొనబడునని తెలిపిరి)

(2) ఆయకట్టు దామాషాప్రకారం మాగాణీ భూములకు సమంగా నీటిపంపకము ఆయిన తరువాత మెట్టభూములకు వంతులప్రకారం నీరివ్వవలెను. ఈవిషయమై రైతు లెన్నిమారులు ఫిర్యాదు పెట్టుకొన్నను యీనియమములను పాటించని క్రింది అధికారులపైన పై అధికారులు చర్య గైకొనకుండుట అన్యాయమని, గర్హించదగినది.

(ఈ తీర్మానముపై ఇంజనీయరుగారు మాట్లాడుచు వంతుల విషయం మొత్తంగా జాగ్రత్తతో గమనించబడుచున్నదనియు, క్రిందిఅధికారులు వంతుల విషయమై అక్రమం చేసినప్పుడు తనకు రిపోర్టు చేసిన తగుచర్య గైకొనబడునని తెలిపిరి.)

(3) మెట్టభూములకు నీటివంతులను 1940 సెప్టెంబరు 1 వ తేదినుండి పి. డబ్ల్యు. డి. వారు యివ్వవలెను.

(ఈతీర్మానం గురించి జాగ్రత్తగా పరిశీలించబడునని యింజనీయరుగారు తెలిపిరి.)

(4) అడ్వయిజరీబోర్డువారు గావించు తీర్మానముల గురించి పి. డబ్ల్యు. డిపార్టుమెంటువారు ఏమిచర్య గైకొనినది ప్రతిమీటింగులో తెలుపవలెను.

(సాధ్యమైనంతవరకు తెలుపబడునని యింజనీయరుగారు తెలిపిరి)

(5) చెరువుల మైనర్ యిరిగేషనులకు పి. డబ్ల్యు. డి. వారు జంటనే తాళములను సప్లయిచేసి, మంచి బందోబస్తు చేయవలెను.

(ఈతీర్మానముపై ఇంజనీయరుగారు మాట్లాడుచు అనేక ప్లాయిజాలకు తాళములు సప్లయి చేయబడి వున్నాయని లేనివాని విషయం తెలిపితే సప్లయి చేయుదుమని, సాధారణంగా తాళాలు గ్రామమునసబులకుగాని లేక శ్రద్ధగల రైతులకుగాని స్వాధీనపరచబడుచున్నవని, వీరు న్యాయంగా ప్రవర్తించనప్పుడు రైతులు పైవారికి రిపోర్టు చేయవలెనని తెలిపిరి.)

(7) క్రొత్త పనుల ఎస్టిమేట్లు, రకేట్లను యమై పి. డబ్ల్యు. డి. వారు అడ్వయిజరీ బోర్డువారితో సలహాపడవలెను. ఇందుకు అనుగుణంగా జి. పి. ను ప్రభుత్వంవారు సవరించవలెనని కోరవలెను.

(ఈతీర్మానముపై యింజనీయరుగారు మాట్లాడుచు రకేట్లు ఎస్టిమేట్లు ఆలస్యం వుండినందున అడ్వయిజరీ బోర్డువారితో సలహాపడ వారంభించినట్లయితే పనులు ఆలస్యమగునని, యీసలహాల వల్ల యేమాత్రం వుపయోగం వుండజాలదని తెలిపిరి. క్రొత్తపనులు ప్రారంభించుటకు ముందుగా ఎస్టిమేట్లు చాలా జాగ్రత్తతో పరిశీలించబడుచున్నవనియు, వీటివిషయమై అడ్వయిజరీ బోర్డుతో సలహాపడుట సాధ్యముగుపని కాదనిరి.

జి. పి. మార్పుల అవసరం గురించి ఇతర ఇరిగేషన్ బోర్డులు యేలాటి సూచనలు గావించవలెనని, యీమధ్యకాలంలో జి. పి. సవరింపై ప్రభుత్వం వారిని కోరుట సమంజసంగా వుండదనిరి.

మైపాడు ఛానల్, గంగపట్నం ఛానల్, నారాయణరెడ్డిపేట ఛానల్ ఆక్రమణలను జాగ్రత్తగా ఆలోచించబడి త్వరలో తగుచర్య గైకొనబడునని తెలిపిరి.)

---

## వుడ్ హౌస్ దొరసానిపేట

నెల్లూరులో స్టోనుహౌసు పేటవద్ద, సర్వేపల్లి కాలువ ఒడ్డున యానాదులకాలనీ యేర్పడివున్నది. జూలై 12 తేది జిల్లాజడ్జి మ్యాకు సతిమణిచే ఆకాలనీకి వుడ్ హౌస్ దొరసానిపేట యను నామధేయమివ్వబడినది. అప్పటికి జిల్లాకలెక్టరు గారు దొరగారు, ఇంకనూ పలువురు ప్రముఖులు వచ్చియుండిరి.

యీనాడు యానాదుల శ్రేయస్సుకొరకు వుడ్ హౌస్ దొరసానమ్మగారు, శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య గారు చేసినసేవ సుగ్గడించుదు, శ్రీమతి మ్యాక్ సతిమణి ఈ క్రింది విధంగా తెల్పింది.

యానాదులవారియెడల అత్యంత సానుభూతితో ప్రవర్తించవలయును. యానాదులు క్రిమినలు జాతులలో చేర్చబడియున్నారు. గనక అందరు యానాదులు చెడ్డవారని సంస్కరించరానివారనియు అనుకోవడం పొరబాటు. ఇదివరకు వాళ్లెట్లా ప్రవర్తించియుండినా, ఇకమీద వారు బాగుపడి సంస్కారం పొందడానికి మనమందరము చేతనైనంత సహాయం వారికి చేయవలసియున్నది. వారు మనవలెనే సర్వేశ్వరుని సంతానమని జ్ఞప్తియుంచుకొనవలెను. భగవంతుని కాలనీని ఆశీర్వదించి ప్రేమగాక.

---

## ప్రస్తుత రాజకీయ పరిస్థితి.

నెల్లూరులో తిప్పరాజువారి సత్రంవద్ద జూలై 14 వ తేదీ సాయంత్రం 6 గంటలకు జిల్లా కాంగ్రెసు కమిటీ యాజమాన్యమున బహిరంగసభ జరుపబడినది. శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు సభకు అధ్యక్షత వహించినారు. శ్రీ వంటి జగన్నాధంగారు ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గురించి చెప్పుతూ ఫ్రెంచిదేశ పతనమునకు గల కారణాలన్నిటిని వివరించినారు. యూరప్, ఆసియా చిత్రపటముల సహాయముతో ప్రస్తుత యుద్ధపరిస్థితిని రాఘవయ్యగారు విపులముగా చెప్పినారు.

---


ఈ యేటి స్మరణీయ సృష్టి- శ్రీ జానకీ పిక్చర్సువారి

# చూడామణి

(ఉద్రేకభరిత తెలుగు సాంఘిక చిత్రము)

డైరెక్టర్: రాజాశాండో
స్టూడియో: ప్రాగ్జ్యోతి
కవులు: బలిజేపల్లి - సదాశివబ్రహ్మం
సంగీతం: ఎస్. వి. వెంకట్రామన్

ఉజ్వల తారాగణం:
సి. యస్. ఆర్. - కళ్యాణి - పులిపాటి - జోకర్ రాముడు - సుందరమ్మ తదితరులు—

బుకింగు, వివరాలకు: శ్రీ జానకీ పిక్చర్సు, 19 కెథెడ్రల్ రోడ్డు, మద్రాసు.

# సినిమా పేజీ:

## శాంతారాం సుభాషితాలు

సుప్రసిద్ధ సినిమా డైరెక్టరగు వి. శాంతారాం గారు 15 తేదీ సాయంకాలం మదరాసులో బ్రాడ్వేటాకీసు భవనముయొక్క ప్రారంభోత్సవం జరుపుతూ ఈక్రింది విధంగా మాట్లాడారు. "......ప్రొడ్యూసర్లూ, డైరెక్టర్లూ, నటులూ, మాకందరికీ ప్రజలే దైవము. ఆప్రజలను మేము తృప్తి పరచవలయునని ప్రయత్నిస్తాము.

"ప్రభాత్" అనే పేరుతో ఈ దేశంలో చాల థియేటర్లు ఏర్పడియున్నవి. మా థియేటరుకు కూడా ఈపేరు పెట్టడం ఎంతో గౌరవం.

అనేకమైన సనాతన సంప్రదాయములతోనూ, ఆచారాలతోనూ నిండివుండే భారత వర్షంలో ఆధునిక భావానుగుణ్యంగా కళాపరిణామం సంధించడం సులభమైన పనిగాదు.

జీవితంలో లోపంలేదు. జీవించే పద్ధతిలో వున్నది. మన జీవితంలో సౌఖ్యంగాని, దుఃఖంగాని ఉండడానికి మనమే కారణం. అన్నాడొక పెద్దమనిషి. ఫిలింలు చూడడంకూడా అంతే.

ఏవిధమైన పక్షపాత బుద్ధిలేకుండా చిత్రం తిలకిస్తే అందులోవుండే రసానుభావాలను మనం తన్మయులమవుతాము. లోపాలా అవి లెక్కకు రావు."

పిదప ప్రభాత్ కంపెనీవారి "జ్ఞానేశ్వర్" అనే చిత్రము ఆహాలులో ప్రదర్శించబడినది. శ్రీ శాంతారాంగారికి న్యూథియేటర్సు వారు ఒక రజిత పేటికను సమర్పించారు.

★

## రోహిణీపిక్చర్సువారి 'బాలనాగమ్మ'

"రోహిణి పిక్చర్సు" వారి మేనేజింగు డైరెక్టరు శ్రీ హెచ్. యం. రెడ్డిగారు యిటీవల బొంబాయికి వెళ్ళి సినిమా పరికరాలను కొన్ని కొనుక్కొనివచ్చారు. స్వంత స్టూడియో యేర్పాటు చేసుకొన్నారు. బాలనాగమ్మ చిత్రం షూటింగు 1-8-40 నుండి ప్రారంభమగుతుంది.

దీనితోకూడా "భక్త ప్రహ్లాద" అనే మరొక తెలుగు చిత్రాన్ని యీ మెషీనులతో హెచ్. వి. బాబుగారు తీస్తారట. దీనికి ఆవసర ఆర్టిస్టులు, టెక్నీషియనులు అప్పుడే నిర్ణయించబడ్డారు. అతి త్వరితగమనాన పనులుజరుగుచున్నాయట.

★

## స్టూడియో న్యూస్

"మీరాబాయి" పంట పూర్తిఅయింది. ఇక సుబ్బులుని వడ్డించేదే!

★

"కాలచక్రం" మరామత్తు జరుగుచున్నది. హెచ్. వి. బాబు ఈచక్రానికి కందెన వేస్తున్నారు సావకాశంగా.

★

"భూకైలాస్" ఆంధ్రులకోసమే వచ్చింది. ఈశ్వర సాక్షాత్కార ఘడియలు సమీపిస్తున్నవి.

★

"విశ్వమోహిని" షూటింగ్ జోరుగా జరుగుచున్నది. ఆమెరాక కోసం చాలాదూరం నడిచివచ్చింది. ఆముఖంలోని కాంతులే అంత అందంగా ఉన్నవే! ఇక...?

★

కృష్ణవేణీ ధరాలన "జీవనజ్యోతి" గౌప్యంగా శృంగార బాలా భూసాన సిద్ధమవ్వ

★

"బాలనాగమ్మ"ను రెడ్డిగారు ఏం పెంచినా పెంచుతున్నారు. యీ సంవత్సరానికి ఆమె కన్నతే పెద్దగాపడటంమూలాన ఆమె అడుగోను సాగాము బొంబాయినుంచి తెచ్చాడట స్వంతముగా:

అడుగో యిడుగో అన్నా ఒక సంవత్సరమన్నా పట్టదా అమ్మాయి పెళ్ళికి.

★

'బారిష్టరు పార్వతీశం' ఇంగ్లండు ప్రయాణం 22 తేదీనసేనట. మీరంతా స్టేషనుకు రండి ఆ తమాషా చూద్దురు.

★

చిత్రయజ్ఞం! "పాలతి రేమురాముడైనను పోయి యజ్ఞము చూడవలెనట" అన్నాడు త్వరకవి. ఏమురాముడేందుకు? మన చిత్రపురాము కళ్ళముందరికే తెస్తుంటే!

★

అజంతా డైరెక్టర్సు ఆగస్టు 4, 5 తేదీల్లో కర్నూల్లో కూడుతున్నారు.

★

ఈమధ్యనే పెండ్లిచేసిన గాలి వెంకటేశ్వరరావు రాయలసీమలో తిరుగుతున్నాడట మళ్ళీ పెళ్ళికి.

★

సారథివారి కష్టజీవి, వాహినివారి తృతీయ బిడ్డ, కళ్యాణంగారి మాతృప్రేమ, ప్రకాష్‌గారి తారాశశాంకం, గోపిచంద్ గారి కిశోరం, ఇవి గర్భంలో ఉన్న శిశువులు. వీటిలో కొన్నిటికి ప్రసవదినాలు కూడ సమీపించినమాట నిజమే!

---

## కుశాగ్రబుద్ధి అగు తెలుగు బారిష్టరు

సుప్రసిద్ధులు, ఇంగ్లీషుభ్రమ వాస్తవ్యులు అయిన శ్రీ బారిష్టర్ పార్వతీశం గారిని ఎరుగని ఆంధ్రులుండరు. శ్రీ వారు దంపతీయుక్తంగా ఈ 22న తారీఖున ఆంధ్రదేశ సంచారానికి బయల్దేరనున్న ఈసందర్భమున వారి ప్రతిభా విశేషాల్ని ప్రదర్శించే ఒక చిన్న సంఘట్టనము ఇక్కడ ప్రస్తరించడం అప్రస్తుతంగాదు.

వంటి కష్టాలెన్ని లేకుండా కార్యసాధనవుతుంది! ఆసరంజామంతా చూచేసరికి, 'ఇది మంగలి దుకాణమవునా కాదా, పొరపాటున ఏదైనా ఆఫీసులోకి రాలేదుకదా' అనుకున్నారు.

ఆమె (దొరసాని) చిత్రంవచ్చినట్లు సబ్బు నురుగు మొఖాన్ని అరిచేతి దణసరిచి పాసి, కత్తి రాతిమీద నూరకుండానే క్షౌర మారంభించింది.



బారిష్టరు పార్వతీశంగారు మద్రాసు మంగలి దుకాణంలో ఆసీనులై వున్నప్పటి దృశ్యం.

శ్రీవారు బారిష్టర్ పరీక్షకోసం సీమకేగం బయల్దేరుతూ, మధ్యని మద్రాసు మహాపట్టణంలో మకాం చేయవలసి వచ్చింది.

ఇంగ్లండు చిన్న ద్వీపంకదా, అంతా కలిపి మెద్రాసంత వుండునా?...అని వితర్కించుకుంటూవుండగా 'పరిజయాస్ హేర్ కట్టింగ్ సెలూన్' అనేబోర్డు కనబడ్డది. బండీ అపమని దిగారు. గుమ్మంలోనుంచి లోపలికి చూచారు. గుండు కొట్టుకున్నాయి. కాళ్లుసాగలేదు.

ఇదివరకెప్పుడూ భోజనానంతరం క్షౌరం చేయించుకోలేదు. జెటికెలె సంప్రాప్తమయింది చేయించుకోవడం, స్నానమైనా ఈబట్టలతోటే చేయించుకోవడం, స్నానమైనా చేయకుండా అన్నీ ముట్టుకోవడం, ఇదంతా బారిక్కష్టంగానేవుంది. కోపకారంకోపండాటు

'కత్తినూగకుండా చేస్తున్నదే, తెగకుండాలే' అని అనుకుని, తెగకపోతే అప్పుడే అడగొచ్చునని ఊరుకున్నారు. పనియేదీయింమనుప్పట్టి లేదు, సాఫుగా జెళ్ళిపోయింది.

అమ్మయ్య-అనుకుని లేచారు. దసీదు చేతికిచ్చి మాడురూపాయలిమ్మన్నాడు. సెలూన్ ప్రొప్రయిటరు. నిర్ఘాంతపోయి,......నాదవలోకి దిగితే మరి లాభం వుండదని ఇక్కడ కేమలాగ మాటాడకుండా మాడురూపాయలూ వాళ్ళచేతిలో పెట్టి దిక్కు మొగం చేసుకొని ఇవతలకు వచ్చేశారు.

ఇక్కడ గాంధియూనక్తా ళ్ళరలోనే తెలుసుకుందురు గాని. —[సినీ న్యూస్.]

---

## లక్షకేసు తీర్పు

1-వ ముద్దాయికి **7** యేడ్లు

2-వ ముద్దాయికి **2** యేడ్లు

---

నెల్లూరు తాలూకా ట్రెజరీలో జరిగిన లక్ష రూపాయలచోరీ కేసులో న్యాయమూర్తి ఇ. ఇ. మాకుకోరగారు 17 తేదీ తీర్పు చెప్పినారు.

నేరస్థులు ఇచ్చిన ఇపు స్మేషను మీదనే పెళ్లి పోలీసువారు పట్టుకొన్న సంగతి స్పష్టంగా కనబడుతున్నందున వారు శిక్షార్హులేనని పబ్లిక ప్రాసిక్యూటరుగారు వాదించినారు.

డిఫెన్సు తరఫున ఆ. ఏ. అస్కరాలీగారు వాదిస్తూ, 1940 ఏప్రెలు 1 వ తేదీ సాయంత్రం తహశీలుదారు, హెడ్ అక్కౌంటెంటు యిద్దరూ వుండగానే, 5 నిమిషముల లోపల పైకాన్ని ట్రెజరీలోనుండి తీసివేయడం నమ్మదగిన విషయం గాదని చెప్పారు, ఇది ఎవరో పెద్ద పెద్ద ఆఫీసర్లు చేసిజేసి, దిక్కు తెప్పకో లేకుండాపోయి, చిన్న ఉద్యోగులపైకి నెట్టివేసిన దానిగా వున్నదని అస్కరాలీగారు వాదించినారు.

ఆ ఇద్దరు ఏకగ్రీవంగా నేరస్థులు దోషులని తీర్మానించినారు.

పట్టపగలు, అంతసాహసంగా, ఆఫీసర్ల ఎదుటనే దొంగతనం చేసిన నేరస్తుడు పెక్షన్ క్రింద పూర్తి శిక్షకు పాత్రుడుకాగలవాడని చెబుతూ జడ్జి, గవర్నమెంటు ఐ.పి.సి. 381 సెక్షన్ క్రింద 7 సంవత్సరాలకఠినశిక్షను, రెండవ ముద్దాయియగు యూనాది నరసింగానికి 2 సంవత్సరాల కఠిన శిక్షను విధించినారు.

---

## పెళ్లూరు నారాయణమ్మను కొట్టి బావిలో తోశారట.

కోవూరు తాలూకా రామన్నపాళెం వాస్తవ్యురాలు వాకిలితులం పెళ్లూరు నారాయణమ్మ అను 20 సం॥ యువతి ఆగ్రామ సమీపంబావిలో పడి 15 తేద రాత్రి చన్నుకలాడుచుండగా కోవూరులోని కృష్ణలీలల నాటకానికి వెళ్తున్నవారు చూచి పైకి తీశారు. స్నేహితంగా ఆగ్రామం రెడ్డియువకుడొకాయన మోసపూరితంగా చిన్న పిలుచుకొచ్చి బలాత్కారంగా కత్తితో పొడిచి బావిలో తోసినాడని చెప్పిందట, ఆమె కోవూరు ఆసుపత్రిలో ఉంది. ప్రమాదంలేదు. పొడిచిన వ్యక్తి పరారి అయినాడని, కేసు పోలీసు దర్యాప్తులో ఉందనీ తెలుస్తోంది.

—ఒక విలేఖరి.

---

## అల్లూరు సబ్ యిన్స్పెక్టరు మీద క్రిమినల్ కేసు

కోవూరు తాలూకా ఇసకపల్లి గ్రామ మునసబ్ అగు కొండూరు తిరపయ్యగారిని, అల్లూరు సబ్ యిన్స్పెక్టరు పట్టాభిఅయ్యంగార్ 31... తేది రాత్రి నుండి 2.4.40 తేదీ రాత్రి వరకు అల్లూరు పోలీసుస్టేషనులో అక్రమంగా వుంచినారని తిరపయ్యగారు సబ్ యిన్స్పెక్టరుగారిపై కావలి డిప్యుటీ మెజస్ట్రేటుగారి కోర్టులో క్రిమినల్ కేసు దాఖలుచేసియున్నాడని, విచారణ యీ నెల 24, 25 తేదులకు వాయిదావేయబడి యున్నదని తెలుస్తున్నది.

—ఒక విలేఖరి.

Prin[...]sher, and Editor: N. V. Ramenaidu, Zamin Ryot Power Press, 168 Danduvari St. Nellore.